నవతెలంగాణ
నమస్తే తెలుగు దినపత్రిక
1
వరంగల్
శనివారం | జనవరి 18, 2025 | www.navatelangana.com



క్రీడలతో మానసిక ఒత్తిడి తగ్గుముఖం

- గెలుపోటములు సహజం
- పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝూ

నవతెలంగాణ-వరంగల్‌ప్రాంతీయ ప్రతినిధి:

క్రీడల్లో పాల్గొనడంతో దేహదారుఢ్యం పెరుగడమే కాకుండా మానసిక ఒత్తిడి తగ్గుతుందని, క్రీడల్లో గెలుపోటములు సహజమని క్రీడాస్ఫూర్తితో ఈస్పోర్ట్స్ మీట్‌ను విజయవంతం చేయాలని వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝూ అన్నారు. శుక్రవారం ఉదయం హన్మకొండలోని జవహర్‌లాల్ నెహ్రూ స్టేడియంలో పోలీసు కమిషనరేట్ స్థాయి మూడో స్పోర్ట్స్, గేమ్స్ మీట్‌ను పోలీసు కమిషనర్ ప్రారంభించారు. తొలుత పోలీసు కమిషనర్ పోలీసుల క్రీడా జెండాను ఆవిష్కరించారు. ఆకాశంలోకి పావురాలను, బెలూన్లను ఎగురవేసి, పోలీసు క్రీడాకారులు తీసుకువచ్చిన క్రీడాజ్యోతిని స్వీకరించారు. అనంతరం పురుషుల, మహిళలలకు ఏర్పాటు చేసిన 800 మీటర్ల పరుగు పోటీలతోపాటు వాలీబాల్ క్రీడను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈక్రీడల్లో ఉత్సాహంగా పాల్గొన్న క్రీడాకారులతోపాటు, క్రీడలను నిర్వహణాధికారులను పోలీస్‌కమిషనర్ అభినందించారు. ఈస్పోర్ట్స్ మీట్‌లో కమిషనరేట్‌లోని మూడు జోన్‌లతోపాటు మొత్తం 6 జట్లు 12 క్రీడాంశాలలో పోలీసు క్రీడాకారులు పోటీపడుతారన్నారు. ఈక్రీడల్లో ప్రతిభ కనపరిచిన క్రీడాకారులు త్వరలో జరిగే రాష్ట్రస్థాయి స్పోర్ట్స్ మీట్‌లో పాల్గొంటారన్నారు. ఈకార్యక్రమంలో డీసీపీలు రవీందర్, రాజమహేంద్రానయక్, అదనపు డీసీపీలు రవి, సురేష్‌కుమార్, జనగామ ఏఎస్‌పి పండరీ చేతన్ నితిన్‌తోపాటు ఏసిపిలు, ఇన్స్‌పెక్టర్లు పాల్గొన్నారు.

పేద విద్యార్థికి ఎమ్మెల్యే దొంతి తనయుడి అవియుక్త్ రెడ్డి అండ

- రూ.55 వేల 990 ల్యాప్ ట్యాప్ అందజేత..

నవతెలంగాణ- చెన్నారావుపేట



పేద విద్యార్థికి నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి తనయుడు, యువనాయకుడు దొంతి అవియుక్త్‌రెడ్డి అండగా నిలిచారు. ఉన్నత చదువుల కోసం ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న పేద విద్యార్థికి కాంగ్రెస్ యువ నాయకుడు దొంతి అవియుక్త్‌తరెడ్డి రూ.55 వేల 990 విలువ గల ల్యాప్ ట్యాప్ అందజేసి మనోధైర్యాన్ని కల్పించాడు. మండలంలోని బాపునగర్ గ్రామానికి చెందిన మంతెన సన్నీ సివిల్ ఇంజనీరింగ్ రెండవ సంవత్సరం ఆంధ్రప్రదేశ్ తాడిపెల్లి గూడెం ఎన్ఐటిలో చదువుతున్నాడు. కాంగ్రెస్ మండల అధ్యక్షుడు భూక్య గోపాల్ నాయక్ ఆధ్వర్యంలో మంతెన సన్నీ తండ్రి ప్రభుదాస్ నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డిని కలిసి తన కుటుంబ ఆర్థిక పరిస్థితిని చెప్పగా వెంటనే స్పందించిన ఎమ్మెల్యే దొంతి మనోధైర్యాన్ని కల్పించారు. ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి కుమారుడు దొంతి అవియుక్త్‌రెడ్డితో ల్యాప్‌టాప్ అందచేశారు. ఈ సందర్భంగా సన్నీ మాట్లాడుతూ నాకు అండగా నిలిచిన ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి, యువ నాయకుడు అవియుక్త్‌రెడ్డిలకు ఎల్లప్పుడూ రుణపడి ఉంటానని తెలిపారు. ఈకార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు బాధావత్ రాజేందర్, మాజీ సర్పంచ్ మేగ్యా కొర్ర మోహన్, రాజు తదితరులు పాల్గొన్నారు.

మత్స్య కారుల సమస్యలను పరిష్కరించాలి

శాసనమండలి డిప్యూటీ చైర్మన్‌ను కలిసిన ముదిరాజ్ నాయకులు



నవతెలంగాణ-పర్వతగిరి

మత్స్యకారుల సమస్యలను పరిష్కరించేలా ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లాలని హనుమకొండ క్యాంపు కార్యాలయంలో శుక్రవారం తెలంగాణ రాష్ట్ర శాసన మండలి డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాష్ ముదిరాజ్‌ను పర్వతగిరి మండలం ముదిరాజ్ యూత్ అధ్యక్షులు పిట్టల రాజు, ముదిరాజ్ మహాసభ జిల్లా నాయకులు శంకరబోయిన సుధాకర్‌లు మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈసందర్భంగా మండలంలోని మత్స్యకారులు ఎదుర్కుంటున్న పలు సమస్యలను ఆయనకు దృష్టికి తీసుకువెళ్ళారు. ముదిరాజ్‌ల సమస్యలు ఏలాంటి సమస్య ఉన్న నా దీష్టికి వస్తే వెంటనే పరిష్కారం చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో మండలంలోని ఆయా గ్రామాలలో బలంగా ఉన్న ముదిరాజ్ నాయకులకు స్థానిక సర్పంచ్, ఎంపీటీసీ, జడ్పీటీసీ అవకాశాలు కల్పిస్తానని కూడా మాట ఇచ్చినట్లు వారు చెప్పారు.

సీపీఐ(ఎం) బహిరంగ సభకు భారీగా తరలిరావాలి

సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యుడు ఆరూరి కుమార్



నవతెలంగాణ-కాశిబుగ్గ/వరంగల్:

ఈనెల 25న రంగారెడ్డి జిల్లాలో జరుగుతున్న సీపీఐ(ఎం) పార్టీ 4వ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని సీపీఐ(ఎం) వరంగల్ జిల్లా కమిటీ సభ్యుడు ఆరూరి కుమార్ పిలుపునిచ్చారు. శుక్రవారం 29వ డివిజన్ రఘునాథ్ కాలనీలో సీపీఐ(ఎం) రాష్ట్ర మహాసభల పోస్టర్‌ను ఆరూరి కుమార్ ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో, రాష్ట్రంలో పాలకవర్గాల దోపిడి విధానాలను ఎండగడుతూ భవిష్యత్తు ఉద్యమాలకు కార్యాచరణను రూపొందించే విధంగా జరుగుతున్న ఈ మహాసభలకు ప్రజలు, వామపక్ష అభ్యుదయ శక్తులు, పార్టీ శ్రేణులు, యూత్ మహిళలు మేధావులు పెద్ద సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని కోరారు. ఈకార్యక్రమంలో శాఖ కార్యదర్శులు కొల్లోజు రమేష్, కేకే రమేష్, దామర శ్రీనివాస్, పూలుమాటి శివ, భారత వీరస్వామి, బోయపల్లి గాలయ్య, మాదాసు వీరస్వామి, పోడిశెట్టి రవి, ఎండి యాకుబ్, ఇనుముల కిరణ్, ఆరేపల్లి బాబు, దుప్పటి బాబు, సూరం కుమారస్వామి, ఆరూరి వెంకటస్వామి, చిలుముల ఐలమ్మ, రాజేందర్, తెలకపల్లి రవి, శరత్, ఎండి అబాస్, తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌కు అభివృద్ధిపై మాట్లాడే అర్హత లేదు

టీపీసీసీ సభ్యులు పెండెం రామానంద్

నవతెలంగాణ-నర్సంపేట



ప్రజల విశ్వాసం కోల్పోయిన మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డికి అభివృద్ధిపై మాట్లాడే అర్హత లేదని టీపీసీసీ సభ్యులు పెండెం రామానంద్ అన్నారు. శుక్రవారం విలేకరులతో మాట్లాడుతూ ఐదేండ్లు ఎమ్మెల్యేగా పదవీలో కొనసాగిన పెద్ది సుదర్శన్‌రెడ్డి అభివృద్ధిని తానే చేశామని చెప్పుకుంటుండడం సిగ్గుచేటన్నారు. రోడ్లు, కమ్యూనిటీ హాళ్లు, మోడల్ మార్కెట్, నాన్‌వెజ్ మార్కెట్, పాకాల ఆడిటోరియం నిర్మాణాలను మధ్యలోనే నిలిపివేసి ప్రజా ధనాన్ని దుర్వినియోగం చేశారని ఆరోపించారు. వాటన్నింటిని ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి నిక్కచ్చిగా పూర్తి చేయడానికి పనులను వేగవంతం చేయడానికి చర్యలు చేపట్టారన్నారు. మాధవరెడ్డి అండదండలతో ఎదిగి స్వార్థం, రాజకీయం కోసం పార్టీలు మారిన చోటామోటా బీఆర్ఎస్ నాయకులకు విమర్శించే హక్కు లేదన్నారు. మిషన్ భగీరథ పేరుతో ధ్వంసం చేసిన రోడ్లను ఎమ్మెల్యే సహకారంతో రూ.40 కోట్ల నిధులతో పట్టణంలో అన్నీ వార్డులలో సీసీ రోడ్లు పూర్తి చేస్తున్నామని తెలిపారు. గతం మరిచి ఎమ్మెల్యేపై విమర్శలు చేస్తే సహించేదిలేదని, పద్ధతిని మార్చుకోకపోతే ప్రజా క్షేత్రంలో గుణపాఠం తప్పదని హెచ్చరించారు.

సమాచార వ్యవస్థలో దూసుకుపోతున్న 'నవతెలంగాణ'

- వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు
- నవతెలంగాణ క్యాలెండర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-వరంగల్/వర్ధన్నపేట



సమాచార వ్యాప్తిలో నవతెలంగాణ దిన పత్రిక ముందు వరుసలో దూసుకుపోతుందని వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు అన్నారు. ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్‌లో నవ తెలంగాణ వరంగల్ జిల్లా బ్రాంచి మేనేజర్ బోయినపల్లి దేవేందర్‌రావు, నవతెలంగాణ ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రాంతీయ ప్రతినిధి బొక్క దయాసాగర్‌ల ఆధ్వర్యంలో శుక్రవారం వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు నవతెలంగాణ క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈసందర్భంగా వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు మాట్లాడుతూ వార్తా కథనాలతో పత్రికా రంగంలో నవతెలంగాణ దినపత్రిక ముందుకు పురోగమిస్తుండడం విశేషమన్నారు. నూతన ఆధునిక పోకడలతో నిరంతరం సమాజాభివృద్ధికి కీలక పాత్ర పోషిస్తుండడం అభినందనీయమన్నారు. అనేక వాస్తవిక విషయాలను వెలికి తీయడంలో నవతెలంగాణ పత్రిక కీలకపాత్ర పోషిస్తుందన్నారు. భవిష్యత్తులో మరిన్ని వాస్తవిక కథనాలతో సామాజిక వ్యవస్థలో ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా ఉండాలని ఆకాంక్షించారు. ఈకార్యక్రమంలో వరంగల్ జిల్లా కేంద్రం రిపోర్టర్లు ఈర్ల సురేందర్, నవతెలంగాణ కాశిబుగ్గ రిపోర్టర్ భావండ్లపల్లి కిరణ్‌కుమార్, వర్ధన్నపేట రిపోర్టర్ సత్యనారాయణ, ఐనవోలు రిపోర్టర్ నాగరాజు, హసన్‌పర్తి రిపోర్టర్ బాబు తదితరులు పాల్గొన్నారు.

'నవతెలంగాణ' ప్రతి అక్షరం ప్రజల పక్షమే..



- పాలకుర్తి నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ ఝాన్సీరెడ్డి

నవతెలంగాణ-రాయపర్తి

నవతెలంగాణ దినపత్రిక ప్రతి అక్షరాన్ని ప్రజల కోసమే ప్రచురిస్తుందని కాంగ్రెస్ పార్టీ పాలకుర్తి నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ హనుమాండ్ల ఝాన్సీ రాజేందర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలో నవతెలంగాణ దినపత్రిక 2025 క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజా కోణంలో అణగారిన వర్గాల సమస్యలను ప్రజలకు తెలియచేసే పత్రిక నవ తెలంగాణ అన్నారు. ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిలా నిజాయితీగా పనిచేసే పత్రిక నవతెలంగాణ అని వ్యాఖ్యానించారు. ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు ప్రభుత్వానికి తెలియజేస్తూ పేద, బడుగు బలహీన వర్గాల అభ్యున్నత కోసం పనిచేస్తుందన్నారు. ప్రజా సమస్యలను పత్రికలో ప్రచురిస్తూ నిరంతరం ప్రజల అభిమానాన్ని చూరగొంటున్న పత్రిక నవతెలంగాణ అని కొనియాడారు. నవతెలంగాణ దినపత్రిక నైతిక విలువలు పాటిస్తూ, ప్రజల అభిమానాన్ని చురుగొంటూ మునుముందు కూడా ప్రజా సమస్యలను వెలికితీస్తూ, వార్తలు రాస్తూ ప్రభుత్వానికి సహకరించాలన్నారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఈదులకంటి రవీందర్‌రెడ్డి, ఈఎంసీ వైస్ చైర్మన్ కృష్ణారెడ్డి, పాలకుర్తి ఆలయ చైర్మన్ కృష్ణమాచార్యులు, మండల నాయకులు మాచర్ల ప్రభాకర్, గోవర్ధన్‌రెడ్డి, ముద్రబోయిన వెంకటేశ్వర్లు, ఉలేంగుల నర్సయ్య, బొమ్మెర కళ్యాణ్‌గౌడ్, శ్రీనివాస్, ఎల్లయ్య, హరినాథ్, పిరని ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసులపై సత్వరమే స్పందించాలి

- జాతీయ ఎస్సీ కమిషన్ సభ్యులు వడ్డేపల్లి రాంచందర్

నవతెలంగాణ-వరంగల్



ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసుల్లో పోలీసు శాఖ సత్వరమే స్పందించి, బాధితులకు అండగా నిలవాలని జాతీయ ఎస్సీ కమిషన్ సభ్యుడు వడ్డేపల్లి రామచందర్ ఆదేశించారు. శుక్రవారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో జాతీయ ఎస్సీ కమిషన్ సంచాలకులు సునీల్ కుమార్ బాబు, రీసెర్చ్ అధికారి డి.వరప్రసాద్, జీడబ్ల్యూఎంసీ కమిషనర్ డాక్టర్ అశ్వినీ తానాజీ వాకడే, అదనపు కలెక్టర్ సంధ్యారాణి, డీసీపీ రవీందర్, డీఆర్ఓ విజయలక్ష్మిలతో కలిసి జాతీయ కమిషన్ సభ్యులు రామచందర్ జిల్లాలో ఎస్సీల సంక్షేమం, తీసుకుంటున్న చర్యలు తదితర అంశాలపై అన్ని శాఖల అధికారులతో శాఖల వారీగా సుదీర్ఘంగా సమీక్షించారు. ఈసందర్భంగా విద్య, వైద్యం, రుణాలు, సంక్షేమ, అభివృద్ధి, రంగంలో ఎస్సీ వర్గాల ప్రజలకు అందిస్తున్న సంక్షేమం, సదుపాయాలను గురించి జీడబ్ల్యూఎంసీ కమిషనర్ డాక్టర్ అశ్వినీ తానాజీవాకడే వివరించారు. అనంతరం జిల్లా అధికారులు శాఖల వారీగా అమలు చేసిన ప్రగతి నివేదికలను వివరించారు. రెవెన్యూశాఖ, విద్యాశాఖ, వ్యవసాయ, పంచాయతీరాజ్ శాఖ పరిశ్రమలు, ఎస్సీ సంక్షేమ శాఖ, గ్రామీణాభివృద్ధి శాఖ, సిరికల్చర్, జీడబ్ల్యూఎంసి, ఎస్సీ కార్పొరేషన్, దళిత బంధు, తదితర శాఖలు ఎస్సీలకు సంక్షేమం అమలు, పోలీసు శాఖ ఎస్సీ, ఎస్టీ అట్రా సిటీ కేసుల వివరాల ప్రగతిని అధికారులు వివరించారు. ఈసందర్భంగా జాతీయ ఎస్సీ కమిషన్ సభ్యులు రామచందర్ మాట్లాడుతూ ప్రతి ఒక్క అధికారి క్రమశిక్షణతో విధులు నిర్వహిస్తూ ప్రజలకు సేవ చేయాలని, విధి నిర్వహణలో క్రమశిక్షణ చాలా కీలకమన్నారు. ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులలో సకాలంలో పరిహారం అందేలా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రతి శాఖల వారీగా పథకాల అమలు కట్టుదిట్టంగా నిర్వహించాలని, అర్హులను మాత్రమే ఎంపిక చేసి వారికి లబ్ది చేకూరేలా చూడాలని, ప్రభుత్వ నియామ కాలలో రూల్ ఆఫ్ రిజర్వేషన్‌ను ఖచ్చితంగా పాటించాలని అధికారులను ఆదేశించారు. నిరుపేదల ఆర్థిక అభివృద్ధి కోసం బ్యాంకర్లు చేయూత అందించేందుకు రుణాలందించాలని పేర్కొన్నారు. వారికి ఇబ్బందులు కలిగించొద్దని, పేదలకు సేవ చేస్తే భగవంతునికి చేసినట్లేనని ఆసంకల్పంతో అధికారులు పనిచేయాలని సూచించారు. అసైన్డ్ భూములకు చట్టబద్ధత కల్పించి పాస్ పుస్తకాలు అందించేలా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. లైంగిక దాడులు, హత్యకు గురైన బాధిత కుటుంబాలకు సత్వరమే న్యాయం జరగడంతో పాటు వారికి పరిహారం అందించాలని ఆదేశించారు. ఈవిషయంలో అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ఎస్సీల ఆర్థిక అభ్యున్నతికి నిరంతరం పాటుపడాలన్నారు. వారికి ఎక్కడ అన్యాయం జరిగినా వెంటనే స్పందించాలని సూచించారు. అదనపు కలెక్టర్ సంధ్యారాణి మాట్లాడుతూ భూపెండింగ్ దరఖా స్తులను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తున్నామని తెలిపారు. అసైన్డ్ భూములకు చట్టపద్ధత కల్పించి పాస్ బుక్కులు అందించేలా చర్యలు తీసుకుంటామన్నారు. పోలీస్ డీసీపీ రవీందర్ మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులపై ఫిర్యాదులు అందిన వెంటనే చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. చార్జిషీట్ ఫైల్ చేసి బాధితులకు న్యాయం జరిగేలా చూస్తున్నామని పేర్కొన్నారు. అంతకుముందు జిల్లాకు వచ్చిన జాతీయ ఎస్సీ కమిషన్ సభ్యులు వడ్డేపల్లి రాంచందర్‌ను జీ డబ్ల్యూఎంసీ కమిషనర్ అశ్వినీతానాజీ వాకడే, అదనపు కలెక్టర్ సంధ్యారాణి సాదరంగా స్వాగతించారు. అనంతరం ఎస్సీ కమిషన్ సభ్యులు వడ్డేపల్లి రాంచందర్ ఎస్సీ వర్గాల ప్రజల నుండి వినతులు స్వీకరించారు. ఈసమా వేశంలో అన్నిశాఖల జిల్లా అధికారులు, ఏసీపీలు, లీడ్ బ్యాంక్ మేనేజర్, ఆర్డీవోలు తదితరులు పాల్గొన్నారు.

జీవంజీ దీప్తికి అర్జున అవార్డు

- రాష్ట్రపతి చేతుల మీదుగా ప్రధానం

నవతెలంగాణ-పర్వతగిరి



వరంగల్ జిల్లా పర్వతగిరి మండలం లోని కల్లెడకు చెందిన ఆర్‌డీఎఫ్ విద్యార్థిని జీవంజి దీప్తి తెలంగాణ ప్యారా ఒలంపిక్‌లో కాంస్య పథకం సాధించినందుకు రెండు తెలుగు రాష్ట్రాల నుంచి మొదటగా అర్జున అవార్డును శుక్రవారం ఢిల్లీలోని రాష్ట్రపతి భవన్‌లో రాష్ట్రపతి ద్రౌపదిముర్మ చేతుల మీదుగా అందుకుంది. ఈసందర్భంగా దేశచరిత్రలోనే పర్వతగిరి మండలానికి కీర్తి ప్రతిష్టలు తీసుకొస్తున్న నేపథ్యంలో స్థానిక ప్రజలు, పలువురు ప్రముఖులు జీవంజీ దీప్తికి ప్రత్యేక అభినందనలు తెలిపి హర్షం వ్యక్తం చేశారు.

ప్రభుత్వ ఉద్యోగికి బదిలీ తప్పదు.

ఎస్సై వి.గోవర్ధన్

నవతెలంగాణ-నల్లబెల్లి

ప్రభుత్వ ఉద్యోగులకు బదిలీలు, పదవీ విరమణలు తప్పవని స్థానిక ఎస్సై వి.గోవర్ధన్ అన్నారు. మండల కేంద్రంలోని పోలీస్‌స్టేషన్ ఆవరణంలో శుక్రవారం హెడ్ కానిస్టేబుల్ ఎ.రవీందర్ బదిలీపై పరకాల పోలీస్ స్టేషన్ వెళ్లవలసి ఉండగా స్టేషన్ సిబ్బంది, గ్రామ ప్రజలు ఆత్మీయ వీడ్కోలు నిర్వహించి శాలువాతో సన్మానించి జ్ఞాపికను అందించారు. ఈసందర్భంగా ఎస్సై మాట్లాడుతూ గత నాలుగు సంవత్సరాలుగా ప్రజల మన్నన పొందిన వ్యక్తిగా, అందరికీ సుపరిచితుడుగా నోటిలో నాలుకల ఉండి స్టేషన్‌కు వచ్చిన వారిని మర్యాదగా పలకరించి సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తూ అందరి మన్ననలు పొందిన వ్యక్తి రవీందర్ అని అన్నారు. ఈకార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ సాయిలు, వేణు, బాలు, ఇతర సిబ్బంది, లింకాపల్లి, కొండాయల్‌పలిల్లి, నల్లబెల్లి గ్రామాల ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.



జీవంజీ దీప్తికి ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు శుభాకాంక్షలు

నవతెలంగాణ-పర్వతగిరి



రాష్ట్రపతి భవన్‌లో జరిగిన జాతీయ క్రీడా అవా ర్డుల ప్రధానోత్సవంలో రాష్ట్ర పతి ద్రౌపది ముర్ము చేతుల మీదుగా శుక్రవారం అర్జున అవార్డును అందుకున్న మన తెలంగాణ క్రీడా రత్నం, వరంగల్ జిల్లా పర్వతగిరి మండల పరిధిలోని కల్లెడ గ్రామ ముద్దుబిడ్డ, పారా ఒలింపియన్ అథ్లెట్ దీప్తి జీవంజీదీప్తికి వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు హృదయపూర్వక శుభాకాంక్షలు, అభినందనలు తెలిపారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఏర్పడ నాటి నుంచి సీఎం రేవంత్‌రెడ్డి నాయకత్వంలో క్రీడలను ప్రోత్సహిస్తూ వారిని గౌరవిస్తూ అలాగే మరింత మంది క్రీడాకారులు జాతీయ, అంతర్జాతీయ పోటీల్లో రాణించేలా మెరుగైన స్పోర్ట్స్ పాలసీతో ప్రజా ప్రభుత్వం ముందుకుపోతున్న విషయాన్ని ఈ సందర్భంగా ఆయన గుర్తుచేశారు.

మానుకోట సభను విజయవంతం చేయాలి

నవతెలంగాణ-రాయపర్తి



ఈనెల 19వ తేదీన నిర్వహించనున్న చలో మానుకోట సభను విజయవంతం చేయాలని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం మండల అధ్యక్షుడు ఎనగందుల శ్యామ్ సుందర్ మండల ప్రజలకు పిలుపునిచ్చారు. శుక్రవారం మండల కేంద్రంలో ఉమ్మడి వరంగల్ జిల్లా తెలంగాణ ఉద్యమకారుల ఫోరం కన్వీనర్ మందాటి సుదర్శన్‌రెడ్డి ఆధ్వర్యంలో ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమకారుల త్యాగాల ఫలాల తోనే తెలంగాణ రాష్ట్రం ఉద్భవించిందన్నారు. అలాంటిది రాష్ట్ర ప్రభుత్వాలు తెలంగాణ ఉద్యమకారులను గుర్తించడంలో విఫలమ య్యాయన్నారు. రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు నిర్వహిస్తున్న చలో మానుకోట సభకు మండల ప్రజలు పెద్ద ఎత్తున తరలిరావాలని కోరారు. ఈసమావేశంలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం మండల జిల్లా ఉపాధ్యక్షులు సుదగాని వెంకటేశ్వర్లు, హపావత్ పంతులునాయక్, ప్రధాన కార్యదర్శి నాగండ్ల భాస్కర్, సహాయ కార్యదర్శి తేజావత్ సంతోష్‌నాయక్, మండల కమిటీ సభ్యులు వలబోజు హరిప్రసాద్, మునావత్ సేవీలాల్ లక్ష్మణ్, పోగులకొండ రాజమల్లు, దురిశెట్టి కొమురయ్య తదితరులు పాల్గొన్నారు.

సీసీ కెమెరాల ఉపయోగం అత్యవసరం.

ఎస్సై గోవర్ధన్

నవతెలంగాణ-నల్లబెల్లి



రోజురోజుకు మారుతున్న ఆధునిక యుగంలో సీసీ కెమెరాలు ఉపయోగం అత్యవసరమని స్థానిక ఎస్సై వి.గోవర్ధన్ అన్నారు. మండల కేంద్రంతో పాటు అన్ని గ్రామాలలో తప్పనిసరిగా సీసీ కెమెరాలు ఉపయోగించాలని మండల ప్రజలను కోరారు. ఇప్పటికే గ్రామాలలో సీసీ కెమెరాలు ఉన్నప్పటికీ వినియోగంలో లేని వాటిని గుర్తించి వాటి స్థానంలో ఆధునాతన టెక్నాలజీతో నిర్మించిన కెమెరాలను నిర్మించుకోవాలని సూచించారు. గ్రామాలలోని కూడలి ప్రదేశాలలో సీసీ కెమెరాలు ఏర్పాటుకు గ్రామాలలోని ప్రజలు, వ్యాపారులు, ప్రజాప్రతినిధులు, యువకులు సహకరించాలన్నారు. మండలంలోని అన్ని గ్రామాలను పరిశీలించి సీసీ కెమెరాలు వినియోగంలోకి తీసుకొచ్చే విధంగా అవగాహన కల్పిస్తున్నామన్నారు.

కన్నుల పండుగగా కొనసాగుతున్న ఉర్సు ఉత్సవాలు

దీపారాధన, మహా అన్నదానం

నవతెలంగాణ-పర్వతగిరి



మండలంలోని అన్నారం షరీఫ్ యాకూబ్ షావలి దర్గాలో ఉర్సు ఉత్సవాలు శుక్రవారం నాటికి రెండోరోజుకు చేరుకున్నాయి. ఈఉత్సవాలను వక్ఫ్‌బోర్డ్ ఆధ్వ ర్యంలో దర్గా ముజావార్లు అత్యంత వైభవంగా నిర్వహి స్తున్నారు. రెండో రోజు శుక్రవారం యాకూబ్‌షావలికి ప్రత్యేక దీపారాధన కార్యక్రమాన్ని భక్తులకు కనులవిందుగా జరిపి ప్రత్యేక పూజలతో దీపారాధన చేశారు. అనంతరం యాకూబ్ షావాలిబాబా దర్గా దర్శనానికి వచ్చిన భక్తులకు వక్ఫ్‌బోర్డు ఆధ్వర్యంలో సుమారు 4వేల మందికి మహాఅన్నదాన కార్యక్రమం నిర్వహించారు. పర్వతగిరి పోలీసుల ఆధ్వర్యంలో భారీ బందోబస్తు ఏర్పాటు చేసి భోజనాల వద్ద భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పోలీసులు తమ సేవలు అందించారు. వక్ఫ్ బోర్డ్ అధికారులు, పంచాయతీ రాజ్, రెవెన్యూ అధికారులు సిబ్బంది భక్తులకు వసతి, సదుపాయాలు కల్పించడంలో ముందుండి ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేశారు.

పారిశుధ్య కార్మికుల సేవలు భేష్..

గత 10 సంవత్సరాలతో పోలిస్తే ఈసారి ఉర్సు ఉత్సవాలలో పారిశుధ్య సేవలు చాలా గొప్పగా నిర్వహించారు. ఎంపీడీవో శంకర్, ఎంపీవో పాక శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శులు మోహినోద్దీన్, సంతోష్, సురేష్, విక్రమ్, దయాకర్, రాజుల ఆధ్వర్యంలో గ్రామ పంచాయతీ పారిశుధ్య కార్మికులు దర్గా పరిసరాలను శుభ్రం చేశారు.

ఉర్సు ఉత్సవాలలో పాల్గొన్న ప్రముఖులు..

యాకూబ్ షావాలి ఉర్స్ ఉత్సవాలలో భాగంగా వక్ఫ్ బోర్డు చైర్మన్ అజ్మతుల్లా హుస్సేని పాల్గొని దర్గాపై చాదర్ కప్పి పూలు వేసి దర్గాలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు దర్గాను దర్శించుకున్నారు. ఈకార్యక్రమంలో వక్ఫ్ బోర్డు అసిస్టెంట్ సెక్రటరీ అమీర్ అహ్మద్, ఫయాజ్, ఇన్స్‌పెక్టర్ రియాజ్ పాషా, జమీరోద్దీన్, మహబూబ్ పాషా, సూపరిండెంట్ ముంతాజ్ తదితరులు పాల్గొన్నారు.

నేడు ఖత్మూల్ ఖూరాన్‌తో ఉర్సు ఉత్సవాలు ముగింపు.

యాకూబ్ షావలి దర్గా ఉర్సు ఉత్సవాల చివరి రోజైన నేడు(శనివారం) ఖూరాన్ పఠనంతో ముగియనున్నాయి.

పోలీస్ బందోబస్తు..

ఈఉర్సు ఉత్సవాలలో భాగంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా మామునూరు ఏసీపీ తిరుపతి, సై రాజ్ గోపాల్, ఎస్సై బి.ప్రవీణ్ కుమాంల్ నేపథ్యంలో భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు.

రిజిస్ట్రార్ మల్లారెడ్డికి ఎలాంటి పదవులు ఇవ్వద్దు

- డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి తిరుపతి



నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

కాకతీయయూనివర్సిటీ రిజిస్ట్రార్ మల్లారెడ్డి కి యూనివర్సిటీలో పరిపాలనకు సంబంధించిన ఎలాంటి పదవులు ఇవ్వకూడదని డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి డి.తిరుపతి డిమాండ్ చేశారు. బాధ్యతలు చేపట్టిన నాటి నుంచి నేటి వరకు పరిపాలనకు సంబంధించిన పదవుల్లో ఘోరంగా విఫలమ య్యారని, గతంలో అసోసియేట్ ప్రొఫెసర్‌గా అర్హత సాధించకుండానే, సీనియర్ ప్రొఫెసర్‌గా చెలామణి అవడం, ఆయన డిపార్ట్‌మెంట్ విద్యార్థులకు కనీసం తరగతుల చెప్పకపోవడం, రిక్రూట్మెంట్ అయినప్పటి నుంచి ఇప్పటివరకు పరిపాలనకు సంబంధించిన పదవుల్లోనే కొనసాగుతూ, విద్యాబోధన పూర్తిగామర్చిపోయారని, గతంలో ఎగ్జామినేషన్ బ్రాంచ్ కంట్రోల్‌గా సైన్స్‌డీన్‌గా ఉన్న బాధ్యతలను నిర్వర్తించడం లో పూర్తిగా విఫలమయ్యాడన్నారు. అనేక అక్రమాలకు అవకాశం ఇచ్చాడని, రిజిస్ట్రార్ వ్యవహారం పై గతంలో, ప్రస్తుతం ఉన్నత విద్యామండలికి ఫిర్యాదు చేసినా చర్యలు తీసుకోలేదని, ఆయనపై ఎలాంటి చర్యలు తీసుకున్నారో బహిర్గతం చేయాలని డిమాండ్ చేశారు. పరిపాలన పదవుల్లో ఆయనకు అవకాశం ఇవ్వద్దని, ఆరోపణలపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని వీసీకి విజ్ఞప్తి చేశారు.

డ్రగ్స్ రహిత రాష్ట్రానికై కృషి చేయాలి

- మంత్రి కొండా సురేఖ



నవతెలంగాణ-ఎన్జీవోస్ కాలనీ

డ్రగ్స్ రహిత తెలంగాణ కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అటవీ, పర్యావరణ, దేవాదాయ ధర్మాదాయశాఖ మంత్రి కొండా సురేఖ పిలుపునిచ్చారు. ముఖ్యమంత్రిపిలుపు మేరకు డ్రగ్స్, మత్తు పదార్థాలకు వ్యతిరేకంగా రాష్ట్ర ప్రజలను జాగృతం చేసేందుకు తెలంగాణ స్టేట్ జర్నలిస్ట్స్ యూనియన్ రాష్ట్రవ్యాప్త ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించడం అభినందనీయ మన్నారు. వరంగల్ జిల్లాలో నిర్వహించబోయే డ్రగ్స్‌వ్యతిరేక ప్రచార కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్ ను మంత్రి శుక్రవారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణస్టేట్ జర్నలిస్టు యూనియన్ అధ్యక్షులు పురుషోత్తం నారగోని, ప్రధాన కార్యదర్శి తోకల అనిల్ కుమార్, ములుగు జిల్లా అధ్యక్షుడు రాజు, వరంగల్ జిల్లా ఉపాధ్యక్షులు కష్ణ, శ్రీనాథ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమమే 'నవతెలంగాణ' లక్ష్యం

- తహసిల్దార్ కాల్వల సత్యనారాయణ



నవతెలంగాణ-శాయంపేట

ప్రజా సంక్షేమమే 'నవ తెలంగాణ' దినపత్రిక లక్ష్యంగా అనుదినం జనస్వరంగా నిలుస్తుందని శాయంపేట తహసిల్దార్ కల్వల సత్యనారాయణ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయంలో రిపోర్టర్ బాల్నే శివనాగరాజు ఆధ్వర్యంలో 'నవ తెలంగాణ 2025 క్యాలెండర్'ను కల్వల సత్యనారాయణ రెవెన్యూ సిబ్బందితో కలిసి ఆవిష్కరించారు. ప్రభుత్వానికి వారధిగా అనేక సమస్యలను పరిష్కరించే కార్మికపత్రికగా 'నవతెలంగాణ' ముందుంటుందన్నారు. సమస్యలకు పరిష్కార మార్గాలు చూపించేందుకు ముందు వరుసలో ఉండే నవతెలంగాణ దినపత్రిక అన్నారు. కార్మికులు ఎదుర్కొనే ప్రతి సమస్యకు వారికి న్యాయం జరిగే వరకూ కర్తవ్యాలను గుర్తు చేసే విధంగా ప్రచురణలు ఉంటాయని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

చెడు వ్యసనాలకు బానిసలు కావద్దు

- ఎస్ఐ జక్కుల పరమేశ్వర్



నవతెలంగాణ-శాయంపేట

విద్యార్థులు చెడు వ్యసనాలకు బానిసలుకాకుండాసన్మార్గంలో నడిపించేందుకు విద్యార్థి సంఘాలు కృషి చేయాలని శాయంపేట ఎస్ఐ జక్కుల పరమేశ్వర్ కోరారు. బీఎస్‌యూ నూతన క్యాలెండర్‌ను ఆవిష్కరించారు.అనంతరం ఎస్సై మాట్లాడుతూ విద్యార్థుల సమస్యలు పరిష్కరించడం లో విద్యార్థి సంఘాలు పాత్ర అవసరమన్నారు. ఈ కార్యక్రమంలో నాగుల పవన్ కళ్యాణ్, మంద సురేష్, పెంబర్తి భరత్, పరకాల రాజకుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఐలోని మల్లన్న హుండీ లెక్కింపు



నవతెలంగాణ-ఐనవోలు

ఐనవోలు శ్రీమల్లికార్జున స్వామి హుండీలను శుక్రవారం రాష్ట్ర దేవాదాయ శాఖ వరంగల్ డివిజన్ పరిశీలకులు డి.అనిల్‌కుమార్ ఆధ్వర్యంలో లెక్కించారు. 2024 అక్టోబర్ 16 నుండి 2025 జనవరి 16 వరకు 91 రోజులకు గాను హుండీల ద్వారా రూ.31,59,335లు, ఆర్జిత సేవ టిక్కెట్ల ద్వారా రూ.53,74,034లు ఆదాయం సమకూరగా మొత్తం రూ. 85,33,369లు ఆదాయం వచ్చినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈవో అద్దంకి నాగేశ్వర్‌రావు, కానిస్టేబుల్స్ పి.రమేష్,రాజుకుమార్, ఆర్ఐ ఆర్.సంధ్య, అర్చకసిబ్బంది, ఒగ్గు పూజారులు, శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర సేవాసమితి సభ్యులు పాల్గొన్నారు.

టీఎస్‌యూటీఎఫ్ గోడపత్రిక ఆవిష్కరణ



నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

టీఎస్ యుటిఎఫ్ హనుమకొండ జిల్లా శాఖ రూపొందించిన గోడపత్రిక వాల్ క్యాలెండర్ జనతా ఆసుపత్రి మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ కంచర్ల సుధీర్ కుమార్ ఆవిష్కరించారు. శుక్రవారం ఆస్పత్రి ఆవరణలో జరిగిన సమావేశంలో ఈ మేరకు గోడపత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సుధీర్ కుమార్ విద్యారంగం, ఉపాధ్యాయులకు టీఎస్ యుటిఎఫ్ చేస్తున్న పోరాటాలను ఈ సందర్భంగా కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి బాధ్యులు రాజేష్, టిఎస్‌యుటిఎఫ్ రాష్ట్రఆడిట్ కమిటీ సభ్యులు డి కిరణ్ కుమార్, టీఎస్ యుటిఎఫ్ హనుమకొండ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు సిహెచ్.రవీందర్‌రాజు, పెండెంరాజు, జిల్లా కార్యదర్శులు సిఎస్ ఆర్ మల్లిక్, చంద్రయ్య, మెరుగు ప్రసన్నానంద్ తదితరులు పాల్గొన్నారు.

అక్రమంగా తరలిస్తున్న పీడీఎస్ బియ్యం పట్టివేత



నవతెలంగాణ-ఆత్మకూరు

అక్రమంగా తరలిస్తున్న ప్రజా పంపిణీ బియ్యాన్ని పట్టుకున్నట్లు స్థానిక సీఐ సంతోష్ తెలిపారు. శుక్రవారం మండలంలోని చౌళ్ళ పల్లి గ్రామ శివారులో పెట్రోలింగ్ చేస్తుండగా విశ్వాసనీయ సమాచారం మేరకు పెద్దాపూర్ గ్రామం నుండి మహారాష్ట్రకు 30 కింటాలు, 70 బస్తాలను పిడిఎస్ బియ్యం ట్రాలీ వాహనంలో తరలిస్తుండగా పట్టుకుని బియ్యం వాహనాన్ని సీజ్‌చేసి నిందితులను అదుపులోకి తీసుకున్నట్లు సీఐ తెలిపారు. ఈ తనిఖీల్లో ఎస్ఐ తిరుపతి, సిబ్బంది పాల్గొన్నారు.

అర్హులకే ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందాలి



నవతెలంగాణ-ఆత్మకూరు

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను అర్హులకే అం దించాలని తహశీల్దార్ జగన్మోహన్ రెడ్డి, ఎంపీడీవో శ్రీనివాస్ రెడ్డి అన్నా రు. శుక్రవారం మండలంలోని ఆ గ్రంపహడ్, నీరుకుళ్ళ గ్రామాల్లో ఈనెల 26 నుండి అమలు చేయనున్న నాలుగు ప్రతిష్టాత్మకమైన సంక్షేమ పథకాలైన రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, నూతన రేషన్ కార్డులు మంజూరి, భూమిలేని వ్యవసాయ కూలీలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాల లబ్ధిదారులను క్షేత్రస్థాయి పరిశీలన చేశారు.

ఈ సందర్భంగా వారు పంచాయతీ కార్యదర్శుల ఫీల్డ్ అసిస్టెంట్ లకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో అగ్రంపహాడ్ , నీరు కుళ్ళ పంచాయతీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.

దళిత సమాధులగడ్డ పరిరక్షణకు జాతీయ ఎస్సీ కమిషన్ సభ్యుడిని కలిసిన దళిత నేతలు



నవతెలంగాణ-నక్కలగుట్ట

జీడబ్ల్యుఎంసీ పరిధిలోని 4వ డివిజన్ పెద్దమ్మగడ్డ ప్రాంతానికి చెందిన సమాధుల గడ్డను కాపాడాలని దళిత సమాధుల గడ్డ పరిరక్షణ కమిటీ ప్రతినిధులు బోడ డిన్న, పేర్ల మనోహర్, రాపాక వేణు, మేదరి ప్రదీప్, పుల్ల ప్రవీణ్‌లు జాతీయ ఎస్సీకమిషన్ సభ్యులు వడ్డెపల్లి రాంచందర్‌ను శుక్రవారం హనుమకొండలోని హరితకాకతీయలో మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రం అందించారు. సమాధుల భూమిని కొంతమంది అక్రమంగా కబ్జా చేశారని ఈ విషయంపై నిలదీస్తే దాడులు, దౌర్జన్యాలకు పాల్పడ్డారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కమిషన్ సభ్యులు వెంటనే స్పందించి సంబంధిత అధికారులతో తానే స్వయంగా క్షేత్రస్థాయి పరిశీలన చేసి భూకబ్జాదారుల నుండి దళితుల సమాధుల గడ్డను కాపాడుతానని హామీఇచ్చారు.

అర్హులైన లబ్ధిదారులకు ప్రభుత్వ పథకాలు అందించాలి

- జాతీయ ఎస్సీ కమిషన్ సభ్యులు వడ్డేపల్లి రాంచందర్





నవతెలంగాణ-సుబేదారి

ప్రభుత్వ పథకాలు అర్హులైన షెడ్యూల్ కులాలకు చెందిన లబ్ధిదారులకు అందాలని జాతీయ ఎస్సీ కమిషన్ సభ్యులు వడ్డేపల్లి రాంచందర్ అన్నారు. శుక్రవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్‌లో జిల్లాలో షెడ్యూల్డ్ కులాలకు అందిస్తున్న వివిధ పథకాలు, కార్యక్రమాలపై సంబంధిత శాఖల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. జిల్లా పరిధిలోని మండలాలు, షెడ్యూల్డ్ కులాల జనాభా, ఎస్సీ సబ్ ప్లాన్ నిధులు, బ్యాక్‌లాగ్ ఉద్యోగాలు, ప్రమోషన్లు, ఎస్సీ కార్పొరేషన్ ద్వారా మంజూరుచేసిన రుణాలు, శిక్షణ కార్యక్రమాలు, దళితబంధు, ఎస్సీ స్టడీసర్కిల్ శిక్షణ కార్యక్రమాలు, సంక్షేమ హాస్టల్స్, బెస్ట్ ఆవైలబుల్ స్కీమ్, అంబేద్కర్ ఓవర్సీస్ విద్యా నిధి పథకం, వైద్య ఆరోగ్య, ఉపాధిహామీ, పరిశ్రమల శాఖ ఆధ్వర్యంలో షెడ్యూల్డ్ కులాలకు అందిం చే వివిధ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాలు, తదితర అంశాల గురించి సంబంధిత శాఖల అధికారులు జాతీయ ఎస్సీ కమిషన్ సభ్యులు వడ్డేపల్లి రాంచందర్‌కువివరించారు. సంబంధిత శాఖల అధికారులతో ఆయాపథకాల అమలుతీరుపై సుదీర్ఘంగా చర్చించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న వివిధ పథకాలు క్షేత్రస్థాయిలో అమలు విధానం వివరాలను అధి కారులను అడిగి తెలుసుకున్నారు.

అనంతరం జాతీయ ఎస్సీ కమిషన్ సభ్యులు మాట్లాడుతూ షెడ్యూల్డ్ కులాలు అభివృద్ధి చెందే విధంగా రుణాలను అందించి ప్రోత్సహించాలన్నారు. సకాలంలో సబ్సిడీ రుణాలు అందే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. లబ్ధిదారులకు సబ్సిడీరుణాల మంజూరులో జాప్యం లేకుండా చూసుకోవాలన్నారు.కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న ఫసల్ బీమా యోజన పథకం జాబితాను తమకు సమర్పించాలన్నారు. కేంద్ర ప్ర భుత్వం రైతులకు అందిస్తున్న సంక్షేమ పథకాలను గురించి క్షేత్రస్థాయిలో తెలియజేయాలన్నారు. ప్రైవేటురంగంలో ఉ ద్యోగాల కల్పనలో షెడ్యూల్డ్ కులాలకు రిజర్వేషన్ ప్రకారం ఉద్యోగ అవకాశాలను కల్పించాలన్నారు. షెడ్యూల్డ్‌కులాల్లో ఔత్సహికులను పారిశ్రామికవేత్తలుగా ఎదిగేలా అధికారులు ప్రోత్సహించాలన్నారు. న్యాయవిద్యను అభ్యసించే వారికి ప్రభుత్వ సహాయంవిషయాన్ని ప్రచారమాధ్యమాల ద్వారా ప్రజలకు తెలియజేయాలన్నారు.

జాతీయ ఎస్సీ కమీషన్ సభ్యుల ఆగ్రహం

అధికారులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో అధికారుల నిర్లక్ష్యంపై జాతీయ ఎస్సి కమీషన్ సభ్యులు వడ్డేపల్లి రాంచందర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. శుక్రవారం కలెక్టరేట్ లో ఎస్సీల అభివృద్ధిపై అడిగిన వాటికి అధికారుల దగ్గర సమాధానం లేక నీళ్లు నమిలారు. తర్వాత అందిస్తామని చెప్పారు. జాతీయ ఎస్సీ కమిషన్ సభ్యులు వడ్డేపల్లి రామచందర్ మాట్లాడుతూ ఎస్ సి లకు రుణాలు ఇచ్చి సబ్సిడీ మాత్రం పెడింగ్ పెట్టి ఎస్ సి ల సిబిల్ స్కోర్ దెబ్బతీయడం జరుగుతుందని, మళ్ళీ వారికి రుణాలు రావని ఎందుకు మరి ఈ స్కీం లను అన్నారు. పరిశ్రమ శాఖ లో ఎస్సీలకు సంబంధించి 2024-25 ఆర్థిక సంవత్సరంలో నాలుగు యూనిట్ లు గ్రౌండ్ చేశామని అని వాటి పేర్లు చెప్పమంటే కూడా చెప్పలేదు.అసలు రుణం ఎంత ,సబ్సిడీ ఎంత, వచ్చింది ఎంత అని లబ్దిదారుల ప్రకారం వివరాలు అడిగారు.వివరాలు ప్రస్తుతం లేవని అనగామరి వివరాలు సరిగా లేకపోతే ఎందుకు వచ్చారని ఆగ్రహం వ్యక్తంచేశారు. కొంతమంది అధికారుల దగ్గర ఎస్సీ కమిషన్ సభ్యులు అడిగిన దానికి సమాధానం లేకుండా పోయింది. జిల్లాలో రైతుల సంఖ్య 1.60 లక్షలు కాగా 87 మంది ఎస్‌సి రైతులు మాత్రమే పామాయిల్ లబ్ధిదారులు ఉన్నారని అన్నారు.ఎకరానికి రూ.12 వేలు రైతు బంధు ఇచ్చినట్లు వ్యవసాయ శాఖ అధికారి రవీందర్ సింగ్ అన్నారు.

గృహ నిర్మాణ శాఖలో 1200 ఇల్లు నిర్మించి పూర్తి చేయడం జరిగిందని కానీ ఇంతవరకు కూడా అవన్నీ అందించలేదని తెలిపారు. మత్స్య శాఖలో రాష్ట్రంలో ఎస్‌సిలకు అందించినప్పటికి హనుమకొండ జిల్లాల్లో కేంద్రం నుంచి ఎలాంటి స్కీం లేవని ఆ శాఖ అధికారి తెలిపారు. కమీషన్ సభ్యులు మళ్లీ మళ్లీ అడగగా ఉన్నాయికానీ మన దగ్గర అమలు లేదు అని చెప్పారు. షెడ్యూల్ కులాల వారికి ఆబ్కారీ శాఖ లో ఎస్ సి లకు అందిన షాప్ ల సంఖ్య ఎంత అని అడగగాదానికి ఆబ్కారీ శాఖ అధికారి 10 అని తెలిపారు. వాటిని తనిఖీచేసి వారేషాప్‌లో ఉన్నారా తెలుసుకోవాలని సూచించారు. అదేవిధంగా పరిశ్రమ శాఖలో కూడా చెక్ చేయాలన్నారు. లేదంటే వాటిని వెంటనే తొలగించాలని ఆగ్రహం వ్యక్తంచేశారు. జాతీయ ఎ స్సీ కమిషన్ డైరెక్టర్ డాక్టర్ సునీల్‌కుమార్‌బాబు మాట్లాడు తూ షెడ్యూల్ కులాలకు చెందిన వ్యక్తులు భూ, ఎస్సీ ఎస్టీ కేసుల, తదితర ఫిర్యాదులను జాతీయ ఎస్సీకమిషన్ స్వీకరి స్తుందన్నారు. న్యాయపరమైన విశేష అధికారాలు జాతీయ ఎస్సీకమిషన్‌కు ఉన్నాయన్నారు. దేశవ్యాప్తంగా సేవలందిం చే జాతీయ ఎస్సీ కమిషన్‌లో తెలంగాణనుంచి వడ్డేపల్లి రాంచందర్ నియమితులు కావడం ఎంతో సంతోషకరమైన విషయమన్నారు.

హనుమకొండ కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలుచేస్తున్న వివిధఅభివృద్ధి పథకాలను అర్హులైన షెడ్యూల్డ్‌కులాల లబ్ధిదారులకు అందించే విధంగా కృషి చేస్తామన్నారు. సమీక్ష సమావేశం అనంతరం జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజల నుండి దరఖాస్తులను స్వీకరించారు.

ఈ సమావేశంలో జాతీయ షెడ్యూల్డ్ కులాల రీసెర్చ్ అధికారి వరప్రసాద్, జీడబ్ల్యుఎంసీ కమిషనర్ అశ్వినితానాజీ వాకడే, జిల్లా అదనపు కలెక్టర్ వెంక టరెడ్డి, డిఆర్ఓ వైవి. గణేష్, సెంట్రల్ జోన్ డిసిపి సలీమా, డిఆర్డిఏ పిడి మేన శ్రీను, జిల్లా సాంఘీక సంక్షేమ శాఖ అధికారి శ్రీలత, ఎస్సీ కార్పొరేషన్ ఈడిబాలరాజు తదితర అధికారులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదాల నియంత్రణకు సమన్వయంతో చర్యలు చేపట్టాలి

- హనుమకొండ జిల్లా కలెక్టర్ పీ.ప్రావీణ్య



నవతెలంగాణ-సుబేదారి

జిల్లాలో రోడ్డు ప్రమాదాల నియంత్రణకు సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య అన్నారు. గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఆర్ అండ్ బి, పోలీసు, రవాణా, వైద్య ఆరోగ్య, మున్సిపల్, ఇతర శాఖల అధికారులతో డిస్ట్రిక్ట్ రోడ్డు సేఫ్టీ కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయా శాఖల ఆధ్వర్యంలో రోడ్డు సేఫ్టీకి తీసుకుంటున్న చర్యల గురించి వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆర్అండ్ బి శాఖ ఆధ్వర్యంలో చేపట్టిన పనులను త్వరగా పూర్తి చేయాలన్నారు. కడిపికొండ ఆర్ఓబి నిర్మాణం పూర్తయ్యేలాచర్యలు చేపట్టాలన్నారు. అదేవిధంగా జాతీయ రహదారుల శాఖ ఆధ్వర్యంలో గూడెప్పాడు వరకూ కొనసాగుతున్న, కటాక్షపూర్ వద్ద పనులను పూర్తి చేసేందుకు ఆర్అండ్‌బీ అధికారులు కృషి చేయాలన్నారు. వడ్డేపల్లి జంక్షన్ నుండి గోకుల్‌నగర్ వరకు సిగ్నల్స్ పనిచేసేవిధంగా, విద్యుత్ లైట్లు వెలిగే విధంగా జీడబ్ల్యుఎంసీ అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. ప్రమాదాల నివారణకు పాఠశాలలు, కళాశాలల్లో విద్యార్థులకు రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయాలన్నారు. వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్‌ఝా మాట్లాడుతూ రోడ్డుప్రమాదాల నివారణకు పటిష్ట చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు. యువతట్రాఫిక్ నిబంధనలను పాటించాలని, హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలన్నారు. డ్రంక్ అండ్ డ్రైవింగ్, హెల్మెట్ లేకుండా, ప్రయాణిస్తే ఎదురయ్యే ప్రమాదల పట్ల సమాజంలో అవగాహన పెరగాలన్నారు.పోలీస్ శాఖ రవాణ, ఆర్టీసీ, ఆర్అండ్‌బి శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలన్నారు. రోడ్లకు ఇరువైపులా రాకపోకలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా మున్సిపల్ శాఖ పోలీస్ శాఖకు సహకరించాలన్నారు. ఈసమావేశంలో గ్రేటర్‌వరంగల్ నగరపాలక సంస్థ కమీషనర్ అశ్వినీ తానాజీ వాఖడే, అదనపు కలెక్టర్ వెంకటరెడ్డి, అదనపు డిసిపి సలీమా, ఆర్అండ్‌బి ఈఈ సురేష్, ట్రాన్స్‌పోర్టు, ఆర్అండ్‌బి, పోలీసు శాఖల, సంబంధిత శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

స్వాతంత్ర్య సమరయోధులను గౌరవించుకోవడం కర్తవ్యం

- వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి



నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

స్వతంత్ర సమరయోధులను గౌరవించుకోవడం మనందరి కర్తవ్యంవారి త్యాగాలను చిరస్థాయిగా గుర్తుంచుకోవాలి వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి స్పష్టం చేశారు. ఈ లక్ష్యంతో బాలసముద్రం, హనుమకొండలోని జమలాపురం కేశవరావు ఆడిటోరియంభవనాన్ని గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ అశ్విని తానాజీ వాకాడేతో కలిసి పరిశీలించారు. స్వతంత్ర సమరయోధుల సేవలను గుర్తు చేస్తూ, వారికి ప్రత్యేకంగా కార్యాలయం కేటాయించాల్సిన అవసరాన్ని ఎమ్మెల్యే వివరించారు. గణతంత్ర దినోత్సవం నాటికి ఈ భవనాన్ని పూర్తి చేసి స్వతంత్ర సమరయోధుల సేవలకు గౌరవించుకునే విధంగా కషి చేస్తామన్నారు.ఇది వరంగల్ జిల్లాలో స్వతంత్ర సమరయోధుల త్యాగాలను స్మరించుకునే ఒక చారిత్రక కార్యమని పేర్కొన్నారు.అనంతరం గ్రేటర్ వరంగల్ మున్సిపాలిటీ కార్పొరేషన్ ప్రజ్వల్ రైతు ఉత్పత్తి దారుల సంఘం సంయుక్తంగా నిర్వహిస్తున్నటువంటి వర్మీ కంపోస్ట్ తయారీ విధానాలను పరిశీలించారు.

ఈ కార్యక్రమంలో పీసీసీ సభ్యులు ఈవి శ్రీనివాస్‌రావు,అధికారులు సిఎంఓహెచ్ రాజిరెడ్డి మున్సిపల్ ఇన్స్పెక్టర్ అనిల్ కుమార్ వివిధ శాఖ అధికారులు ప్రజ్వల్ సీఈవో పెద్దపల్లి రామ్మూర్తి ప్రాజెక్టు కోఆర్డినేటర్ అనుముల శ్రీనివాస్ ఎంఐఎస్ కోఆర్డినేటర్ రమేష్ వివిధ శాఖ అధికారులు పాల్గొన్నారు.

సంగారెడ్డి సీపీఐ(ఎం) రాష్ట్ర మహాసభలు జయప్రదం చేయండి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి జి.ప్రభాకర్ రెడ్డి
- రాంనగర్‌లో రాష్ట్ర మహాసభల వాల్ పోస్టర్ ఆవిష్కరణ



నవతెలంగాణ నయింనగర్

రాష్ట్రంలో ప్రజా సమస్యలపై పోరాటాలు ఉధృతం చేస్తామని, అందుకోసం ఈనెల 25 నుంచి 28వ వరకు సంగారెడ్డిలో జరగనున్న సీపీఐ(ఎం) రాష్ట్ర నాలుగవ మహాసభలో ఉద్యమ కార్యాచరణ రూపొందించనున్నామని పార్టీ జిల్లా కార్యదర్శి జి.ప్రభాకర్‌రెడ్డి అన్నారు. హనుమకొండ రాంనగర్‌లో సీపీఐ(ఎం) రాష్ట్ర మహాసభల పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం శుక్రవారం జిల్లా కమిటీసభ్యులు గొడుగు వెంకట్ అధ్యక్షతన నిర్వహించగా సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి జి.ప్రభాకర్ రెడ్డి పార్టీ ప్రతినిధులతో కలిసి ఆవిష్కరించారు. సంగారెడ్డిలో జరిగే బహిరంగ సభకు జిల్లా నుండి వందలాది మంది కదిలిరావాలని పిలుపునిచ్చారు. ప్రజా సమస్యలపై రాష్ట్ర మహాసభలో చర్చించి ఉద్యమాలకు రూపకల్పన చేస్తామన్నారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలపై చర్చించి పోరాటాలు తీవ్రం చేస్తామన్నారు. గతంలో రైతాంగం చేసిన పోరాట ఫలితంగా పంటలకు మద్దతు ధర కల్పిస్తామని హామీ ఇచ్చిన ప్రధాని మోడీ మాట తప్పారని ఆగ్రహం వ్యక్తం చేశారు. పంటలకు మద్దతు ధర కల్పిస్తామన్న హామీని అమలు చేయాలని సంయుక్త కిసాన్‌మోర్చా రైతు నాయకుడు దల్లేవాల్ ఢిల్లీలో 50 రోజులుగా నిరాహార దీక్ష చేస్తున్నా కేంద్ర ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు.

రైతుల ఉద్యమాలను, నిరవధిక నిరాహార దీక్షలను భగ్నం చేయాలని ప్రయత్నిస్తుందేతప్ప హామీలను అమలు చేయాలన్న ఆలోచన చేయకపోవడం దుర్మార్గమైన చర్య అన్నారు. దేశంలో కుల, మతాల మధ్య వైషమ్యాలు సృష్టిస్తూ రాజకీయ పబ్బం గడుపుకుంటోందని విమర్శించారు. మరోవైపు భారత రాజ్యాంగాన్ని మార్చి మనువాదాన్ని అమలు చేయాలని కుట్రలు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దేశవ్యాప్తంగా మహిళలపై, దళితులపై దాడులు, హత్యలు, దౌర్జన్యాలు, హింస పెరిగిందని, వాటిని అరికట్టడంలో కేంద్ర ప్రభుత్వం పూర్తిగా వైఫల్యం చెందిందని అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన ఆరుగ్యారంటీలను అమలు చేయడంలో నిర్లక్ష్యం వహిస్తోందన్నారు. ఉచిత బస్సు మినహా మరే పథకం కూడా సక్రమంగా అమలు చేయడం లేదన్నారు. ఈ నెల 26 నుంచి నాలుగు సంక్షేమ పథకాలు అమలు చేస్తామని చెబుతున్న ప్రభుత్వం పారదర్శకంగా సర్వే నిర్వహించి అర్హులకు అందించాలని డిమాండ్ చేశారు. రాజకీ యాలతో నిమిత్తం లేకుండా పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు అందించాలని ప్రభాకర్‌రెడ్డి కోరారు.

ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) సీనియర్ నాయకులు కళ్లెపు వెంకటయ్య, జిల్లా కమిటీ సభ్యులు బొట్ల చక్రపాణి, రాగుల రమేష్, వాంకుడోతు వీరన్న నాయకులు ఓరుగంటి సాంబయ్య, కే.కుమారస్వామి, కారు ఉపేందర్, యం . రమాదేవి, జంపాల రమేష్, కె.బాబు, రమేష్, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

మృతుల కుటుంబాలకు మంత్రి పొన్నం పరామర్శ



నవతెలంగాణ-ఎల్కతుర్తి

మండలంలోని ఎల్కతుర్తి, దామెర, గోపాలపూర్ గ్రామాల్లో ఇటీవల మృతి చెందిన వారి కుటుంబ సభ్యులను శుక్రవారం రాష్ట్ర బీసీ సంక్షేమ, రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ పరామర్శించారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులను ఓదార్చి, మృతికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఎలిగేటి ఇంద్రసేనారెడ్డి, ప్రధాన కార్యదర్శి గొర్రె మహేందర్, మాజీ అధ్యక్షులు సుకిని సంతాజీ, బొమ్మనపల్లి అశోక్ రెడ్డి, గోలి రాజేశ్వరరావు, గొడిశాలయాదగిరిగౌడ్, ముప్పు మహేందర్, అంబాల శ్రీకాంత్, హింగ్య శ్రీకాంత్, శనిగరం వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

నేటి తరానికి ఆదర్శం 'నవతెలంగాణ' పత్రిక

- హసన్‌పర్తి తహసీల్దార్ చల్లా ప్రసాద్



నవతెలంగాణ-హసన్‌పర్తి

నేటి తరానికి పలు రంగాల్లోని వార్తలను తాజాగా అందజేస్తూ 'నవ తెలంగాణ' పత్రిక ఆదర్శంగా నిలుస్తుందని తహసీల్దార్ చల్లా ప్రసాద్ అన్నారు. శుక్రవారం తహసీల్దార్ కార్యాలయంలో 'నవతెలంగాణ-2025 నూతన క్యాలెండర్'ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ ప్రసాద్ మాట్లాడుతూ భూ సమస్యలపై వార్తలురాస్తూ వాటి పరిష్కారం కోసం అధికారుల దృష్టికి తీసుకురావడం అభినందనీయమన్నారు. భూచట్టాలపై ప్రజలకు అవగాహన కల్పించేవిధంగా మెరుగైన వార్తలురాయాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ ఎండీ.రహీం, ఆర్ఐలు ఫాజిల్, రాజేంద్ర ప్రసాద్, ప్రశాంత్, నవతెలంగాణ విలేకరి బాబు, మధుకర్ పాల్గొన్నారు.

మద్యంషాపులతో ప్రజల ఇబ్బందులు



నవతెలంగాణ-శాయంపేట

మండల కేంద్రంలోని శ్రీ లక్ష్మీనరసింహ వైన్స్, కొప్పుల గ్రామంలోని శ్రీసాయి వైన్స్‌లు రోడ్డుకు ప్రక్కన ఉండడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని వాటిని తొలగించాలని ఎస్ఎఫ్ఐ నాయకులు శుక్రవారం పరకాల ఎక్సైజ్ సిఐ తాతాజీకి వినతిపత్రం సమ ర్పించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ హనుమకొండ జిల్లా కార్యదర్శి మంద శ్రీకాంత్ మాట్లాడుతూవైన్స్ షాపుల యాజమానులు ప్రభుత్వ నియమ నిబం ధనలు పాటించకుండా రోడ్డు ప్రక్కనే వైన్స్‌షాపులు నడుపుతుండంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. మండలంలో అధిక సంఖ్యలో బెల్ట్ షా పులు నడుపుతున్నారని, మండలంలోని వైన్స్ షాపుల యాజమానులు బెల్ట్ షాపులకు అధికధరలకు మద్యం తరలిస్తు సొమ్ము చేసుకుంటున్నారన్నారు. ఇప్పటికైనా ఎక్సైజ్ అధికారులు స్పందించి ప్రభుత్వ నియమ నిబంధనల ప్రకారం నడపని షాపులను మూసివేయాలని కోరారు. లేనిపక్షంలో పెద్దఎత్తున ఉద్యమాలు చేపడుతామని హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు మడికొండ ప్రశాంత్ బొచ్చు ఈశ్వర్, గణేష్ పవన్ తదితరులు పాల్గొన్నారు.

సీఎస్ఈ విభాగంలో రాజేందర్‌కు డాక్టరేట్



నవతెలంగాణ-హసన్‌పర్తి

వరంగల్ కాకతీయ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ, సైన్స్,ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ (ఐటి)లో అసిస్టెంట్ ప్రొఫెసర్ గా విధులు నిర్వహిస్తున్న నాగనూరి రాజేందర్ హైదరాబాద్‌లోని ఉస్మానియా యూనివర్శిటీ నుండి పీహెచ్‌డీ డిగ్రీని పొందారు.రాజేందర్ తన పిహెచ్‌డి థీసిస్‌ను "యెన్ ఎఫెక్టివ్ అడాప్టివ్ గ్రాన్యులర్ స్టాటిస్టికల్ మెథడ్ అండ్ సెమాంటిక్ లీనియర్ ఆల్జీబ్రాయిక్ బేస్డ్ డైమెన్షియాలిటీ రిడక్షన్ మెథడ్‌ఫర్ హై డైమెన్షనల్ డేటా" అనే అంశంపై పరిశోదన చేశారు. అతను హైదరాబాద్ సిబిఐటిలోని ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ విభాగం ప్రొఫెసర్ ఎం. వేణుగోపాలచారి పర్యవేక్షణలో తన పరిశోధనను కొనసాగించారు.

ఈ సందర్భంగా కిట్స్ యాజమాన్యం కెప్టెన్ లక్ష్మికాంతారావు, నారాయణరెడ్డి, వొడితెల సతీష్ కుమార్,ప్రిన్సిపాల్ అశోక్‌రెడ్డి, రిజిస్ట్రార్ కోమల్ రెడ్డి,మురుగన్,కెమిస్ట్రీ అసోసియేట్ ప్రొఫెసర్, డాక్టర్ డి.ప్రభాకరా చారి, డాక్టర్ బి.కిరణ్‌కుమార్, అధ్యాపకులు, సిబ్బంది నాగనూరి రాజేందర్ డాక్టరేట్ పొందడం పట్ల ఆయనను అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.

పత్తి చేనులోకి దూసుకెళ్లిన ఆర్టీసీ బస్సు



నవతెలంగాణ-గోవిందరావుపేట

మండలంలోని మచ్చాపూర్ గ్రామ సమీపంలో హనుమకొండ నుండి మంగపేట వైపు వెళ్తున్న ఆర్టీసీ బస్సు శుక్రవారం ఉదయం అదుపుతప్పి పత్తి చేను లోకి దూసుకెళ్లింది. స్థానిక పస్రా పోలిస్‌స్టేషన్ ఎస్‌ఐ ఎ కమలాకర్ బస్సు ప్రమాద స్థలాన్ని పరిశీలించి ప్రయాణికులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. స్టీరింగ్ లాక్ కావడం వల్ల బస్సు అదుపుతప్పి చేనులోకి దూసుకుపోయిందని ఆర్టీసీ డ్రైవర్ తెలిపారు. బస్సులో సుమారు 50మందికి పైగా ప్రయాణికులు ఉండగా ఎవరికి గాయాలు కాలేదు. ప్రయాణికులను వారి వారి ప్రాంతాలకు ఇతర బస్సుల ద్వారా పంపించారు. బస్సు పత్తి చేలోకి వెళ్లిందన్న వార్త మండల వ్యాప్తంగా చర్చణీయాంశంగా మారింది.

నవోదయ పరీక్షలకు సిద్ధం



నవతెలంగాణ-వెంకటాపురం

స్థానిక జిల్లా పరిషత్ పాఠశాలలో నిర్వహించే జవహర్ నవోదయ విద్యాలయ పరీక్షలకు సిద్ధం చేసినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు జీవివి సత్యనారాయణ తెలిపారు. ఏర్పాట్లను పర్యవేక్షణా అధికారి రామకృష్ణతో కలిసి శుక్రవారం పరిశీలించారు. ఆదివారం నిర్వహించే ఈ ప్రవేశ పరీక్షల్లో వాజేడు, వెంకటాపురం మండలాలకు చెందిన 112మంది విద్యార్థులు హాజరవుతున్నారు. ఇందులో తెలుగు మీడియం విద్యార్థులు 45, ఇంగ్లిష్ మీడియం విద్యార్థులు 67మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నారు. పరీక్ష ఉదయం 11.30గంటల నుండి 1.30గంటల వరకు ఉంటుంది. విద్యార్థులు అందరూ ఉదయం 10 గంటల వరకు పరీక్షా కేంద్రానికి చేరుకోవాల్సి ఉంటుందని పరీక్షల నిర్వహణ అధికారి సత్యనారాయణ తెలిపారు.

మహా కుంభాభిషేకం, సరస్వతీ పుష్కరాలు ఘనంగా నిర్వహిస్తాం

- భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ



నవతెలంగాణ-మహదేవపూర్

మే15 నుండి 26 వరకు జరిగే సరస్వతీ పుష్కరాలు, ఫిబ్రవరి 7,8,9 తేదీల్లో జరిగే మహా కుంభాభిషేకం ఘనంగా నిర్వహిస్తామని జయశంకర్-భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్‌శర్మ తెలిపారు. శుక్రవారం కాళేశ్వరం ఈఓ కార్యాలయంలో దేవస్థానం, పోలిస్, రెవెన్యూ, పంచాయతీ రాజ్, ఇరిగేషన్, ఆర్అండ్‌బి, వైద్యశాఖల జిల్లా అధికారులతో సమీక్ష నిర్వహించారు. కార్యక్రమాల నిర్వహణ, ఆలయ అభివృద్ధి పనులపై దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీ కాళేశ్వర దేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహించే మహా కుంభాభిషేకానికి సుమారు 20వేల వరకు సందర్శకులు వచ్చే అవకాశం ఉందని తెలిపారు. గోపురం పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. సరస్వతీ పుష్కరాలకు వచ్చే ప్రజలకు ఇబ్బందులు కలగకుండా మరుగుదొడ్లు, లైటింగ్, దుస్తులు మార్చుకొను గదులు, స్నానాలు చేయడానికి కుళాయిలు, ఘాట్స్, రహదారుల మరమ్మతులు, వాహనాల పార్కింగ్ స్థలాల ఏర్పాట్లపై సూచనలిచ్చారు. పెండింగ్ పనులు త్వరితగతిన పూర్తిచేయాలని ఆదేశించారు. పుష్కరాల నిర్వహణకు అన్ని శాఖల అధికారులు మాస్టర్ ప్లాన్ తయారు చేయాలని సూచించారు. చేపట్టాల్సిన పనుల నివేదకల్లో మార్పులు, చేర్పులు ఉంటే ప్రతిపాదనలు పంపాలని సూచించారు. సరస్వతీ పుష్కరాలకు అన్ని ఏర్పాట్లు ఏప్రిల్ 30వ తేది వరకు పూర్తి చేయాలని ఆదేశించారు. అన్ని శాఖల అధికారులు ఇచ్చిన నివేదికలు ఆధారంగా తయారు చేసిన ప్రణాళికలపై ఆర్కిటెక్చర్ జీఎస్‌వి సూర్యనారాయణ మూర్తి వివరించారు. పుష్కరఘాట్ల వద్ద ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని సూచించారు. గోదావరి నదిలోకి వెళ్లడానికి అనువుగా తాత్కాలిక రోడ్డు నిర్మించాలని తెలిపారు. వీఐపీ ఘాట్ నుండి పుష్కర ఘాట్లను అనుసంధానం చేసేలా తాత్కాలిక రోడ్డు నిర్మించాలని, రైతులను సంప్రదించి పుష్కారాల వరకు రహదారి నిర్మాణానికి అవకాశం ఇచ్చేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. పార్కింగ్ సౌకర్యం కల్పించాలని తెలిపారు. వీఐపీ ఘాట్ వద్ద రోడ్డును సైతం విస్తరణ చేయాలని రైతులతో మాట్లాడి రెండు వైపులా వాహనాలు వెళ్లేందుకు తాత్కాలిక రోడ్డు నిర్మాణం చేపట్టాలని తెలిపారు. గోదావరి నది ప్రమాదాలు జరగకుండా ప్రమాదం హెచ్చరికల సూచిక బోర్డులతో ఇనుప ఫెన్సింగ్ ఏర్పాటు చేయాలని అన్నారు. గజ ఈతగాళ్లను సిద్ధంగా ఉంచాలని సూచించారు. ఆర్అండ్ బి నుండి గంగారం క్రాస్, కాళేశ్వరం వరకు రోడ్డును మరమ్మత్తు చేసి అందుబాటులోకి తేవాలన్నారు. పారిశుధ్య కార్యక్రమాల నిర్వహణకు చర్యలు తీసుకోవాలన్నారు. అనంతరం తాత్కాలిక బస్‌స్టాండ్ ఏర్పాటు స్థలం, విఐపి ఘాట్, ప్రధాన ఘాట్ నుండి విఐపి ఘాట్ వరకు రహదారి నిర్మాణం, మెయిన్ రోడ్డు నుండి ఘాట్ వరకు రెండు వరుసల రహదారి నిర్మాణం చేపట్టే పనులను పరిశీలించారు. అంతకు ముందు స్థానిక కాంగ్రెస్ నాయకులు కోట రాజబాబు శ్రీనివాస్ రెడ్డి, అశోక్ పలు సూచనలు సలహాలు ఇచ్చారు. ఈ సమావేశంలో కాటారం సబ్ కలెక్టర్ మయాంక్‌సింగ్, ఏఎస్పీ బోనాల కిషన్, డీపీఓ నారాయణరావు, డీఎంహెచ్ఓ మధు సూదన్, డిప్యూటీ తహసీల్దార్ కృష్ణ, దేవస్థానం పర్యవేక్షకులు బుర్రి శ్రీనివాస్‌గౌడ్, ఎంపీఓ ప్రసాద్, పీఆర్ ఈఈ వెంకటేశ్వర్లు, తదితర అధికారులు పాల్గొన్నారు.



ముగిసిన టెక్నికల్ కోర్సుల పరీక్షలు

జిల్లా విద్యాశాఖ అధికారి ఎం రాజేందర్

జిల్లా పరీక్షల నియంత్రణ అధికారి మందల రవీందర్ రెడ్డి

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

భూపాలపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో నిర్వహిస్తున్న టెక్నికల్ సర్టిఫికెట్ లోయర్ డ్రాయింగ్ కోర్సులు శుక్రవారంతో ముగిసినట్లు విద్యాశాఖ అధికారి ఏం రాజేందర్, జిల్లా పరీక్షల నియంత్రణ అధికారి మందల రవీందర్‌రెడ్డి తెలిపారు. టెక్నికల్ కోర్స్ నిర్వహిస్తున్న పరీక్షా కేంద్రాన్ని శుక్రవారం వారు పరిశీలించారు. టెక్నికల్ సర్టిఫికెట్ కోర్సు డ్రాయింగ్ లోయర్ పరీ క్షలు ఉదయం, సాయంత్రం 148 మంది దరఖాస్తు చేసుకోగా 83 మంది హాజరైనట్లు, 65మంది గైర్హాజరైనట్లు తెలిపారు. డ్రాయింగ్ హయ్యర్ విభాగంలో 58మంది దరఖాస్తు చేసుకోగా 44మంది హాజరైనట్లు 14 మంది గైర్హాజరైనట్లు తెలిపారు. పరీక్షలు ప్రశాంత వాతావరణంలో నిర్వహించినట్లు తెలిపారు. పరీక్షల నిర్వహణ మౌలిక సదుపాయాల పట్ల వారు సంతృప్తి వ్యక్తం చేశారు. ఏఎంఓ కాగితం లక్ష్మణ్, ప్లానింగ్ కోఆర్డినేటర్ దుప్పటి రాజగోపాల్, చీఫ్ సూపరింటెండెంట్ కె సరోత్తంరెడ్డి, డిపార్ట్మెంటల్ అధికారి కుసుమ కృష్ణమోహన్, సిట్టింగ్ స్క్వాడ్ డీటీ గణపురం పంతంగి భాస్కర్, సీనియర్ అసిస్టెంట్ గౌసుద్దీన్ తదితరులు



సర్వేలను అదనపు కలెక్టర్ పరిశీలన

నవతెలంగాణ-మొగుళ్ళపల్లి

మండలంలోని ముల్కలపల్లి, కొరికిషాల గ్రామంలో నిర్వహిస్తున్న రైతు భరోసా, రేషన్‌కార్డుల, ఇందిరమ్మ ఇంటి సర్వేలను శుక్రవారం అదనపు కలెక్టర్ అశోక్‌కుమార్ పరిశీలించారు. వివరాలు సేకరించే ఎన్యుమరేటర్లు సేకరిస్తున్న వివరాలు, ఫారాలు నింపే ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సర్వేను పారదర్శకంగా నిర్వహించాలని అన్నారు. సాగు భూములను గుర్తించాలని, రేషన్‌కార్డులకు నిజమైన లబ్ధిదారులు ఎంపికయ్యేలా సర్వే ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పౌర సరఫరాల అధికారి శ్రీనాథ్, తహసీల్దార్ సునీత, ఆర్ఐ సురేందర్‌రెడ్డి, జీపీ కార్యదర్శులు, తదితరులు పాల్గొన్నారు.



సర్వేకు పూర్తిగా సహకరించాలి

భూపాలపల్లి తహసీల్దార్ వి శ్రీనివాసులు

నవతెలంగాణ-భూపాలపల్లి

సర్వేకు ప్రజలు పూర్తిగా సహకరించాలని భూపాలపల్లి తహసీల్దార్ వి. శ్రీనివాసులు కోరారు. శుక్రవారం భూపాలపల్లి మండలం గొర్లవీడు గ్రామంలో జరుగుతున్న సర్వేను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... మండల వ్యాప్తంగా రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, నూతన ఆహార భద్రతా కార్డులు, ఇందిరమ్మ ఇండ్లకు లబ్ధిదారుల ఎంపిక కోసం నాలుగు ప్రతిష్ఠాత్మక పథకాల అమలుకు సర్వే ప్రారంభం అయినట్లు తెలిపారు. సర్వే నిర్వహణ ద్వారా పథకాల అమలకు లబ్ధిదారులను ఎంపిక చేస్తారని అన్నారు. ఇందుకు ప్రజల సహకారం అందించాలని సూచించారు. రైతు భరోసాకు సాగులో ఉన్న భూముల వివరాలు నమోదుకు వ్యవసాయ, రెవెన్యూ అధికారులు సంయుక్తంగా సర్వేలో పాల్గొంటున్నారని తెలిపారు. సర్వేలో ఏమైనా సమస్య వస్తుందా వస్తే కారణాలను వ్రాయాలని సూచించారు. 16 నుండి 20వ తేది వరకు సర్వే జరుగుతుందని, 21 నుండి 24వ తేది వరకు గ్రామసభలు నిర్వహించి అర్హుల జాబితాను సిద్ధం చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ రామ స్వామి, ఏఈఓ శ్రీ కన్య, రెవెన్యూ, వ్యవసాయ శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



సంఘమిత్ర ట్రస్ట్ అండగా ఉంటుంది

సంఘమిత్ర డిగ్రీ అండ్ పీజీ కళాశాల కరస్పాండెంట్,

సంఘమిత్ర ట్రస్ట్ చైర్మన్ గుర్రపు రవీందర్

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

పూర్వ విద్యార్థుల కుటుంబాలకు సంఘమిత్ర ట్రస్ట్ అండగా ఉంటుందని సంఘమిత్ర డిగ్రీ అండ్ పీజీ కళాశాల కరస్పాడెంట్, సంఘమిత్ర ట్రస్ట్ చైర్మన్ గుర్రపు రవీందర్ తెలిపారు. శుక్రవారం భూపాలపల్లి మండలంలోని కొత్తపల్లి గ్రామానికి చెందిన బొమ్మ తిరుపతమ్మ ఇటీవల అనారోగ్యంతో మరణించారు. ఆమె పిల్లలు ముగ్గురు సంఘమిత్ర డిగ్రీ అండ్ పీజీ కళాశాలలో చదువుకోగా శుక్రవారం సంఘమిత్ర ట్రస్ట్ సభ్యులు బొమ్మ తిరుపతమ్మ కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా సంఘమిత్ర ట్రస్ట్ చైర్మన్ మాట్లాడుతూ... సంఘమిత్ర కళాశాలలో చదువుకున్న పూర్వ విద్యార్థులకు ఎల్లప్పుడూ అండగా ఉంటామని, ట్రస్టు తరపున నిరుపేదలైన పూర్వ విద్యార్థులకు ఆర్థిక సహాయాన్ని అందజేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘమిత్ర కళాశాల ప్రిన్సిపల్ ఈ హరికీష్ణ, లెక్చరర్స్ ఆనంద్, టీ నరేష్, ఎస్ ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.

సీపీఐ(ఎం) రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలి

- జిల్లా కార్యదర్శి బందు సాయిలు
- జిల్లా కేంద్రంలో గోడపత్రిక ఆవిష్కరణ



నవతెలంగాణ-భూపాలపల్లి

ఈనెల 25వ తేదీ నుండి 28వ తేదీ వరకు సంగారెడ్డిలో జరిగే సీపీఐ(ఎం) రాష్ట్ర 4వ మహాసభలను విజయవంతం చేయాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి బందు సాయిలు పిలుపునిచ్చారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని శ్రామిక భవనంలో మహాసభల గోడపత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... సంగారెడ్డి జిల్లా కేంద్రంలో మహాసభలకు పార్టీ పోలీట్ బ్యూరో సభ్యులు బృందాకరత్, బివి రాఘవులు, రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం, కేంద్ర కమిటీ నాయకులు గొల్లపల్లి నాగయ్య, చెరుకుపల్లి సీతారాములు, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి, ఎస్ వీరయ్య, ముఖ్య అతిథులుగా హాజరవుతున్నారన్నారు. ఈ బహిరంగ సభకు సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు సి రాములు అధ్యక్షత వహిస్తారని అన్నారు. జిల్లా నుండి వందలాదిమంది ప్రజలు బహిరంగ సభకు హాజరవుతున్నారన్నారు. అలాగే జయశంకర్ భూపాలపల్లి జిల్లా నుండి 12 మంది ప్రతినిధులు హాజరవుతున్నట్లు తెలిపారు. మహాసభలకు ఆర్థిక సహకారాన్ని ఇచ్చి, భవిష్యత్తు పోరాటాలకు సహకరించాలని పిలుపునిచ్చారు. మహాసభలో గత మూడు సంవత్సరాలలో పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన పోరాటాలను సమీక్షించుకొని, భవిష్యతులో ప్రజల సమరశీల పోరాటాలకు రూపకల్పన చేస్తారని వివరించారు. కేంద్ర బీజేపీ సర్కారు మూడు పర్యాయాలు అధికారంలోకి వచ్చి ప్రజలకు ఒరగబెట్టిందేమీ లేదన్నారు. పోరాడి సాధించుకున్న హక్కులను కాలరాస్తుందని అన్నారు. అవాస్ యోజన పథకం కింద 10 లక్షల రూపాయలు ఇచ్చి ఇంటి స్థలం ఇచ్చి ఇల్లు నిర్మాణం చేస్తామన్న మాటలు నీటి మూటలయ్యాయన్నారు. సింగరేణి బొగ్గు బ్లాక్‌లను వేలం వేయడం, ప్రైవేటు వారికి అప్పగించే కుటిల ప్రయత్నాలు చేస్తున్నారని ఆరోపించారు. కార్మికులు పోరాడి సాధించుకున్న 49 కార్మిక చట్టాలను నాలుగు కోడ్లుగా చేసి పెట్టుబడుదారులకు అనుకూలంగా కార్మికులకు వ్యతిరేకంగా తయారుచేసి, ఉన్న హక్కులను తొలగిస్తున్నారని విమర్శించారు. గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామన్నా మోడీ సర్కారు నిరుద్యోగుల పాలిట ఉరి తాడుగా మారాడని విమర్శించారు. భూపాలపల్లి జిల్లా కేంద్రానికి రైల్వే మార్గాన్ని ఏర్పాటు చేస్తామని అనేక వాగ్దానాలు చేసి విస్మరించారని ఆరోపించారు. జిల్లా కేంద్రంలో కనీసం ఇంజనీరింగ్ కాలేజీ, బీఈడీ కాలేజీ, లా కాలేజీ లేకపోవడం అత్యంత దుర్మార్గం అన్నారు. జిల్లాలో సింగరేణి, జెన్కో పరిశ్రమలున్నప్పటికీ, వాటి ఆధారిత పరిశ్రమలైన బొగ్గు శుద్ధి కర్మాగారం, ఎరువుల కర్మాగారం, సిమెం టు కర్మాగారం ఏర్పాటు చేయడంలో పాలకులు విఫలమయ్యాయరని విమర్శించారు. అటవీ అక్కల చట్టాన్ని నిర్వీర్యం చేస్తున్నారని మండిపడ్డారు. సమాచార హక్కు చట్టాన్ని తుంగలో తొక్కుతుందని ఆవేదన వ్యక్తంచేశారు. దళితుల , గిరిజన, మహిళల మైనార్టీలపై రోజురోజుకు దాడులు దౌర్జన్యాలు పెరుగుతున్నాయని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన ఆరు వాగ్దానాలను అమ లు చేయాలని విజ్ఞప్తి చేశారు. కేంద్ర రాష్ట్ర పాలకుల నిర్లక్ష్యం వల్లనే భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని, కారల్ మార్క్స‌కాలనీ, జవహర్‌నగర్ కాలనీ, బాంబుల గడ్డ సిఆర్‌నగర్, రాజీవ్‌నగర్, శాంతి నగర్ వాసులకు ఇంటి పట్టాలు కూడా ఇవ్వలేదన్నారు. పాలకులు నిర్లక్ష్యం వీడి ఇంటి పట్టాలు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. జిల్లా కేంద్రంలోని పాత ఎర్ర చెరువులో గుడిసులు వేసుకున్న పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసి, ఇంటి పట్టాలు అందించాలని కోరారు. పలిమెల, మహముత్తారం, మలహర్ రావు, మహాదేవపూర్ మండల కేంద్రాల్లో నివసిస్తున్న ప్రజలకు కనీసం ఇంటి పట్టాలు కూడా ఇవ్వ లేదన్నారు. పోడు సాగుదారులందరికీ పట్టా లు ఇవ్వాలన్నారు. లేదంటే దశల వారి సమరశీల పోరాటాలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్ర మంలో జిల్లా నాయకులు వెలిశెట్టి రాజయ్య, గడప శేఖర్, నాయకులు, రజాక్, మేకల మహేందర్, ఓ లింగన్న శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.



మత్తు పదార్థాల నుండి విద్యార్థులను కాపాడాలి

అదనపు కలెక్టర్(రెవెన్యూ) సీహెచ్ మహేందర్ జి

నవతెలంగాణ - ములుగు

మత్తు పదార్థాల వినియోగం బారిన పడకుండా విద్యార్థులను కాపాడాలని అదనపు కలెక్టర్(రెవెన్యూ) సిహెచ్ మహేందర్ జి ఎక్సైజ్, పోలీసు అధికారులకు సూచించారు. శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో మాదక ద్రవ్యాల నిర్మూలనపై ఎక్సైజ్, పోలీస్ సహా వివిధ శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించి అదనపు కలెక్టర్ మాట్లాడారు. కళాశాలలు, వివిధ వసతి గృహాలను సందర్శించి అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయాలన్నారు. జిల్లాలో గంజాయి, డ్రగ్స్ వాడకం పూర్తిగా నిరోధించాలని సూచించారు. ఎక్కడైనా, ఎవరైనా డ్రగ్స్ వినియోగించినట్లు తేలితే వారికి డి అడిక్షన్ సెంటర్‌లో కౌన్సిలింగ్ ఇప్పించాలని అన్నారు. కళాశాల ప్రిన్సిపాల్‌లు, ప్రధానోపాధ్యాయులు విద్యార్థుల ప్రవర్తనను పరిశీలించాలని సూచించారు. ఏమైనా అనుమానాలు ఉంటే ఉన్నతాధికారులకు సమాచారం ఇవ్వాలన్నారు. అనంతరం పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సమావేశంలో డీసీఆర్బీ డీఎస్‌పి కిషోర్, ఆంటీ నార్కోటిక్ డీఎస్‌పి సైదులు, కలెక్టరేట్ కార్యాలయ సూపరింటెండెంట్ మహేష్‌బాబు, డీఈఓ పాణిని, డీఐఓ, సంబంధిత అధికారులు, తదితరులు, పాల్గొన్నారు.



గ్రామసభల ద్వారా ఎంపిక చేయాలి

- సీపీఐ(ఎం) మండల కార్యదర్శి సోమ మల్లారెడ్డి

నవతెలంగాణ-గోవిందరావుపేట

ఇందిరమ్మ లబ్దిదారులను గ్రామ సభల ద్వారా పారదర్శకంగా ఎంపిక చేయాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి సోమ మల్లారెడ్డి డిమాండ్ చేశారు. శుక్రవారం మండలంలోని పస్రా గ్రామంలో పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం కడారి నాగరాజు అధ్యక్షతన జరిగింది. ముఖ్యఅతిథిగా మల్లారెడ్డి హాజరై మాట్లాడుతూ మండలంలో ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికల ముందు ఇందిరమ్మ ఇండ్ల పేరుతో ఆర్భాటం చేస్తుందని అన్నారు. వేలాదిమంది నిరుపేదలు ఇండ్లు ఇంటి స్థలాలు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. గ్రామాల్లో ఇల్లు లేని ప్రతి ఒక్కరికి ఇల్లు కట్టించి ఇవ్వాలని, అద్దె ఇండ్లలో నివసిస్తున్న వారికి ఇంటి స్థలం కేటాయించి ఇల్లు కట్టించి ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఇందిరమ్మ కమిటీల పేరుతో అక్రమాలు జరిగే అవకాశం ఉన్నదని ఆరోపించారు. కొంతమంది దళారీలు ఇందిరమ్మ ఇండ్లు ఇప్పిస్తామని మాయమాటలు చెబుతారని, వారి మాటలను నమ్మవద్దని, ఎవరికి ఎలాంటి డబ్బులు ఇవ్వవద్దని సూచించారు. ఈ సమావేశంలో మండల కమిటీ సభ్యులు అంబాల మురళి, ముమ్మడి ఉపేంద్రచారి, తీగల ఆదిరెడ్డి, గొంది రాజేష్, కొటెం కష్టారావు, సామ చంద్రారెడ్డి, ఎస్డి అంజాద్, గుండు రామస్వామి, గుండు లేనిన్, మంచాల కవిత, కందుల రాజేశ్వరి, కన్నోజు సదానందం, మహేందర్, తదితరులు పాల్గొన్నారు.

విదేశీ విద్యా పథకాన్ని నిర్వీర్యం చేస్తున్న ప్రభుత్వం

- జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మెన్ గోవిందనాయక్

నవతెలంగాణ-గోవిందరావుపేట

జ్యోతిబాపులే వెనుకబడిన వర్గాల యువత విదేశీ విద్య పథకం(ఓవర్సీస్ ఎడ్యుకేషన్) ను కాంగ్రెస్ ప్రభుత్వం నిర్వీర్యం చేస్తుందని జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ పోరిక గోవిందనాయక్ అన్నారు. శుక్రవారం మండలంలోని చల్వాయి గ్రామంలో బీఆర్ఎస్ కార్యకర్తల సమావేశం మండల అధ్యక్షుడు లాకావత్ నరసింహనాయక్ అధ్యక్షతన జరిగింది. ముఖ్య అతిథిగా గోవిందు నాయక్ హాజరై మాట్లాడారు. విదేశీ విద్యారంగంలో పెండింగ్ ఉన్న రూ.40 వేల కోట్లు చెల్లించాలని, వెనుక బడిన వర్గాల జ్యోతిబాపూలే ఓవర్సీస్ పథకానికి సంబంధిత పెండింగ్ బకాయిలు చెల్లించాలని డిమాండ్ చేశారు. 2016లో వెనుకబడిన వర్గాల విద్యార్థులు విదేశాలలో మాస్టర్స్, పీజీ పీహెచ్డీల ఉన్నత చదువులకు మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ మహాత్మ జ్యోతిబా ఓవర్సీస్ పథకాన్ని ప్రారంభించారని అన్నారు. ఈ పథకం ద్వారా అమెరికా,బ్రిటన్, ఆస్ట్రేలియా,జర్మనీ,ఐర్లాండ్, ఫ్రాన్స్, రష్యా, సింగపూర్, ఇతర దేశాలలో చదువుకునే విద్యార్థులకు రూ.20 లక్షలు(రెండు విడతల్లో) ఉపకార వేతనం అందించేల ప్రవేశపెట్టిందన్నారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం స్పందించి తక్షణ చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సమావేశంలో చల్వాయి గ్రామ అధ్యక్షులు నాం పూర్ణచందర్, మాజీ సర్పంచ్ ఈసం సమ్మయ్య, రెండ్ల శ్రీను, బొల్లం ప్రసాద్, సత్తు భద్రయ్య, కనుకుంట్ల జ్యోతి, పూసల మంజుల, బొడిగే రఘు, తాటిపెల్లి రాజు, సత్తు వినోద, రాజు, శ్రీను, కనుకయ్య, తదితరులు పాల్గొన్నారు.





తెలంగాణ మెడికల్, హెల్త్ ఫోరమ్ ములుగు జిల్లా ఎన్నిక

- అధ్యక్షులుగా వి ఉదయ్‌కుమార్‌రెడ్డి, కార్యదర్శిగా సీహెచ్ భాస్కర్

నవతెలంగాణ - ములుగుల

టీఎన్జీవోస్ యూనియన్ ములుగు జిల్లా అధ్యక్షులు పోలురాజు ఆధ్వర్యంలో శుక్రవారం ములుగు టిఎన్జీవోస్ భవన్‌లో తెలంగాణ మెడికల్, హెల్త్ ఫోరం ఎన్నికలు నిర్వహించారు. ఎన్నికల అధికారిగా మేడి చైతన్య జిల్లా కార్యదర్శి వ్యవహరించారు. ఫోరమ్ అధ్యక్షులుగా వి ఉదయ్‌కుమార్‌రెడ్డి, కార్యదర్శిగా సీహెచ్ భాస్కర్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. కోశాధికారిగా వి సదానందం, అసోసియేట్ ప్రెసిడెంట్‌గా పి భూపాల్‌రెడ్డి, వైస్ ప్రెసిడెంట్స్‌గా జె దేవేందర్, ఎస్ భాస్కర్, షమా పర్వీన్, జాయింట్ సెక్రెటరీలుగా డి రవి, బి వెంకన్న, జి పద్మావతి, ఆర్గనైజింగ్ సెక్రటరీగా బి హరిహరనాథ్, స్పోర్ట్స్ సెక్రటరీగా పి నర్సింగరావు, కల్చరల్ సెక్రటరీగా ఎం రాజయ్య, ఆఫీస్ సెక్రటరీగా కే మహేష్, ఈసీ మెంబర్స్‌గా ఎన్ శ్రీకర్, బి రంజిత్, ఎస్ శ్యాంసుందర్, ఏం రవళి, ఐ అశోక్‌కుమార్ ఎన్నికయ్యారు. జిల్లా అధ్యక్షులు పోలురాజు సభ్యులందరికీ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఫోరమ్ సభ్యులతో కలిసి ఆయన మాట్లాడుతూ ఫోరమ్ సమస్యలన్నీ తమ దృష్టికి తీసుకురావాలని, కేంద్ర కమిటీ సహకారంతో పరిష్కారమయ్యేలా సహకరిస్తానని తెలిపారు.

సర్వీస్ నిబంధనలు ఒకటే ఉండాలి

- తెలంగాణ విద్యుత్ ఆర్టిజన్ కన్వర్షన్ జేఏసీ కన్వీనర్ ఎం కోటి



నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

సంస్థలో ఒకటే సర్వీస్ నిబంధనలు ఉండాలని తెలంగాణ విద్యుత్ ఆర్టిజన్ కన్వర్షన్ జేఏసీ కన్వీనర్ మోత్కూరి కోటి అన్నారు. జేఏసీ ఆధ్వర్యంలో జనవరి 20 నుంచి 24 వరకు ఐదు రోజుల పాటు విద్యుత్ ఆర్టిజన్ కార్మికుల రిలే నిరాహార దీక్షలు చేపడుతున్నట్లు శుక్రవారం ఎన్పీడీసీఎల్ సర్కిల్ సూపరింటెండెంట్ ఇంజి నీర్ మల్చూర్‌కు చైర్మన్ తిప్పారపు రాజు, కన్వీనర్ మోత్కూరి కోటి ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా కోటి మాట్లాడుతూ... 19666మంది విద్యుత్ ఆర్టిజన్ కార్మికులను చదువుకు తగ్గట్టు ఐటిఐ చేసిన వారిని జేఎల్ఎంగా, డిగ్రీ చదివిన వారిని జూనియర్ అసిస్టెంట్‌గా పదోతరగతి చదివిన వారికి ఆఫీస్ సబార్డినేట్స్‌గా కన్వర్షన్ చేయాలని డిమాండ్ చేశారు. విద్యుత్ శాఖలో కాంట్రాక్ట్ కార్మికులను పర్మినెంట్ చేసుకోవచ్చని హైకోర్టు ఉత్తర్వులు ఉన్నాయని, గత ప్రభుత్వం విద్యుత్ శాఖలో 23వేల ఆర్టిజన్ కార్మికులను పర్మినెంట్ చేస్తానని చెప్పి మోసం చేసిందన్నారు. హైకోర్టు ఉత్తర్వుల ప్రకారం ఆర్టిజన్ కార్మికులను కాంగ్రెస్ ప్రభుత్వం కన్వర్షన్ చేయాలని కోరారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా సర్కిల్ ఆఫీస్ వద్ద చేపట్టే రిలే నిరాహార దీక్షలను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కో-కన్వీనర్ కోసరి భాస్కర్, శ్రీనివాస్,మధుకర్ రెడ్డి,ధనలక్ష్మి, మానస, రామారావు, పైడయ్య ,ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.



మినీమేడారం జాతరకు పటిష్ట భద్రత

- జిల్లా ఎస్పీ శబరీష్

నవతెలంగాణ -తాడ్వాయి

వచ్చే నెల ఫిబ్రవరి12 నుంచి 15 వరకు జరగనున్న మినీమేడారం జాతరకు పటిష్ట భద్రత ఏర్పాట్లు చేస్తున్నట్టు ములుగు జిల్లా ఎస్పీ శబరీష్ అన్నారు. శుక్రవారం భద్రత ఏర్పాట్లపై మేడారంలో గద్దెల ప్రాంగణం, ఆర్టీసీ బస్టాండ్, చిలక లగుట్ట, జంపన్న వాగు, రెడ్డిగూడెం, ఇంగ్లీష్ మీడియం, కొంగల మడుగు, కన్నెపెల్లి స్తూపం పరిసరాలను పోలిస్ అధికారులు సిబ్బందితో కలిసి పర్యవేక్షిం చారు. మినీ మేడారం జాతరకు వచ్చు ప్రజల రద్దీని క్రమబద్ధంగా నిర్వహిం చడానికి రోడ్ల సౌకర్యం, చెక్ పోస్టుల ఏర్పాటు, భారీకేడ్స్ ఏర్పాటు, విఐపి వీవీఐ పీల భద్రత నిర్వహణ, రోప్ పార్టీ నిర్వహణ, మీడియా ప్రతినిధుల వెసులు బాట్లు, పరిమితులు, ఇతర బందోబస్తు అంశాలపై చర్చించారు. మినీ మేడా రం జాతరకు భారీ బందోబస్తు ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. ఎలాంటి అవాంఛ నీయ సంఘటనలు జరగకుండా తగు జాగ్రత్తలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ ఎన్ రవీందర్, పస్రా సిఐ గద్ద రవిందర్, స్థానిక ఎస్సై శ్రీకాంత్ రెడ్డి, సివిల్ పోలీసులు తదితరులు పాల్గొన్నారు.

ఎక్సైజ్, పోలీసుల సంయుక్త దాడులు

- 1200 లీటర్ల పులియబెట్టిన పానకం ధ్వంసం
- 20 లీటర్ల నాటు సారాయి స్వాధీనం నలుగురిపై కేసు
- ములుగు ఎక్సైజ్ సీఐ సుధీర్‌కుమార్

నవతెలంగాణ - ములుగు

ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ డైరెక్టర్ కమలహాసన్ రెడ్డి ఆదేశాల మేరకు నాటుసారా నిర్మూలన స్పెషల్ డ్రైవ్‌లో భాగంగా శుక్రవారం వెంకటాపూర్ పోలీస్, భూపాలపల్లి డిస్ట్రిక్ట్ టాస్క్‌ఫోర్స్, ములుగు ఎక్సైజ్ సంయుక్తంగా వెంకటాపూర్ మండలంలోని మల్లయ్యపల్లి, నల్లగుంట గ్రామంలో నాటుసారా తయారీ కేంద్రంపై దాడులు నిర్వహించారు. 1200 లీటర్ల పులియబెట్టిన పానకం ధ్వంసం చేసి, 20 లీటర్ల నాటు సారాయిని స్వాధీనం చేసుకొని నలుగురిపై కేసు నమోదు చేసినట్లు ములుగు ఎక్సైజ్ సిఐ సుధీర్ కుమార్ తెలిపారు. ఎవరైనా నాటు సారా తయారుచేసినా, అమ్మినా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. టాస్క్ ఫోర్స్ సీఐ రాజసమయ్య, ములుగు ఎక్సైజ్ ఎస్సై పి లింగయ్య, వెంకటాపూర్ ఎస్సై జక్కుల సతీష్ సతీష్, ఎక్సైజ్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు

- జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్



నవతెలంగాణ-జనగామ

అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందేలా కషి చేయాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్‌బాషా షేక్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం, జనగామ మున్సిపాలిటీ పరిధిలోని కుర్మవాడ, బాలాజీ నగర్‌లలో చిల్పూర్ మండలంలో జరుగుతోన్న సర్వే తీరును, వ్యవసాయ యోగ్యం కాని భూములను లిజిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఇంటింటికీ వెళ్లి సిబ్బంది నిర్వహిస్తోన్న సర్వే సరళిని పరిశీలిస్తూ, సంబంధిత వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. అలాగే ఇంటిసభ్యులతో మాట్లాడారు. అర్హులైన వారికి లబ్ధి చేకూర్చేందుకు వీలుగా నిర్వహిస్తోన్న ఈ సర్వే ప్రక్రియలో ఎలాంటి తప్పులు దొర్లకుండా నిర్లక్ష్యానికి తావివ్వకుండా కుటుంబాల సమగ్ర వివరాలను సేకరించి, ఫార్మ్‌లో క్రమ పద్ధతిలో నమోదు చేయాలని సిబ్బందికి సూచించారు. పంట పెట్టుబడి సాయం కింద అందించే రైతుభరోసాకు సంబంధించి సాగుకు యోగ్యమైన భూములను మాత్రమే పరిగణనలోకి తీసుకోవాలని, నాలా కన్వర్షన్, గుట్టలు, రాళ్ళు, రప్పలతో సేద్యానికి అనుకూలంగా లేని భూములను నిశితంగా గుర్తించాలని, ఎక్కడాకూడా అవకతవకలకు పాల్పడొద్దని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ పర్యవేక్షణలో కలెక్టర్‌వెంట ఆర్డీఓ వెంకన్న, ఆయా మండలాల ప్రత్యేక అధికారులు స్వరూప, మాధవీ లత, ఎంపిడిఓలు విజయ శ్రీ, శంకర్ నాయక్, తహసీల్దార్‌లు వెంకటేశ్వర్లు, సరస్వతి, ఆర్ఐలు, ఏఈఓలు,ఎంపీఓలు, ఎంఏఓలు, పోలీసు అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

లక్ష్మక్కపల్లిలో సర్వేను తనిఖీచేసిన జిల్లా ప్రత్యేక అధికారి

నవతెలంగాణ-కొడకండ్ల



రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 6 గ్యారంటీల్లో భాగంగా గ్రామాలలో కొత్త రేషన్ కార్డుల మంజూరి ఇందిరమ్మ ఇల్లు రైతుభరోసాలాంటి కార్యక్రమాలపై అధికారులు ఇంటింటా ఫీల్డ్ నిర్వహిస్తుండగా మండలంలోని లక్ష్మక్క పెల్లి గ్రామంలో శుక్రవారం జిల్లా స్పెషల్ ఆఫీసర్ వినయ్ కష్ణారెడ్డి తో పటు జిల్లా అడిషనల్ కలెక్టర్ రోహిత్‌సింగ్ ఆకస్మిక తనిఖీ నిర్వహించి వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఫీల్డ్‌విజిట్ చేసే అధికారులు ప్రభుత్వ గైడెన్స్ ప్రకారం లబ్ధిదారులను ఎంపిక చేయాలని సూచించారు. లబ్ధిదారులు ఎంపిక విషయంలో అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించి అనరులను ఎంపిక చేస్తే అధికారులపై శాఖాపరమైన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ చంద్రమోహన్ మండల స్పెషల్ ఆఫీసర్ రవీందర్ ఎంపీడీవో నాగ శేషాద్రి సూరి తదితరులు పాల్గొన్నారు.

లబ్ధిదారుల ఎంపిక నిరంతర ప్రక్రియ : కలెక్టర్



నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్

ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా సర్వేను నిర్వహించాలని, నిరుపేదలకు ప్రభుత్వ సంక్షేమ పథకం అందించే ప్రక్రియ నిరంతరం సాగుతుందని జనగామ కలెక్టర్ రిజ్వాన్‌బాషా షేక్ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశానుసారం నాలుగు సంక్షేమ పథకాలైన రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త ఆహార భద్రత కార్డులు (రేషన్ కార్డులు), ఇందిరమ్మ ఇళ్లు) సర్వే ప్రక్రియను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా ఇంటింటికీ వెళ్లి సర్వే తీరును పరిశీలిస్తూ, ఇంట్లో సభ్యులతో మాట్లాడారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ మొదటి విడతలో నిరుపేదలకు ప్రాధాన్యత ఉంటుందని అన్నారు. అర్హులు ఆందోళన చెందవద్దన్నారు. ఈనెల 26న రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసే 4 సంక్షేమ పథకాలు అర్హులైన నిరుపేదలకు అందేలా క్షేత్రస్థాయిలో అన్ని శాఖల అధికారులు పని చేస్తున్నారని అన్నారు. ఈసర్వే ప్రక్రియ ఈనెల20 వరకు కొనసాగుతుందని, కుటుంబాల సమగ్ర వివరాలను తెలుసుకొని, ఆయా పత్రాలను పరిశీలించి, అయోమయానికి గురికాకుండా తప్పులకు ఆస్కారం ఇవ్వకుండా పారదర్శకంగా, అత్యంత జాగ్రత్తగా నిర్దేశిత గడువులోగా పూర్తిచేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

ప్రజారోగ్య సంరక్షణే ప్రభుత్వ లక్ష్యం

నిరుపేదలకు మెరుగైన వైద్యం అందించాలనే సదుద్దేశ్యం, ప్రజా ఆరోగ్య సంరక్షణ ప్రభుత్వ లక్ష్యమని జిల్లా కలెక్టర్ రిజ్వానా భాషా షేక్ అన్నారు. డివిజన్ కేంద్రంలోని సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని కలెక్టర్ ఆకస్మిక తనిఖీ చేశారు. ఆరోగ్య కేంద్రంలోని ఓపీవార్డు, ఐపీవార్డు, ఏఎన్సీ క్లినిక్‌ను సందర్శించి, ఆరోగ్య కేంద్రంలో రోగులకు అందిస్తున్న వైద్య సదుపాయాలు, రోగులనుంచి అడిగి తెలు సుకున్నారు. అలాగే వైద్యులు, నర్సులు, సిబ్బంది హాజరును పట్టికను పరిశీలించారు. అలాగే రోగులతో మాట్లాడి వారిఆరోగ్యం గురించి ఆరా తీశారు. రోగులకు అందుతున్న సేవలకు వారిచ్చిన సమాధానంతో వైద్యుల తీరుపై సంతృప్తి వ్యక్తం చేశారు. 24 గంటలు రోగులకు, వైద్యులు అందుబాటులో ఉండాలని, మెరుగైన వైద్యం అందించాలని సిబ్బందికి సూచించారు. ఈకార్యక్రమాల్లో డిపిఓ స్వరూపరాణి, ఆర్డీఓ డీఎస్.వెంకన్న, తహసీల్దార్ వెంకటేశ్వర్లు, ఎంపీడీఓ విజయశ్రీ, పంచాయితీ కార్యదర్శి లింగయ్య, సూపరిండెంట్ డాక్టర్ సంధ్యారాణి, గైనకాలజిస్ట్ డాక్టర్ సునీత, డాక్టర్ జనార్ధన్, డాక్టర్ ప్రదీప్, డాక్టర్‌సౌఖ్య, డాక్టర్‌రవి, , లాబ్ సిబ్బంది సుజన, ఇతర సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

22న డ్రగ్స్‌పై అవగాహన సదస్సు

- పోస్టర్‌ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే యశస్విని రెడ్డి

నవతెలంగాణ-పాలకుర్తి



డ్రగ్స్ రహిత సమాజాన్ని నిర్మించేందుకు యువత నడుం బిగించాలని ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి హనుమాండ్ల ఝాన్సీరెడ్డిలు యువతకు పిలుపునిచ్చారు. యూత్‌కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఈనెల 22న డ్రగ్స్‌పై విద్యార్థులు, యువతకు, ప్రజలకు అవగాహన కల్పించేందుకు శుక్రవారం మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో వాల్‌పోస్టర్‌ను ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి ఝాన్సీ రెడ్డి లు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, ఇన్చార్జి ఝాన్సీ రెడ్డిలు మాట్లాడుతూ డ్రగ్స్ నివారణ పై ప్రజలకు అవగాహన కల్పించేందుకు నియోజకవర్గస్థాయి సదస్సును ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. సదస్సులో ప్రజలందరినీ, విద్యార్థిని, విద్యార్థులను, యువతను భాగస్వాములు చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ, పాలకుర్తి, పెద్దవంగర మండల కాంగ్రెస్ అధ్యక్షులు గిరగాని కుమారస్వామిగౌడ్, ముద్దసానిసురేష్,యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షులు ధారావత్ రాజేష్‌నాయక్, మండల అధ్యక్షులు హరీష్‌గౌడ్, నాయకులు ఎడవెల్లి సోంమల్లయ్య, నలమాస రమేష్ గౌడ్, భూక్య శ్రీనివాస్‌లు పాల్గొన్నారు.

సంక్రాంతి పండుగకు వచ్చిన అల్లుడు అదృశ్యం

నవతెలంగాణ-పాలకుర్తి



సంక్రాంతి పండుగకు అత్తవారింటికి వచ్చిన యువకుడు అదృశ్యమైన సంఘటన మండలంలోని బమ్మెరలో చోటుచేసుకుంది. శుక్రవారం పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం హైదరాబాదులోని కొత్తపేటకు చెందిన నాలుకల రవికుమార్ బమ్మెరకు చెందిన జయంతిని 2024 డిసెంబర్ 26న వివాహం చేసుకున్నాడని తెలిపారు. సంక్రాంతి పండుగ సందర్భంగా బమ్మెరకు అత్తవారింటికి వచ్చాడని తెలిపారు. ఈనెల 15న జరిగిన బమ్మెరశివారులో గల ఆలేటి ఎల్లవ్వ జాతరకు భార్య జయంతిని తీసుకుని వెళ్లాడని వివరించారు. ఇంటికి వెళ్లిన రవికుమార్ తోటి స్నేహితులు ఫోన్ చేస్తున్నారని వారితో మాట్లాడి వస్తానని అదే రోజు సాయంత్రం 6:30 గంటలకు భార్యకు సమాచారమిచ్చి ఇంటి నుండి వెళ్లిపోయాడని అన్నారు. రెండు రోజులుగా రవికుమార్ ఆచూకీ లభించకపోవడంతో ఫోన్ పనిచేయడం లేదని వివరించారు. రవికుమార్ కనిపించకపోవడంతో రవికుమార్ భార్య జయంతి పోలీసులకు ఫిర్యాదు చేసిందని వివరించారు. సమీప బంధువులకు రవికుమార్ గురించివివరాలు సేకరించినా ఆచూకీ తెలియలేదని జయంతి తెలిపారన్నారు. జయంతి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై దూలం పవన్ కుమార్ తెలిపారు.

బెల్ట్‌షాపుల ద్వారా ఏరులై పారుతున్న మద్యం

- మామూళ్ల మత్తులో ఆబ్కారిశాఖ
- సీపీఐ(ఎం) గ్రామ కార్యదర్శి వడ్లకొండ సుధాకర్

నవతెలంగాణ-జఫర్‌గడ్

గ్రామంలో గల్లీకో బెల్ట్ షాప్ పుట్టగొడుగుల్లా పుట్టుకొచ్చి మద్యం ఏరులై పారుతున్న ఎక్సైజ్ శాఖ మామూళ్ల మత్తులో మునిగి చూసి చూడనట్టు వ్యవహరించడం సరికాదని సీపీఐ(ఎం) మండలకమిటీసభ్యులు, గ్రామ కార్యదర్శి వడ్లకొండ సుధాకర్ అన్నారు. శుక్రవారంసాయంత్రం తమ్మడపల్లి (జి) గ్రామంలో పార్టీ కార్యకర్తల సమావేశం నక్క యాకయ్య అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా సుధాకర్ మాట్లాడుతూ బెల్ట్ షాపుల ద్వారా మద్యం ను అధిక ధరలకు విక్రయిస్తున్న ప్రజలను దోచుకుంటున్న అబ్కారి శాఖ మామూళ్ల మత్తులో ఉండి పట్టించుకోవడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. దీంతో పేద మధ్యతరగతి ప్రజలు ఆర్థికంగా ఆరోగ్యపరంగా తీవ్రంగా నష్టపోతున్నారన్నారు. ఈ బెల్ట్ షాపుల వల్ల యువకులు కార్మికులు కష్టజీవులు రైతులు మధ్యతరగతి ప్రజలు మద్యానికి బానిసలుగా మారి విచక్షణకోల్పోయి చిన్న చిన్న విషయాలకే పోలీస్ స్టేషన్ కోర్టుల చుట్టూ తిరుగుతున్నారన్నారు.

మద్యం బాబులు ఆర్థికంగా నష్టపోతున్నారన్నారు. యువత తాగుడుకు అలవాటుపడి చెడుమార్గంలో పయనిస్తుందన్నారు బెల్టుషాపులను అరికట్టాల్సిన అధికారులే ఎలాంటి చర్యలు చేపట్టకుండా నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. ఇప్పటికైనా రెవెన్యూ పోలీస్ ఎక్సైజ్ శాఖ అధికారులు సమన్వయంతో గ్రామంలో విస్తతంగాతనిఖీలు నిర్వహించి బెల్ట్ షాపులను అరికట్టాలని లేనిపక్షంలో పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున మహిళలను కార్మికులను పేదప్రజలను సమీకరించి పోరాటాలు నిర్వ హిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) నాయకులు కన్నబోయిన నాగయ్య, ఉప్పునూతుల సోమయ్య, చిలుకాని నర్సింహులు తదితరులు పాల్గొన్నారు.

మండల సమగ్రాభివృద్ధిపై దృష్టి సారించాలి

- 23న తహశీల్దార్ కార్యాలయం ఎదుట నిరసన

నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్



చిల్పూర్ మండల సమగ్రాభివృద్ధిపై దష్టి సారించాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి సాదం రమేష్ అన్నారు. ఈనెల 23న తహశీల్దార్ కార్యాలయం ఎదుట ప్రజా సమస్యల పరిష్కారానికి నిర్వహించబోయే నిరసన కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. మండలంలోని రాజవరం గ్రామంలో పార్టీ ఆధ్వర్యంలో కరపత్రాలు విడుదల చేశారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ అర్హులైన పేదలందరికీ ఇండ్లు, ఇండ్ల స్థలాలు, రేషన్ కార్డులు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. మండలంలోని ప్రభుత్వ కార్యాలయాలకు స్వంతభవనాలు నిర్మించాలని అన్నారు. మండలం చుట్టూతా రిజర్వాయర్లు ఉన్నప్పటికీ రైతుల పంట భూములకుమాత్రం సాగునీరు అందడంలేదని, మల్లన్నగండి ఎడమ కాలువతో సాగునీరు అందించాలని అన్నారు. మండల పరిధిలోని అన్యాక్రాంతమవుతున్న ప్రభుత్వభూములకు హద్దులుఏర్పాటు చేసి, కాపాడాలని అన్నారు. ఈకార్యక్రమంలో కన్నెబోయిన రవి, తీగల రమేష్, యాదగిరి, రాజు, అజీమ్, కొమురయ్య కాల్వ సంపత్, తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్

మండలంలోని ఛాగల్‌కు చెందిన మారేడుపాక వేణు మరణించగా శుక్రవారం జిల్లా కబడ్డీ అసోసియేషన్ చైర్మన్ పోగుల సారంగపాణి బాధిత కుటుంబాన్ని పరామర్శించి ఆర్థికసాయం అందించారు. ఈ కార్యక్రమంలో చేపూ రి కుమార్, సుభాష్, చేపూరి ప్రభాకర్,ఐలపాక శ్రీనివాస్, మాదిరెడ్డి రాఘవరెడ్డి, సత్తు రవి, పొన్న రాజేష్, మారేడుపాక రమేష్, భాస్కుల సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.

విగ్రహ నిర్మాణానికి విరాళం

నవతెలంగాణ-లింగాలఘణపురం

మండలం కేంద్రంలో బీఆర్.అంబేద్కర్ విగ్రహ నిర్మాణానికి జనగామ జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు పోరెడ్డి మల్లారెడ్డి శుక్రవారం రూ.10వేలు విరాళాన్ని కమిటీసభ్యులకు అందజేశారు. ఈకార్యక్రమంలో బూడిద సదానందంగౌడ్, కీసరదిలీప్‌రెడ్డి, ఎండి.అబ్బాస్, బిట్ల బాబు, బీమా రాజు , చొక్కా రెడ్డి, మబ్బు రమేష్, వేమల్ల సందీప్ రెడ్డి ,కొల్లూరి మల్లయ్య పాల్గొన్నారు .

గ్రామీణ క్రీడాకారులు అంతర్జాతీయ స్థాయికి ఎదగాలి

- నాలుగవ బెటాలియన్ పీటీసీ సీఐ కాశీరాం
- నియోజకవర్గ స్థాయి కబడ్డీ పోటీల్లో విజేతగా చెన్నూర్

నవతెలంగాణ-పాలకుర్తి



గ్రామీణ క్రీడాకారులు క్రీడల్లో ప్రతిభను కనబరిచి అం చెలంచలుగా జాతీయ, అంతర్జాతీయ స్థాయికి ఎదగాలని నాలుగవ బెటాలియన్ పిటిసి సిఐ కాశీరాం క్రీడాకారులకు సూచించారు. మండలంలోని నారబోయిన గూడెం శివారు నలిగాని తండాలో సేవాలాల్ సేన ఆధ్వర్యంలో నిర్వహించిన కబడ్డీ పోటీల ముగింపు కార్యక్రమానికి టిడిఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు విజయ్‌నాయక్‌తో కలిసి కాశీరాం హాజరయ్యారు. సేవా లాల్ సేన జిల్లా అధికార ప్రతినిధి కునుసోతు ప్రవీణ్‌నాయక్ అధ్యక్షతన జరిగిన కబడ్డీ క్రీడల ముగింపు కార్యక్రమంలో కబడ్డీ విజేతలకు నగదు తో పాటు బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా సిఐ కాశీరాం మాట్లాడుతూ పాలకుర్తి నియోజకవర్గంలోని క్రీడాకారులు క్రీడాస్ఫూర్తితో జాతీయ, అంతర్జాతీయ స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో సేవాలాల్ సేన నాయకులు బానోతు శ్యామ్, సతీష్‌హుస్సేన్, శ్రీధర్,ప్రవీణ్, మంగ్యా, యాకన్న, సంజు, మజీద్ తదితరులు పాల్గొన్నారు.

పీహెచ్‌సీని ఆకస్మిక తనిఖీచేసిన డీఎంహెచ్‌ఓ

నవతెలంగాణ-లింగాలఘణపురం



మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంను జనగామ డిఎంహెచ్‌ఓ మల్లికార్జున్ శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈసందర్భంగా ఆరోగ్య కేంద్రంలోని సిబ్బంది హజరు రికార్డు, ఓపిరికార్డు,ల్యాబ్‌పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో వైద్య సిబ్బంది అందుబాటులో ఉండి వ్యాధులు పట్ల ప్రజలను అప్రమత్తం చేయాలన్నారు. వీరి వేంట డాక్టర్ రవితేజ, ఏఎన్ఎం , వైద్య సిబ్బంది తదితరులు ఉన్నారు.

ఆర్యవైశ్య సంఘం మండల అధ్యక్షునిగా ప్రసాద్

నవతెలంగాణ-పాలకుర్తి



ఆర్యవైశ్య సంఘం మండల అధ్యక్షునిగా పాలకుర్తికి చెందిన చారకొండ ప్రసాద్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. శుక్రవారం జిల్లా ఆర్యవైశ్య మహాసభ కార్యాలయంలో ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ గంగిశెట్టి ప్రమోద్ కుమార్ శుక్రవారం మండల అధ్యక్షుడుగా ప్రసాద్ కు నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ప్రసాద్ మాట్లాడుతూ ఆర్యవైశ్యుల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని మండల అధ్యక్షుడు నియమించేందుకు సహకరించిన ఆర్యవైశ్య మహాసభ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో రీజియన్ చైర్మన్ పడకంటి రవీందర్, జిల్లా యూత్ అధ్యక్షుడు గజ్జి సంతోష్ కుమార్, జిల్లా కార్యదర్శులు బోనగిరి కష్ణమూర్తి, నంగునూరి రవీందర్, చిదర జగదీశ్, ప్రధాన కార్యదర్శి నాగమళ్ళ సోమేశ్వర్, కోశాధికారి దొడ్డ వెంకటేశ్వర్లు, జిల్లా, మండల నాయకులు అల్లాడి వెంకటేశ్వర్లు, బోనగిరి విద్య సాగర్, తమ్మి రాంబాబు, వనమాల శ్రీనివాస్ తదితరులు ప్రసాద్ ను అభినందించి కతజ్ఞతలు తెలిపారు.

వెంకట్రాంరెడ్డికి మాజీ జెడ్పీటీసీ నివాళి

నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్



మండలంలోని తాటికొండకు చెందిన వేణుముద్దల వెంకట్రాంరెడ్డి మరణించగా శుక్రవారం జడ్పీ స్టాండింగ్ కమిటీ మాజీ చైర్మన్ మారపాక రవి, గ్రామస్తులతో కలిసి మృతదేహంపై పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో వేణుముద్దల యాదవ రెడ్డి, సత్యనారాయణ రెడ్డి, అడ్వకేట్ మల్లారెడ్డి, రమేష్‌రెడ్డి, విశ్రాంత ఉద్యోగి సంజీవరెడ్డి, మాజీ ఉపసర్పంచ్ మారపాక రాములు, నాయకులు మారపాక వెంకటయ్య, శ్రీనివాస్, శ్రీధర్, కిషన్ కుమార్, శ్రీనివాస్, ప్రభాకర్, మారపాక నాగరాజు, రాజారపు స్వామి,యాదయ్య పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు ఎర్రబెల్లి పరామర్శ

నవతెలంగాణ-కొడకండ్ల



మండలంలోని నర్సింగాపురం గ్రామానికి చెందిన దండంపల్లి స్వరూప , దండంపెల్లి అంజయ్య అనారోగ్యానికి గురై మృతి చెందగా శుక్రవారం వారి భౌతిక గాయాలపై పూలమాలవేసి నివాళులర్పించి ఆ కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాధిత కుటుంబాలకు టిఆర్ఎస్ పార్టీ ఎప్పటికీ అండదండగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు రామోజీ తోపాటు మండల ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

గ్రామాల సరిహద్దులు ఏర్పాటు చేయాలి

నవతెలంగాణ-ఆత్మకూరు

మండలంలోని కటాక్షపూర్ గ్రామం ఇదే గ్రామాన్ని ఆనుకొని ఉన్న ములుగు జిల్లా, మల్లంపల్లి మండలంలోని మహమ్మద్‌గౌస్‌పల్లి గ్రామ పంచాయతీ ల సరిహద్దులు నిర్ణయించి హద్దులు ఏర్పాటు చేయాలని కటాక్షపూర్ గ్రామస్తులు శుక్రవారం స్థానిక ఎంపీడీవో శ్రీనివాస్‌రెడ్డికి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా కటాక్షపూర్ గ్రామస్తులు మాట్లాడుతూ మాగ్రామానికి చెందిన దళిత సామాజిక వర్గం వారు మృతి చెందిన వారి అంత్యక్రియలు నిర్వహించే క్రమంలో సరిహద్దు గ్రామమైన మహమ్మద్ గౌస్ పల్లి దళిత సామాజిక వర్గానికి చెందిన వారు ఇది మా గ్రామానికి చెందిన స్మశాన స్థలం అని తరచు వివాదాలు చేస్తు తమకు ఇబ్బందులు గురి చేస్తున్నారన్నారు. ఇందుకు కారణం కటాక్షపూర్, మహ్మద్ గౌస్ పల్లి గ్రామ పంచాయతీ ల మధ్య సరిహద్దులు స్పష్టత లేకపోవడంతో తరచూ వివాదాలు జరుగుతున్నాయి, కావున రెండు గ్రామ పంచాయతీల సరిహద్దులు కేటాయించి తమకు న్యాయం చేయాలని ఎంపీడీవో శ్రీనివాస్ రెడ్డి, ఆత్మకూర్ పోలీస్‌ఇన్స్పెక్టర్, కటాక్షపూర్ గ్రామపంచాయతీ లకు వినతిపత్రాలు సమర్పించారు. ఈ కార్యక్రమంలో ఎం.రవి, ఎం.నాగరాజు, శ్రీను, మల్లేశం, సాంబయ్య, రాజన్న, అజయ్, రవి తదితరులు పాల్గొన్నారు.

భారత రాజ్యాంగం రద్దుకు కుట్రలు చేస్తున్న బీజేపీ

- బీజేపీ, బీఆర్ఎస్‌లది జైలు బెయిలు బంధం
- స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ జెండా ఎగరేయాలి
- ఎంపీ కడియం కావ్య, ఎమ్మెల్యే కడియం శ్రీహరి



నవతెలంగాణ-స్టేషన్ ఘనపూర్

సామాజిక న్యాయాన్ని సమాధి చేసి, మానవాద రాజ్యాంగం అమలుకు బీజేపీ ఒదిగట్టిందని, భారత రాజ్యాంగం రద్దుకు బీజేపీ కుట్ర పన్నుతోందని ఎంపీ కడియం కావ్య, ఎమ్మెల్యే కడియం శ్రీహరి ధ్వజమెత్తారు. రఘునాథపల్లి మండలం నిడిగొండ సత్యసాయిగార్డెన్స్ వేదికగా జరిగిననియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ముఖ్యకార్యకర్తల విస్తృతస్థాయి సమావేశంలో ఎంపీ డాక్టర్ కడియం కావ్య, డీసీసీ అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి, ఎమ్మెల్యే కడియం శ్రీహరిలు ముఖ్యఅతిథులుగా పాల్గొని మాట్లాడుతూ కేంద్రంలో బీజేపీ పాలనతో భారతదేశంలో రాజ్యాంగం, ప్రజా స్వామ్యం ప్రమాదంలోఉన్నాయన్నారు. మనువాద, మతతత్వ బీజేపీ కుల,మత, ప్రాంతాల మధ్య విద్వేషాలురెచ్చగొడుతూ రాజకీయ పబ్బం గడుపుతోందని విమర్శించారు. మోడీ, అమిత్‌షాలు రాజ్యాంగాన్ని రద్దు చేసే కుట్రలు చేస్తూ, రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్‌ను అధ:పాతాళానికి తొక్కే ప్రయత్నం చేస్తుందని చెప్పారు. పార్లమెంట్ వేదికగా భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్‌ను అవమానించారని గుర్తు చేశారు.దేశంలో బలహీన వర్గాలకు న్యాయం, మహిళలకు అవకాశాలు రాజ్యాంగం పుణ్యమేనన్నారు. రాష్ట్రంలో బీఆర్ఎస్ నిరంకుశపాలన తొలగి, కాంగ్రెస్ ప్రజాస్వామ్య పాలన కొనసాగుతుందన్నారు. కాంగ్రెస్ ప్రజాపాలనలో అన్నివర్గాలకు సీఎం రేవంత్ సర్కారు అండగా నిలుస్తుందని అన్నారు.

ఎన్నికల్లో ఇచ్చిన ఆరుగ్యారెంటీ పథకాలకు కాంగ్రెస్ కట్టుబడి ఉందని, విడతల వారీగా అమలు ప్రక్రియను చేపడుతోందన్నారు. గత బీఆర్ఎస్ ఏడులక్షల కోట్ల అప్పులకు వడ్డీలు కడుతూనే రాష్ట్రప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమ పథకాలను కొనసాగిస్తుందని అన్నారు. బీజేపీ-బీఆర్ఎస్ మధ్య జైలు, బెయిలు బంధం కొనసాగుతుందని ఆరోపించారు. సీఎం రేవంత్‌రెడ్డి సహకారంతో గడిచిన ఏడాది పాలనలో నియోజకవర్గానికి రూ.750కోట్ల నిధులుతెచ్చిన ఘనత ఎమ్మెల్యేకు దక్కుతుందని ఎంపీ అన్నారు. నియోజకవర్గ ప్రగతిలో తనవంతు సహకారంలో అందించడంలో ముందుంటానని పేర్కొన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ జెండా నియోజక వర్గమంతటా ఎగురవేసేందుకు పార్టీ శ్రేణులు సిద్ధంగా ఉండాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు.

ఈవేదికకు రఘునాథపల్లి మండల అధ్యక్షులు కోళ్ల రవి అధ్యక్షత వహించగా డీసీసీ అధ్యక్షులు కొమ్మూరి ప్రతాపరెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మారుజోడు రాంబాబు, మాజీ జెడ్పీటీసీ లింగాల జగదీష్ చందర్ రెడ్డి, స్టేషన్ ఘనపూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ లావణ్య శిరీష్ రెడ్డి, జిల్లా నాయకులు బెలిదే వెంకన్న, చింతకుంట్ల నరేందర్ రెడ్డి, పొట్లపల్లి శ్రీధర్ రావు, జిల్లా అధికార ప్రతినిధి కేశిరెడ్డి లక్ష్మారెడ్డి, గొరిగేరవి, మోటం ప్రభాకర్, పోగుల సారంగపాణి, గన్ను నర్సింహులు, గడ్డమీది సురేష్, ఎస్.యాదగిరి, శ్రీరాములు, పోలేపల్లి రంజిత్‌రెడ్డి, ఇంద్రాసేనారెడ్డి, సింగపురం వెంకటయ్య, లోనే శ్రవణ్ కుమార్, రంగు రమేష్, ఇల్లందుల విజయ్, నీలం యువరాజ్, పి.స్వామి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

గోపాల్‌రెడ్డి స్ఫూర్తితో ప్రజాఉద్యమాలు ఉధృతం చేస్తాం

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి



నవతెలంగాణ-బచ్చన్నపేట

వీర తెలంగాణ రైతాంగసాయుధ పోరాట యోధుడు, జనగామ మాజీ ఎమ్మెల్యే గబ్బెట గోపాల్ రెడ్డి పోరాటా స్ఫూర్తితో ఉద్యమాలు ఉధృతం చేస్తామని సీపీఐ (ఎం) జనగామ జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి పిలుపునిచ్చారు. శుక్రవారం మండలంలోని గోపాల్ నగర్ చౌరస్తాలో గబ్బెట గోపాల్‌రెడ్డి స్థూపం నిర్మాణం సీపీఐ(ఎం) గోపాల్‌నగర్‌శాఖ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి హాజరై మాట్లాడుతూ తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం జనగామ ప్రాంతం నుండి పురుడు పోసుకుందని ఆనాడు సాగిన సాయుధ పోరాటంలో గోపాల్‌రెడ్డి కీలక భూమిక పోషించారని, 10 లక్షల ఎకరాల భూమిని పంపిణీ చేసిన చరిత్ర ఎర్రజెండాకు ఉందన్నారు. వారి వారసత్వాన్ని పునికిపుచ్చుకొని జిల్లాప్రజానీకం ఎదుర్కొంటున్న అనేక సమస్యలపై నిరంతరం ఉద్యమాలు పోరాటాలు నిర్వహిస్తు సీపీఐ(ఎం) ముందుకు పోతుందన్నారు. బచ్చన్నపేట మండలంలో వ్యవసాయ అనుబంధ పరిశ్రమల స్థాపన కోసం దేవాదుల ప్రాజెక్టు ద్వారా చెరువులను కుంటలను నింపి రైతన్నకి సాగునీరు అందించాలని మండలంలో ఉన్న అన్యాక్రాంతమవుతున్న ప్రభుత్వ భూములను కాపాడి ఇండ్లు లేని నిరుపేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని అనేక పోరాటాలు నిర్వహిస్తున్నది సీపీఐ(ఎం) అన్నారు.

గత 40ఏళ్లక్రితం కమ్యూనిస్టు పార్టీ నాయకత్వంలో గోపాల్‌నగర్‌లో ఇళ్లస్థలాల పోరాటం జరిపి పంపిణీ చేసిన ఘనత సీపీఐ(ఎం) పార్టీది అన్నారు. ఆనాడు పోరాడి అమరులైన అమరవీరుల త్యాగాలను పునికిపుచ్చుకొని మరింత ప్రజా ఉద్యమాలను ఉధృతం చేస్తామన్నారు. శంకుస్థాపనకు ముందు సీపీఐ(ఎం) జెండాను మండల కమిటీసభ్యులు పర్వతం నర్సింలు ఆవిష్కరించారు.

ఈ కార్యక్ర మంలో సీపీఐ(ఎం)మండల ఇన్చార్జి జిల్లా కమిటీ సభ్యులు సుంచు విజేందర్, మండల కార్యదర్శి బెల్లంకొండ వెంకటేష్, కమిటీ సభ్యులు మిన్నలాపురం ఎల్లయ్య, రావుల రవీందర్, బైరగొని బలరాం,అన్నబోయిన రాజు,తాడెం రాములు,రామగళ్ల అశోక్, బాలరాజు, బుచ్చమ్మ హరిచరణ, రాజేశ్వరి,రవి మల్లయ్య, మ మత, కవిత, లత కుమారి,కిష్టయ్య తదితరులు పాల్గొన్నారు.

వెలివాడల తొలిపొద్దు వేముల రోహిత్

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

ఆధిపత్య దోపిడి కుట్ర సిద్ధాంతంపై ఎక్కుపెట్టిన ఏకలవ్వుడి విల్లంబు, వెలివాడల తొలిపొద్దు, భారతీయ మూలవాసులఆత్మగౌరవ ధిక్కార పతాక రోహిత్ వేములని డీబీఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు చుంచురాజేందర్ కొనియాడారు. శుక్రవారం నాడు హనుమకొండ లో ఎర్పాటు చేసిన డిబిఎఫ్ కార్యకర్తల సమావేశంలో చుంచు రాజేందర్ మాట్లాడుతూ మనువాధుల కుట్రలో భాగంగా హైదరాబాద్ సెంట్రల్ యూనివర్శిటీలో చదువుతున్న దళిత నీలి సైనికుడు రోహిత్ వేముల బలై నేటికి తొమ్మిదేళ్లు కావస్తున్న సందర్భంగా 9వ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఈరోజును దేశవ్యాప్తంగామనువాద ఆధిపత్య భావజాలానికి వ్యతిరేక ప్రతిజ్ఞ దినంగా జరుపుకోవాలని పిలుపునిచ్చారు. మహనీయుల ఆలోచన విధానంతో రోహిత్ వేముల ఆశయాలను ముందుకు తీసుకుపోవాలన్నారు. ఈ కార్యక్రమంలో డిబిఎఫ్ రాష్ట్ర మహిళ నాయకురాలు బొర్ర సంపూర్ణ, జిల్లా కార్యదర్శి మేకల అనిత,డిబిఎఫ్ జిల్లానాయకులు పోలేపాక మల్లేశం, రవి, దళిత నాయకులు మాదాసి అబ్రహాం,రాజు తదితరులు పాల్గొన్నారు.

నూతన విద్యుత్ లైన్ ప్రారంభం

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

గ్రేటర్ వరంగల్ 55 డివిజన్ భీమారంలోని యాదవ్ నగర్ కాలనీ లో శుక్రవారం నూతన విద్యుత్ లైన్‌ను శుక్రవారం స్థానిక కార్పొరేటర్ జక్కుల రజిత వెంకటేశ్వర్లు ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ గతంలో మూడు తీగల లైన్ తో స్థానికులు ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో నూతన 5తీగల లైన్‌ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

వన దేవతలను దర్శించుకున్న ఎమ్మెల్యే

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా



ఆసియ ఖండంలోనే అతి పెద్ద జన,వనజాతరైన మేడారం సమ్మక్క-సారలమ్మ సన్నిధిలో శుక్రవారం రోజున వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి, సతీమణి నాయిని నీలిమరెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డి, కుటుంబసభ్యులు అమ్మవార్లకు మొక్కులు చెల్లించారు. ఆలయ సాంప్రదాయ పద్ధతుల్లో ఎమ్మెల్యే కుటుంబ సభ్యులకి పండితులు స్వాగతంపలికారు. అమ్మవార్లకు ప్రత్యేక పూజ కార్యక్రమం నిర్వహించి మొక్కులు సమర్పించుకున్నారు.

అర్హుల ఎంపికకు క్షేత్రస్థాయి పరిశీలన

నవతెలంగాణ-దామెర



ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులకు అందించాలని ఎంపీఓ కేవి.రంగాచారి అన్నారు. మండలంలోని ఒగ్లాపూర్‌లో సంక్షేమ పథకాలపై నిర్వహిస్తున్న సర్వేలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న రైతు భరోసా రేషన్ కార్డుల జారీ ఇందిరమ్మ ఇండ్లు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాలు పక్కాగా అమలుకు ఫీల్డ్ వెరిఫికేషన్ చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ఇంజపల్లి సరేష్, ఎఫ్ఏ శంకర్, కారోబారు శీనులు పాల్గొన్నారు.

19న జిల్లా సదస్సును జయప్రదం చేయండి

- సీఐటీయూ, వ్యకాస సంఘాల నేతలు



నవతెలంగాణ-మహబూబాబాద్

జనవరి19న కార్మిక, కర్షక ఐక్యతా దినోత్సవం సందర్భంగా జిల్లా కేంద్రంలో జరిగే సదస్సును జయప్రదం చేయాలని రైతు సంఘం జిల్లా అధ్యక్షులు గునిగంటి రాజన్న సీఐటీయూ జిల్లా కార్యదర్శి కుంట ఉపేందర్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కుర్ర మహేష్‌లు కోరారు. శుక్రవారం జిల్లా ఆఫీసులో సీఐటీయూ, రైతు, వ్యవసాయ కార్మిక సంఘాల ఉమ్మడి సమావేశం సీఐటీయూ జిల్లా అధ్యక్షులు ఆకుల రాజు అధ్యక్షతన జరిగింది. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ గత 44 సంవత్సరాల క్రితం కార్మికులు, కర్షకులు, శ్రామికులు తమ హక్కుల సాధన కోసం జనవరి 19న నిర్వహించిన ప్రదర్శనపై పోలీసులు విచక్షణారహితంగా జరిపిన కాల్పుల్లో 10 మంది నేతలు ప్రాణాలు కోల్పోయారని వివరించారు. ఆనాటి పోరాట దినాన్ని ప్రతి సంవత్సరం కార్మిక, కర్షక ఐక్యతా దినోత్సవంగా పాటిస్తున్నామని అందులో భాగంగా ఈసంఘాల ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలో జనవరి 19న జిల్లా సదస్సు నిర్వహించనున్నట్లు తెలిపారు. కేంద్రంలోని బీజేపి ప్రభుత్వం లేబర్ కోడ్‌లు తెచ్చి శ్రమదోపిడికి పాల్పడుతుందని, రైతులకు గిట్టుబాటు ధరలు చెల్లించకుండా రైతాంగాన్ని మోసగించిందని, ఉపాధి హామీ పథకానికి తూట్లు పొడిచి బడ్జెట్‌లో నిధులు తగ్గించారని విమర్శించారు. రానున్న కాలంలో మరిన్ని ఐక్య పోరాటాలకు సిద్ధం కావాలని, జిల్లా సదస్సును జయప్రదం చేయాలని కోరారు. ఈసమావేశంలో ఆయా సంఘాల జిల్లా నాయకులు కుమ్మరికుంట్ల నాగన్న, గొడిశాల వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలు నిరుపేదలకు అందేలా చూడాలి

- ఆర్ఆర్ కమీషనర్ వినయ్‌కృష్ణారెడ్డి



నవతెలంగాణ-పెద్దవంగర:

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అర్హులైన నిరుపేదలకు అందేలా చూడాలని ఉమ్మడి వరంగల్ ప్రత్యేక అధికారి, ఆర్ఆర్ కమీషనర్ వినయ్‌కృష్ణారెడ్డి అధికారులను ఆదేశించారు. మహబూబాబాద్ జిల్లా, పెద్దవంగర మండలం, గంట్లకుంట గ్రామంలో కొనసాగుతున్న సర్వేను క్షేత్రస్థాయిలో ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. సర్వే తీరు పై ఆరా తీశారు. అవకతవకలకు తావు లేకుండా పక్కాగా సర్వే చేపట్టాలని అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇళ్లు, రేషన్ కార్డుల జారీ కోసం సర్వే చేపడుతుందన్నారు. సంక్షేమ పథకాల అమలు కోసం అత్యంత పారదర్శకంగా లబ్ధిదారులను ఎంపిక చేపట్టాలన్నారు. సాగులో ఉన్న భూములను క్షేత్రస్థాయిలో తనిఖీ చేసి, వివరాలు నమోదు చేయాలన్నారు. నాలా కన్వర్షన్లు, రియల్ ఎస్టేట్, పరిశ్రమలకు కేటాయించిన భూములు, వివిధ అభివృద్ధి పనులకు కేటాయించినవి, తదితర సాగుకు యోగ్యం కాని భూములను రైతు భరోసా జాబితా నుంచి తొలగించాలని అధికారులకు సూచించారు. 16వ తేదీ నుంచి 20వ తేదీ లోగా ఎంపిక చేయాలన్నారు. 21వ తేదీ నుంచి 24వ తేదీ వరకు గ్రామ సభలు నిర్వహించి పథకాలపై గ్రామాల్లో విస్తృత ప్రచారం చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఈకార్యక్రమంలో తొర్రూరు ఆర్డీవో గణేష్, తహశీల్దార్ వీరగంటి మహేందర్, ఎంపీడీవో వేణుమాధవ్, మండల వ్యవసాయాధికారి గుగులోతు స్వామి నాయక్, సర్వే అధికారులు పాల్గొన్నారు.

ఉద్యమకారుల ఫోరం మండల కమిటీ ఎన్నిక



నవతెలంగాణ-నెల్లికుదురు

తెలంగాణ ఉద్యమకారుల ఫోరం నెల్లికుదురు మండల కమిటీ అధ్యక్షునిగా కుమ్మరి కుంట్ల మౌనేందర్, కార్యదర్శిగా కసర బోయిన విజయయాదవ్‌లను ఎన్ను కున్నట్లు తెలంగాణ ఉద్యమ కారుల ఫోరం జిల్లా అధ్యక్షుడు ముద్దసాని వెంకటేశ్వర్లు తెలిపారు. శుక్రవారం మండల కేంద్రంలోని స్థానిక విశ్రాంతి భవనంలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం సమావేశాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడారు. ఈసందర్భంగా మండల కమిటీ వివరాలు వెల్లడించారు. ఉద్యమకారుల ఫోరం మండల అధ్యక్షులుగా కుమ్మరి కుంట్ల మౌనేందర్, ప్రధాన కార్యదర్శిగా కసర బోయిన విజయ్‌యాదవ్, ముఖ్య సలదారులుగా మద్ది వెంకన్న, జిలకర యాలాద్రిలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలిపారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా మానుకోట ఉద్యమకారుల ఫోరం టీయూఎఫ్ జిల్లా అధ్యక్షులు ముద్దసాని వెంకటేశ్వర్లు, తొర్రూర్ డివిజన్ అధ్యక్షులు అన్నపురం వెంకన్న గౌడ్ మాట్లాడుతూ ఈనెల చలో మానుకోట జనవరి 19న ఆదివారం 10 గంటలకు జరగబోయే తెలంగాణ ఉద్యమకారుల ఫోరం నెల్లికుదురు మండలంలోని అధిక సంఖ్యలో పాల్గొని ర్యాలీని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో వరిపల్లి ఉప్పలయ్య పాల్గొన్నారు.

పెద్దవంగర ప్రజలకు శుద్ధ జలాన్ని అందిస్తాం..

- విస్తృతంగా సేవా కార్యక్రమాలు చేపడుతాం
- సుంకరి శ్రీనుచైతన్య దంపతులు



నవతెలంగాణ-పెద్దవంగర:

మండల ప్రజలకు త్వరలోనే ఉచితంగా శుద్ధ జలాన్ని అందిస్తామని కాంగ్రెస్ సీనియర్ నాయకులు సుంకరి శ్రీను-చైతన్య దంపతులు అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని ఎస్సీకాలనీలో నూతన వాటర్ ప్లాంట్ ఏర్పాటు కోసం తమ సొంత ఖర్చులతో బోరు వేయించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వాటర్ ప్లాంట్ పనులు త్వరితగతిన పూర్తి చేసి, ప్రజలకు ఉచితంగా శుద్ధ జలాన్ని అందిస్తామని చెప్పారు. గతంలో సైతం స్థానిక జెడ్పీ ఉన్నత పాఠశాల, కేజీబీవీ పాఠశాలలో చదివే పదో తరగతి విద్యార్థులకు రూ. 80 వేల విలువచేసే ఆల్ ఇన్ వన్ లు, పరీక్ష సామాగ్రిని, ప్రత్యేక తరగతుల నిర్వహణలో సాయంత్రం స్నాక్స్ అందించినట్లు తెలిపారు. వీటితో పాటుగా త్వరలోనే 1000 మంది వృద్ధులకు ఉచితంగా దుప్పట్లు పంపిణీ చేస్తామన్నారు. మానవ సేవే మాధవ సేవ అని, తాము సంపాదించిన వార్షిక ఆదాయంలో కొంత మొత్తం పేద ప్రజల కోసం వెచ్చిస్తామన్నారు. విద్యార్థులకు, వృద్ధులకు, గ్రామ ప్రజలకు సేవ చేయడం ఎంతో సంతృప్తినిచ్చిందని, రాబోయే రోజుల్లో మండల వ్యాప్తంగా విస్తృత స్థాయిలో సేవా కార్యక్రమాలు చేపట్టనున్నట్లు తెలిపారు. కాంగ్రెస్ సీనియర్ నాయకులు సంకెపల్లి రవీందర్ రెడ్డి మాట్లాడుతూ సుంకరి శ్రీను- చైతన్య దంపతులు పుట్టిన గడ్డ రుణం తీర్చుకోవడం కోసం వారు ఎంచుకున్న లక్ష్యాలు, ఆశయాలు ఎంతో ఉన్నతమైనవని ప్రశంసించారు. ప్రతి ఒక్కరూ సమాజ సేవకు పాటుపడాలని, తమకు తోచిన స్థాయిలో ఇతరులకు సహాయం చేసే గుణం కలిగి ఉండాలన్నారు. ఈకార్యక్రమంలో నాయకులు బోనగిరి లింగమూర్తి, వెంసుంకరి అంజయ్య, సుంకరి ప్రశాంత్, కుటుంబ సభ్యులు సుంకరి నర్సమ్మ, యాకయ్య, శైలజ, చిలుక సరోజ, సంపత్, ఉడుగు జయమ్మ, కృష్ణస్వామి, ప్రభాస్, నవీన్, శోభ, నరేష్, కపమై, వెన్నెల, గ్రామస్తులు పాల్గొన్నారు.

అర్హులైన వారికి సంక్షేమ ఫలాలు అందాలి

- సీపీఐ మండల కార్యదర్శి మారగాని బాలకృష్ణ



నవతెలంగాణ- మరిపెడ

కాంగ్రెస్ ప్రభుత్వం పేదలకు ఇవ్వనున్న సంక్షేమ పథకాలు అర్హులైన వారికే ఫలాలు అందే విధంగా చూడాలని సీపీఐ మండల కార్యదర్శి మారగాని బాలకృష్ణ అన్నారు శుక్రవారం మండల కేంద్రంలోని జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం జనవరి 26 నుండి ప్రవేశపెట్టబోయే రైతు భరోసా ఇందిరమ్మ ఇల్లు, నూతన రేషన్ కార్డులు, భూమిలేని రైతు కూలీలకు కూలి భరోసా మొదలగు సంక్షేమ పథకాలు జనవరి 26వ తేదీన ప్రారంభమయ్య పథకాలన్నిటికీ గ్రామ సభలో అధికారులు పారదర్శకత పాటించి అర్హులైన ప్రతి ఒక్క పేదవారికి అన్ని సంక్షేమ పథకాలు అందే విధంగా చూడాలని అధికారులను కోరారు. ఈసమావేశంలో సీపీఐ పట్టణ కార్యదర్శి మల్లెపాక యాకన్న, ఎఐటీయూసీ నాయకులు నారాయణ, అంజి, మొదలగువారు పాల్గొన్నారు.

దశలవారీగా మానుకోట అభివృద్ధి

- ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళీనాయక్



నవతెలంగాణ-మహబూబాబాద్

దశలవారీగా మానుకోట పట్టణాన్ని అభివృద్ధి చేస్తానని ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళీనాయక్ అన్నారు. శుక్రవారం మహబూబాబాద్ మున్సిపల్ పరిధిలోని 1వ వార్డు ఈదులపూసపల్లిలో ఎమ్మెల్యే ఎస్‌డీఎఫ్ నిధులు రూ.4.99 లక్షలతో చేపడుతున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులకు ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళీనాయక్ శంకుస్థాపన చేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడారు. మహబూబాబాద్ పట్టణంలో విలీన గ్రామాల్లో ఇంకా అభివృద్ధి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని, రాబోయే ఏడాది కాలంలో మరిన్ని నిధులు కేటాయించి అభివృద్ధి చేస్తానన్నారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ డాక్టర్ పాల్వాయి రాంమోహన్‌రెడ్డి, కాంగ్రెస్ ఫ్లోర్ లీడర్ అండ్ స్థానిక కౌన్సిలర్ వెన్నం లక్ష్మారెడ్డి, డీఈ ఉపేందర్, కర్పూరపు గోపి, ఏఈ కుమార్ నాయకులు పాల్గొన్నారు.

స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పనిచేయాలి



- ఎమ్మెల్యే మామిడాల యశస్వినీఝాన్సీరెడ్డి



నవతెలంగాణ-పెద్దవంగర:

త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలని పాలకుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే మామిడాల యశస్విని ఝాన్సీరెడ్డి అన్నారు. శుక్రవారం పాలకుర్తి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మండల ముఖ్య నాయకులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ అభివృద్ధి పథకాలను ప్రతి గడపకు చేరేలా కార్యకర్తలు కృషి చేయాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాల అమలు కోసం సర్వేలో భాగంగా లబ్ధిదారుల ఎంపిక చేపడుతుందని, అర్హులైన నిరుపేదలకే ప్రభుత్వ పథకాలు అందేలా చూడాలన్నారు. పార్టీలో కష్టపడి పనిచేసే కార్యకర్తలకు సముచిత స్థానం కల్పిస్తామన్నారు. నాయకులందరూ సమన్వయంతో పనిచేస్తూ స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థుల గెలుపు కోసం కృషి చేయాలని కార్యకర్తలను దిశా నిర్దేశం చేశారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ముద్దసాని సురేష్, మండల నాయకులు రంగు మురళి, పొడిశెట్టి సైదులు, ఓరుగంటి సతీష్, బానోతు గోపాల్, తోటకూరి శ్రీనివాస్, పూర్ణచందర్, బానోతు సీతారాంనాయక్, దాసరి శ్రీనివాస్, బొమ్మెరబోయిన రాజు, ఎండీ జాను, బీసు హరికృష్ణ, వేముల వెంకన్న, బండారి వెంకన్న, దంతాలపల్లి ఉపేందర్, జాటోతు వెంకన్న, బానోత్ సోమన్న, మోహన్‌రావు, యాకయ్య, సోషల్ మీడియా కో-ఆర్డినేటర్ ఎరుకలి సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని పాలకుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే మామిడాల యశస్వినీఝాన్సీరెడ్డి అన్నారు. శుక్రవారం పాలకుర్తి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో మండల పరిధికి చెందిన పలువురికి కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజల సంక్షేమ లక్ష్యంగా పనిచేస్తుందన్నారు. పేద, బడుగు, బలహీన వర్గాల ప్రజలకు ఆర్థిక భరోసా కల్పించడానికి కృషి చేస్తుందన్నారు. పేదింటి ఆడబిడ్డలకు వరం కళ్యాణ లక్ష్మి అని అభిప్రాయపడ్డారు. ఆడబిడ్డల వివాహం కోసం రాష్ట్ర ప్రభుత్వం ఆర్థిక చేయూతను అందిస్తుందని పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ముద్దసాని సురేష్, మండల నాయకులు రంగు మురళి, పొడిశెట్టి సైదులు, ఓరుగంటి సతీష్, బానోతు గోపాల్, తోటకూరి శ్రీనివాస్, పూర్ణచందర్, బానోతు సీతారాంనాయక్, దాసరి శ్రీనివాస్, బొమ్మెరబోయిన రాజు, ఎండీ.జాను, బీసు హరికృష్ణ, వేముల వెంకన్న, బండారి వెంకన్న, దంతాలపల్లి ఉపేందర్, జాటోతు వెంకన్న, బానోతు సోమన్న, మోహన్‌రావు, యాకయ్య, సోషల్ మీడియా కోఆర్డినేటర్ ఎరుకలి సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరించాలి

- నిబంధనలు పాటించాలి
- పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్వినీరెడ్డి
- కరపత్రాల ఆవిష్కరణ.. 100 హెల్మెట్ల పంపిణీ



నవతెలంగాణ-తొర్రూరు

రోడ్డు ప్రమాదాలు జరుగకుండా ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరించాలని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్వినీరెడ్డి అన్నారు. శుక్రవారం స్థానిక ఛాంబర్ ఆఫ్ కామర్స్ కార్యాలయంలో మదర్ వాలంటరీ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవంలో భాగంగా నిర్వహించిన 100 హెల్మెట్ల పంపిణీ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. మనం రోడ్డు ప్రమాదంలో జరగకూడనిది ఏమైనా జరిగితే మనపై ఆధారపడ్డ తల్లిదండ్రులు, మన పిల్లలు అనాథలవుతారని, రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపడుతుందన్నారు. నాకేం జరగదులే అని ఎవరు నిర్లక్ష్యం చేయవద్దని, ప్రతి ఒక్కరూ విధిగా రోడ్డు నిబంధనలు పాటిస్తూ, హెల్మెట్ ధరించాలని దీనివలన మనకు రక్షణగా, మన కుటుంబాలు సంతోషంగా ఉంటాయన్నారు. అనంతరం జిల్లా రవాణా అధికారి టి.జయపాల్‌రెడ్డి మాట్లాడుతూ ఆర్గనైజేషన్ ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం అభినందనీయమన్నారు. రోడ్లు సరిగా లేకపోవడం వల్ల ప్రమాదాలు జరుగుతున్నాయని, ప్రతి 15 కిలోమీటర్లకు పార్కింగ్ స్థలాలు ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందన్నారు. ప్రమాదాల్లో అభం శుభం తెలియని చిన్న పిల్లలు, మహిళలు, యువకులు ఎక్కువగా ప్రమాదాల బారిన పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతి ఒక్కరూ సేఫ్టీ నిబంధనలు పాటించాలని కోరారు. అనంతరం మదర్ వాళ్లంటరి ఆర్గనైజేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు సిరికొండ విక్రమ్ కుమార్ మాట్లాడుతూ గత 15 సంవత్సరాలుగా ఈ ప్రాంతంలో ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహించామని, దాతల సహకారంతో హెల్మెట్ల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు. రాబోయే రోజుల్లో మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రామచంద్రయ్య, పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మేకల కుమార్, మండల పార్టీ అధ్యక్షుడు సంతోష్, పట్టణ పార్టీ అధ్యక్షుడు రాజశేఖర్, ఆర్గనైజేషన్ ప్రతినిధులు రమాకాంత్, పయ్యావుల ప్రవీణ్, మహేష్, తదితరులు పాల్గొన్నారు.

నియోజకవర్గ స్థాయి నీటిపారుదల శాఖ సమీక్ష సమావేశం

- నీటీపారుదల శాఖ చైర్మన్ మువ్వా విజయ్‌బాబుకు వినతిపత్రం అందజేత



నవతెలంగాణ-బయ్యారం:

ఇల్లందు నియోజకవర్గ ఎమ్మెల్యే కోరం కనకయ్య ఆధ్వర్యంలో ఇల్లందులోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శుక్రవారం నీటి పారుదల శాఖ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈసమావేశంలో ముఖ్యఅతిథిగా నీటి పారుదల శాఖ స్టేట్ చైర్మన్ మువ్వా విజయ్‌బాబుకు బయ్యారం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ మూల మధుకర్‌రెడ్డి పలుసమస్యలపై వినతి పత్రం అందించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ బయ్యారం మండలం పూర్తిగా ఏజెన్సీ ప్రాంతమని, ఈప్రాంతంలో నివసించే ప్రజలంతా వ్యవసాయం మీద ఆధారపడి జీవనం కొనసాగిస్తుంటారని పేర్కొన్నారు. బయ్యారం ప్రాంతానికి ప్రధాన నీటి వనరులైన బయ్యారం పెద్ద చెరువు ద్వారా మండలంలో 15 వేల ఎకరాలు సాగవుతుందని, రెవెన్యూ రికార్డ్ ప్రకారం 7200 ఎకరాలు బయ్యారం చెరువు అలుగు ద్వారా గార్ల మండలం సాగు అవుతున్నదని బయ్యారం చెరువు మొత్తం కూడా వర్షం నీటితో నిండుతున్నదని, ఒక్క పంట కూడా పండే పరిస్థితి లేదని దీంతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. అలాగే పాకాల చెరువు నుండి లిఫ్ట్ ద్వారా పుట్టాలభూపతి వద్ద పెద్దవాగుకి 15 కిమీ లిఫ్ట్ చేస్తే నేరుగా పంది పంపుల వాగు ద్వారా బయ్యారం పెద్ద చెరువు లోకి నీరు చేరుతుందని దీన్ని అతి తక్కువ ఖర్చుతో పూర్తి చేయవచ్చని తెలిపారు. బయ్యారం చెరువు అలుగుని మూడు ఫీట్లు ఎత్తు పెంచి లోపల ఉన్న పూడిక సుమారు రెండు మీటర్లు తీసి లింగగిరి వద్ద లిఫ్ట్ నిర్మాణం చేసి తులారం ప్రాజెక్టుకు నీటిని తరలించవచ్చని, అంతేకాకుండా పందిపంపుల వాగు పైన అనేకమైన చెక్ డ్యామ్ నిర్మాణాలు చేసి ఏజెన్సీ ప్రాంతాల్లో ఉండబడిన అన్నిచెరువు కుంటలను నింపినట్లయితే మండలంలోని 100 గ్రామాల రైతులకు సంబంధించిన భూములు రెండు పంటలు పండించవచ్చన్నారు. మహబూబాబాద్ మండలంలో కంబాలపల్లి చెరువు ద్వారా బయ్యారం మండలంలో గౌరారం గ్రామంలో 1964లో ఆనకట్టను నిర్మించినారని ఆ ఆయకట్టులో కంబాలపల్లి చెరువు అలుగు నీరు, తులారం ప్రాజెక్ట్ అలుగు నీటితో నిండి దీని ద్వారా ఉప్పలపాడు గ్రామ పంచాయతీలోని సుమారు వెయ్యి ఎకరాలు సాగు చేస్తున్నారని తెలిపారు. గతంలో నేలంచవాగు పైన చెక్‌డ్యామ్‌ను నిర్మించి ఆనీటిని కాలువ ద్వారా కంబాలపల్లి చెరువుకు మళ్లించారని ఆనీరు కేవలం 10 శాతం మాత్రమే కంబాలపల్లి చేరువులోకి వస్తున్నదని మిగిలిన 90 శాతం నీరు గోవిందాపురం చెరువు నిండి పాకాల వాగులో వృధాగా పోతుందని కాబట్టి నేలంచ వాగు నీటిని పూర్తి స్థాయిలో కంబాలపల్లి చెరువుకి మళ్లీస్తే కంబాలపల్లి చెరువు తులారం ప్రాజెక్ట్ అనుసంధానం చేసినట్లయితే గౌరారం, బాలాజీపేట, ఉప్పలపాడు, వెంకట్రాంపురం గ్రామపంచాయితీ రైతులకు రెండు పంటలు పండే అవకాశం ఉందని తెలియజేశారు. దాంతో పాటు తులారం ప్రాజెక్ట్ ఎత్తు కూడా సుమారు 3 మీటర్లు పెంచి తూములు నిర్మించాలని, గతంలో మహబూబాబాద్ మండలంలోని పాత రెడ్యాల వద్ద పాకాల వాగుపైన గతంలో చెక్ డ్యామ్ నిర్మించి కాలువ ద్వారా గడ్డిగూడెం, జమాండ్లపల్లి భూములకు నీరిస్తూ బయ్యారం మండలంలోని రామలింగప్పా, కుమ్మరికుంట చెరువుకు నీరు వచ్చే విధంగా కాలువ నిర్మాణం జరిగింది కాని కాలువలు సరిగ్గా లేక రామలింగప్ప చెరువుకు నీరు అందక గొల్లగూడెం, నాగారంతండా, నర్సతండా, మాన్యతండా రైతులు ప్రతి సంవత్సరం నష్ట పోతున్నారని కావున ఈకాలువకు రెండు వైపులా గైడ్‌వాల్, కల్వర్ట్ నిర్మించాలని కోరారు. పైవిషయాలపై నీటిపారుదల శాఖ స్టేట్ చైర్మన్ మువ్వా విజయ్ బాబు, ఎమ్మెల్యే కోరం కనకయ్యలు సానుకూలంగా స్పందించి అతి త్వరలో ఉన్నతాధికారులతో పరిశీలిస్తామని హామీ ఇచ్చారని తెలియజేశారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కంబాల ముసలయ్య, సొసైటీ డైరెక్టర్ వేల్పుల శ్రీనివాస్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా యువజన కార్యదర్శి తమ్మిశెట్టి వెంకటపతి, నాయకులు రాసమల్ల నాగేశ్వర్‌రావు, మందాటి శ్రీను, కేస నిరంజన్ తదితరులు పాల్గొన్నారు.



నవతెలంగాణ కాలెండర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-చిన్నగూడూరు

నాటి నుండి నేటి వరకు సమాజంలో ఆణిముత్యంగా నవతెలంగాణ దినపత్రిక విరాజిల్లుతుందని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రావుల రాంరెడ్డి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని ఆయన నివాసంలో నవ తెలంగాణ దినపత్రిక కాలెండర్‌ను ఆయన చేత ఆవిష్కరింపజేశారు. ఈసందర్భంగా అవినీతి అక్రమాలను, సమాజంలో దుర్నీతిని దూరం చేసేందుకు పత్రికలు దోహదం చేయాలని కోరారు. అధికారులకు, ప్రజలకు నాయకులు చేదోడువాదోడుగా ఉండి పత్రికలు సేవ చేయాలని అభిప్రాయపడ్డారు. ఈకార్యక్రమంలో డోర్నకల్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గునిగంటి కమలాకర్, సీనియర్ నాయకులు రావుల ప్రమోద్‌రెడ్డి, చిన్నగూడూరు మండల అధ్యక్షులు మారబోయిన వెంకటేశ్వర్లు, గూగుతోతు బిక్కు నాయక్, మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు దాసరి రాజుముదిరాజ్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు రామచంద్రు, శ్రీనివాస్, నాయకులు దాసరి శీను, సీనియర్ జర్నలిస్ట్ సత్య జంపాల్ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే కనకయ్య రివ్యూ సమావేశం

నవతెలంగాణ-బయ్యారం:

ఇల్లందు నియోజకవర్గంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శుక్రవారం ఎమ్మెల్యే కోరం కనకయ్య నేతృత్వంలో ఐడిసి చైర్మన్ మువ్వ విజయ్ బాబు ద్వారా ఇరిగేషన్ శాఖ అధికారులు వివిధ మండలాల గ్రామస్థులు, పెద్దలతో రివ్యూ సమావేశం శుక్రవారం నిర్వహించారు. ఈ సమావేశంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, మాజీ ఎంపీటీసీ సనప సోమేశ్, మండల నాయకులు బత్తిని రామ్మూర్తిగౌడ్, మాజీ సర్పంచ్ పోలబోయిన వెంకటేశ్వర్లు పాల్గొని మండలంలోని వివిధ నీటి పారుదల సమస్యలను వారి దృష్టికి తీసుకెళ్లడం జరిగిందని తెలిపారు. ఈసమస్యలపై సానుకూలంగా స్పందించి అధికారులను పరిశీలించి ఎస్టిమేషన్లు తయారు చేసి పంపవలసిందిగా ఆదేశించడం జరిగిందని వారు తెలిపారు. ఈకార్యక్రమంలో పూసం రమేష్, లక్ష్మణరావు, పర్షిక రాజు, పస్తం రవి, ధారావత్ శీను, కోక్కు మురళి, మహేష్ తదితరులు పాల్గొన్నారు.



గిరిజన ప్రజలకు ఉచిత వైద్య సేవలు

- ఎస్పీ సుధీర్ రామ్‌నాథ్‌కేకన్



నవతెలంగాణ-మహబూబాబాద్

మారుమూల అటవీ ప్రాంతంలో ఉన్న గిరిజన ప్రజలకు ఉచిత వైద్య సేవలు, మందులు అందించేందుకు పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఈ నెల 19వ తేదీన ఉదయం 9 గంటలకు బంగారం మండల కేంద్రంలో బాలికల ఆసనాలు పాఠశాలలో ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు ఎస్పీ సుధీర్ రామనాథ్ కేకన్ తెలిపారు. శుక్రవారం ఎస్పీ కార్యాలయంలో పోస్టర్లను ఆవిష్కరించి మాట్లాడారు. ఈమెగా మెడికల్ క్యాంప్ అనుభవజ్ఞులైన గుండె, కంటి, చెవి ముక్కు, చర్మ వైద్యనిపుణులచే వైద్యం, మందులు అందించనున్నట్లు తెలిపారు. గంగారం, కొత్తగూడ, గూడూరు పరిసర ప్రాంత ప్రజలందరు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈకార్యక్రమంలో మహబూబాబాద్ డీఎస్పీ తిరుపతి, గూడూరు సీఐ బాబురావు, టౌన్ సీఐ దేవేంద్ర, రూరల్ సీఐ సర్వయ్య, బయ్యారం సీఐ రవి, మరిపెడ సీఐ రాజకుమార్ అధికారులు పాల్గొన్నారు.

గుడుంబా తయారు చేస్తే కఠిన చర్యలు

- ప్రొహిబిషన్ ఎక్సైజ్ శాఖ డిప్యూటీ కమిషనర్ అంజన్‌రావు
- నలుగురు అరెస్ట్.. 25 లీటర్ల నాటుసారా స్వాధీనం



నవతెలంగాణ-తొర్రూరు

గుడుంబా తయారుచేసినా, అమ్మిన కఠిన చర్యలు తీసుకుంటామని ప్రొహిబిషన్ ఎక్సైజ్ శాఖ వరంగల్ డిప్యూటీ కమి షనర్ అంజన్‌రావు తెలిపారు. శుక్రవారం స్థానిక ఎక్సైజ్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. మహబూబాబాద్ జిల్లా తొర్రూరు ప్రాంతంలో గుడుంబా స్థావరాలపై విస్తృత దాడులు నిర్వహించామన్నారు. ఈదాడుల్లో పలువురిపై కేసు నమోదు చేసి అరెస్ట్ చేసినట్లు తెలిపారు. నాటు సారా నిర్మూలనకు విస్తృతంగా దాడులు నిర్వహించినట్లు తెలిపారు. ఈదాడుల్లో నలుగురిని అరెస్టు చేసి, 25 లీటర్ల నాటుసారా, స్వాధీనపరచుకున్నట్లు తెలిపారు. 600 లీటర్ల బెల్లం పాకం ధ్వంసం చేసినట్లు తెలిపారు. ఇకపై ప్రతి నెల దాడులు నిర్వహిస్తామన్నారు. గత 7 నెలల వ్యవధిలో సుమారుగా 610 కేసులు నమోదు చేసి 469 మందిని అరెస్ట్ చేశామని తెలిపారు. ఇకపై మరింత కఠినచర్యలు ఉంటాయని హెచ్చరించారు. ఈసమావేశంలో ఏఈ ఎస్.ప్రవీణ్, ఎస్సైలు తిరుపతి, రవళిరెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

క్రీడలతో శారీరక ధృఢత్వం

- ఎస్సై క్రాంతి కిరణ్



నవతెలంగాణ-పెద్దవంగర:

క్రీడలు శారీరక ధృఢత్వం, మానసిక ప్రశాంతతకు దోహదపడుతాయని ఎస్సై క్రాంతి కిరణ్ అన్నారు. చిట్యాల గ్రామంలో శ్రీగోమాత మిత్ర మండలి ఆధ్వ ర్యంలో శుక్రవారం ఏర్పాటు చేసిన రాష్ట్ర స్థాయి క్రికెట్ క్రీడా పోటీలను ఎస్సై ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడా పోటీల నిర్వహణ ద్వారా క్రీడాకారుల్లో ఒత్తిడి దూరమవుతుందని, స్నేహ పూర్వక వాతావరణం నెలకొంటుందన్నారు. క్రీడల్లో రాణించి జిల్లాకు, రాష్ట్రానికి, దేశానికి మంచిపేరు తీసుకు రావాలన్నారు. ప్రతి ఓటమి మరో గెలుపునకు నాంది పలుకుతుందని, పోటీల్లో ఓడిన వారు నిరుత్సాహం చెందకుండా రాబోయే ఆటల్లో గెలుపే లక్ష్యంగా ముందుకు సాగా లన్నారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు రావుల వెంకటరంగారెడ్డి, గుం టుక వెంకన్న, రాపోలు సామ్రా ట్ గుంటుక మహేష్, జనసేన మండల అధ్యక్షుడు దేశెట్టి వెంకట్, కోల రాము, ఆదిత్య, ఎండీ. పాషా తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ

6

జయశంకర్

ములుగు - భూపాలపల్లి

శనివారం జనవరి 18, 2025

నూతన ఎస్సై సాంబమూర్తిని కలిసిన సీపీఐ నాయకులు

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్



భూపాలపల్లి పట్టణంలో నూతన ఎస్సైగా విధుల్లోకి చేరిన మచ్చ సాంబమూర్తిని శుక్రవారం సీపీఐ పట్టణ నాయకులు కలిశారు. ఈ సందర్భంగా పట్టణ కార్యదర్శి సోతుకు ప్రవీణ్ కుమార్ శాలువా కప్పి పులా బొకే అందజేశారు. అనంతరం ట్రాఫిక్, ఫ్లెక్సీల సమస్యలను ఎస్సై సాంబమూర్తి దృష్టికి తీసుకెళ్లారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నాయకులు క్యాతరాజు సతీష్, నేరెళ్ల జోసెఫ్, వేముల శ్రీకాంత్, గడ్డం సింహాద్రి,గోనేల తిరుపతి, కునూరి భగత్, ఐలి శరత్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న జన్మదిన వేడుకలు

నవతెలంగాణ - ములుగు



హైదరాబాద్ క్యూ న్యూస్ కార్యాలయంలో ప్రజా గొంతుకు ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న జన్మదిన వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. తీన్మార్ మల్లన్న టీమ్ ములుగు జిల్లా ఇన్‌చార్జి అచ్చునూరి కిషన్ ఆధ్వర్యంలో ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్నకు తీన్మార్ మల్లన్న ఫొటో చిత్రపటాన్ని ఇచ్చి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న టీమ్ స్టేషన్‌ఘనపూర్ ఇన్‌చార్జ్ బాణాల రాజుకుమార్, భూతుకూరి శ్రీధర్, దురిశెట్టి విజయ్, కొమ్మ శ్రీనివాస్, మార్త శ్రీనివాస్, భూశెట్టి శ్రీకాంత్, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



హరిత సంకల్పం !

- ప్రారంభమైన వనమహోత్సవ పనులు
- మండలంలో 16 నర్సరీల ఏర్పాటు
- లక్ష్యం 1.80లక్షల మొక్కలు

నవతెలంగాణ-మల్హర్‌రావు

రాష్ట్రంలో అడవుల శాతం పెంచడంతో పాటు పర్యావరణ పరిరక్షణ, గ్రామాల్లో పచ్చదనం కోసం రాష్ట్ర ప్రభుత్వం వనమహోత్సవ కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. అందులో భాగంగా మం డల పరిధి గ్రామాల నర్సరీలలో మొక్కల పెంపకం చేపట్టగా ప్రభుత్వ లక్ష్యానికి అనుగుణంగా పనులు కొనసాగుతున్నాయి. వచ్చే ఏడాది 2025 జూన్లో నిర్వహించే వనమహోత్సవానికి అధికారులు ఇప్పటి నుంచే కార్యాచరణ మొదలు పెట్టారు. లక్ష్యం మేరకు మొక్కలు సిద్ధం చేసేందుకు ప్రణాళికలు రూపొందించారు. నిత్యం నర్సరీల పనులను పర్యవేక్షిస్తున్నారు. సిబ్బందికి, కూలీలకు సూచనలు సలహాలు ఇస్తున్నారు.

మల్హర్‌రావు మండల పరిధి 15 గ్రామాల్లో 16 నర్సరీలు ఏర్పాటు చేశారు. ప్రతి గ్రామంలో 12వేల చొప్పున 1.80లక్షల మొక్కలు పెంచనున్నారు. నర్సరీలను జీపీ కార్యదర్శులు, ఎన్ఆర్జీఎస్ సిబ్బంది పరిశీలిస్తున్నారు.వారితో పాటు, ఎంపీఓ, ఎంపీడీఓలు పర్యవేక్షిస్తున్నారు. నర్సరీలలో మొక్కల పెంపకం పనులు వేగంగా కొనసాగుతున్నాయి. అందుకు అనువైన నేలను ముమ్మరంగా బ్యాగ్ ఫిల్లింగ్ పనులు ఎంపిక చేసుకోవడంతో పాటు, ఆయా నర్సరీలలో మొక్కల లక్ష్యం మేరకు పాలిథిన్ సంచుల్లో మట్టి నింపే కార్యక్రమం పూర్తిచేశారు. మరో వారం రోజుల్లో విత్తనాలు నాటే ప్రక్రియను పూర్తి చేయనున్నట్లు నిర్వాహకులు పేర్కొంటున్నారు. నర్సరీల్లో అవెన్యూ ప్లాంటేషన్‌కు అవసరమైన మొక్కలతోపాటు రైతులకు, రహదారులకు ఇరువైపులా నాటేందుకు పండ్లు, పూల మొక్కలు, వాణిజ్య పరంగా లాభసాటిగా ఉండే విత్తనాలను సిద్ధం చేశారు. నీడనిచ్చే మొక్కలతోపాటు పండ్లు, పూలు, ఉసిరి, చింత, మునగ,జామ, రేగు, దానిమ్మ, సపోటా, నేరేడు, కరివేప,చైనా బాదం, కానుగ, వేప, పచ్చ గన్నేరు, గులాబీ,టేకు,గోరింటాకు, పారిజాతం, వెలగ తదితర మొక్కలను పెంచేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు.

బ్యాగ్ ఫిల్లింగ్ పూర్తి : ఉపాధి ఏపీఓ హరీష్

నర్సరీలలో అవెన్యూ ప్లాంటేషన్కు అవసరమైన మొక్కలతో పాటు, రైతులకు, రహదారులకు ఇరువై పులా నాటేందుకు రకరకాల పండ్లు, పూల మొక్కలు. వాణిజ్య పరంగా లాభసాటిగా ఉండే విత్తనాలను సిద్ధం చేశారు. నీడనిచ్చే మొక్కలతో బ్యాగ్ ఫిల్లింగ్ బ్యాగ్ పూర్తి ప్రతి గ్రామంలో 12 వేలకు తగ్గకుండా మొక్కలు పెంచేందుకు పాలిథిన్ సంచులు సిద్ధం చేశాం. వచ్చే వనమ హెూత్సవంలో మొక్కలు నాటేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నాం.

పర్యవేక్షిస్తున్నాం : శ్యాంసుందర్, ఎంపీడీఓ

12 వేల చొప్పున 15 గ్రామాల్లో 1.80 లక్షల మొక్కలను పెంచడమే లక్ష్యంగా పెట్టుకున్నాం. మట్టి పనులు పూర్తయ్యాయి. వారం రోజుల్లో విత్తనాలు నాటడం పూర్తవుతుంది. జూన్ నాటికి మొక్కలు సిద్ధంగా ఉంచుతాం. అనువైన స్థలాల్లో నాటేందుకు కార్యాచరణ రూపొందిస్తున్నాం.




మూడు ముక్కలుగా ఉన్న జంగాలపల్లి క్రాస్ రోడ్‌ను ఒకటిగా చేయాలి

నవతెలంగాణ - ములుగు

మూడు ముక్కలుగా ఉన్న జంగాలపల్లి క్రాస్ రోడ్‌ను ఒకటిగా చేయాలని జంగాలపల్లి క్రాస్ రోడ్ గ్రామస్తులు డిమాండ్ చేశారు. శుక్రవారం స్థానికంగా వారు విలేకర్లతో మాట్లాడారు. ములుగు మండలం జంగాలపల్లి క్రాస్ రోడ్డును మూడు ముక్కలుగా చేసి అక్కడి ప్రజలకు పరిపాలన సౌలభ్యం లేకుండా చేసి ఇబ్బంది పెడుతున్నారని అన్నారు. గత ప్రభుత్వం ఉన్నపుడు బంజేరిపల్లెను గ్రామపంచాయతీ చేసే తరుణంలో క్రాస్ రోడ్డు కలుపుకొని గెజిట్ నమోదు కాగా ఇక్కడున్న కొంతమంది రాజకీయ నాయకుల ఒత్తిడితో రాత్రికి రాత్రి గెజిట్‌లో ఉన్న క్రాస్ రోడ్‌ను తొలగించారన్నారు. మ్యాపులో లేని కొత్త గడ్డను నమోదు చేసుకొని బంజరు పల్లెను గ్రామపంచాయతీ చేసి క్రాస్‌రోడ్డుకు అన్యాయం చేసినట్టు చెప్పారు. జంగాలపల్లి క్రాస్ రోడ్ పరిధి అంగడి ఆదాయాన్ని దృష్టిలో పెట్టుకొని జంగాలపల్లి ఇంచర్ల. బంజరుపల్లె గ్రామాల నాయకులు, క్రాస్ రోడ్‌ను ప్రత్యేక గ్రామపంచాయతీ చేస్తే వారికి వచ్చే ఆదాయానికి గండి పడుతుందని ఆలోచనలో క్రాస్ రోడ్ గ్రామపంచాయతీ కావడానికి అడ్డుపడుతున్నారు. ఈ విషయాన్ని మంత్రి సీతక్క, ద ృష్టికి గ్రామ ప్రజలు తీసుకపోగా గత ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల కాలేదని చెప్పారు కొత్తగా కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న గ్రామపంచాయతీలలో మీకు న్యాయం చేస్తామని చెప్పారు. కానీ ములుగు జిల్లాలో కొత్తగా గ్రామపంచాయతీ చేస్తున్నట్లు ప్రకటించగా అందులో ములుగు మండలంలో నాలుగు కొత్త గ్రామపంచాయతీలను ప్రకటించారు చింత కుంట చిన్న గుంటూరు పల్లె జగ్గన్నగూడెం శ్రీరాములపల్లి గ్రామపంచాయతీలుగా చేయగా మూడు ముక్కలుగా ఉన్న మూడు గ్రామ పంచాయతీ పాలిస్తున్న క్రాస్ రోడ్లు మాత్రం గ్రామపంచాయతీ చేయకపోవడంతో ఇక్కడున్న ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు దీనిని గమనించి స్థానిక మంత్రి పంచాయతీ రాజ్ శిశు సంక్షేమ గ్రామీణ మంచినీటి సరఫరా శాఖ మంత్రి సీతక్క జంగాలపల్లి క్రాస్ రోడ్డును, గ్రామపంచాయతీ గా చేసి మాకు న్యాయం చేయాలని కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో సామల రమేష్ వీర గొని భాస్కర్ గుండేటి అనిల్ సిరికొండ రమేష్ నాగపురి హరి గౌడ్,గని శెట్టి రాజు దిగువ రాజమల్లు, గట్టు యాదగిరి బొమ్మగాని రాజు భూరం.చేరాలు తదితరులు పాల్గొన్నారు.

మిత్రుడి కుటుంబానికి ఆసరా...

నవతెలంగాణ-టేకుమట్ల



1992-93 పదవ తరగతి బ్యాచ్‌కి చెందిన బోయిని సమ్మయ్య తండ్రి బోయిని లాలయ్య కొద్ది రోజుల క్రితం మరణించారు. విషయం తెలుసుకున్న సమ్మయ్య మిత్రబృందం శుక్రవారం వారి స్వగ్రామం వెలిశాల గ్రామానికి వచ్చి వారి కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో తీగల మహేందర్‌రావు, తోడేటి రవిందర్, బండి రవీందర్, నాంపెల్లి వీరేశం, గంధం రాజనర్సు, కాసగాని మహేందర్,బోయిని తిరుపతి, కర్రె కొంరయ్య, ఎడ్ల కొంరయ్య, శాస్త్రాల సమ్మయ్య, యాంసాని సతీష్, కొండేటి శ్రీను, కొసన మహేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వనముల మధ్యన.... వాగు ఒడ్డున

- నెమళ్లగుట్ట సమ్మక్క జాతర

అరకొర వసతుల నడుమ 15 ఏండ్లుగా జాతర

- ప్రభుత్వ సహాయం కోసం ఎదురుచూపు

నవతెలంగాణ-మంగపేట







పల్లె ప్రజలకు ప్రకతిలోని ప్రతిదీ పూజనీయమే. అది చెట్టైనా... పుట్టైనా మానవ మనుగడకు మూలమైన మట్టైనా... ఈ నేల కోసం, జాతి కోసం పోరాడిన ప్రతి వీరుడు జానపదులకు ఆరాధనీయుడే. అసలు పల్లె అంటేనే జానపదులు జానపదుల హదయాలు. వనదేవతల కొలువునకు నిలయాలు అన్నం పుట్టించే మన్ను వర్షాన్నిచ్చే మిన్నును మొదలుకొని నీడనిచ్చే చెట్ల వరకు ఇలా అన్ని వారికి దేవతా స్వరూపాలే అలా పకతి ఒడిలో పచ్చని వనముల నడుమున వాగు ఒడ్డున నెమళ్ళ గుట్టపై వెలసిందే నెమళ్ళగుట్ట సమ్మక్క సారలమ్మ జాతర. నాలుగు గ్రామాల సరిహద్దు ప్రాంతంగా చెప్పబడే నెమళ్ళ గుట్టపై15 సంవత్సరాలుగా సాగుతున్న వీర వనితల జాతరపై నవతెలంగాణ పాఠకుల కోసం ప్రత్యేక కథనం.

మంగపేట మండల కేంద్రం నుండి సుమారు 8 కిలోమీటర్ల దూరంలో జబ్బోనిగూడెం; కోమటిపల్లి; బిక్షం పేట, నరసాయిగూడెం గ్రామాల సరిహద్దు ప్రాంతమైన నెమళ్ళగుట్టపై రెండేండ్లకు ఒకసారి మాఘశుద్ధ పౌర్ణమికి ఈ జాతర ప్రారంభమై నాలుగు రోజులపాటు సాగుతుందని ప్రధాన పూజారి కుంట్ల నరేష్ తెలిపారు. పచ్చని పంట పొలాల మధ్యన గౌరారం వాగు ఒడ్డున వెలసిన ఈ జాతర పర్యాటకంగా ఆకట్టుకుంటుందనదంలో ఎలాంటి సందేహం లేదు. మేడారం తరహాలోనే గుట్టపై సమ్మక్క సారలమ్మ పగిడిద్దరాజు గద్దెలు ఉన్నాయి. నాగులమ్మ క్షేత్ర పాలకురాలు ఎర్రమ్మ మల్లన్న గద్దెలు విగ్రహాలు అదనపు విశేషాలుగా ఇక్కడకు వచ్చే యాత్రికులను ఆకట్టుకుంటున్నాయి. ఈ జాతరలో గిరిజన సాంప్రదాయాలు ఉట్టిపడతాయి. మొదటి రోజు మండే మెలగడం గుడి కట్టు కట్టడంతో మొదటి రోజు నెమళ్ళ గుట్ట సమ్మక్క జాతర ప్రారంభమవుతుంది రెండవ రోజు పడిగ రూపంలో జోగు తిరగడం కార్యక్రమాన్ని నెమళ్ళ గుట్టకు సరిహద్దు గ్రామాలలో ఘనంగా నిర్వహిస్తారు. కంకవనం ఎదుర్కోలు గంగ స్నానం కార్యక్రమాలు కూడా చేసారు. అనంతరం మూడవరోజు సమీప సూరిపల్లి గుట్ట నుండి మని రూపంలో ఉన్న సమ్మక్క అమ్మవారిని నెమళ్ళగుట్టపై గద్దెకు తీసుకువచ్చి సందర్శకుల సందర్శనం కోసం ప్రతిష్టిస్తారు. కత్తికి బాసికం కట్టి సమ్మక్కకు పగిడిద్దరాజుకు వైభవంగా కళ్యాణం జరిపిస్తారు. నాలుగవ రోజు అమ్మవారు తిరిగి వనప్రవేశం చేయడంతో జాతర ముగుస్తుంది. కాగా పర్యాటకంగా ఈ ప్రదేశం యాత్రికులను ఆకట్టుకుంటున్నప్పటికీ సరియైన సదుపాయాలు లేక అభివద్ధికి ఆమడ దూరంలో ఉండడం ప్రధాన లోపంగా కనిపిస్తుంది.

దారి లేదు నీడ లేదు

పర్యాటకంగా నెమళ్లగుట్ట సమ్మక్క జాతర యాత్రికుల ను ఆకట్టుకుంటున్నప్పటికీ అక్కడికి వెళ్లేందుకు సరైన దారి లేదు అక్కడికి వెళ్లాక ఉందామంటే నిలువ నీడ కూడా కరు వవడంతో నెమళ్ళ గుట్టకు వెళ్లిన యాత్రికులు తీవ్ర ఇబ్బం దులు పడుతున్నారు. పచ్చని పంట పొలాల మధ్య ప్రయా ణం సాగినప్పటికీ గోతులతో గుంతల మయంగా ఉన్న రోడ్డుపై సుమారు 4 కిలోమీటర్లు ప్రయాణించి అక్కడికి చే రుకోవడం నరకప్రాయమే అనిపిస్తుంది. నెమళ్ళ గుట్ట సమ్మ క్క జాతర ప్రధాన పూజారి నరేష్ గ్రామస్తుల సహకారంతో కొంత వరకు తాగు నీటి వసతిని కల్పించడం తాగడానికి నీళ్లైన ఉన్నాయనే ఊరటనిస్తుంది. ప్రక తి శోభతో పచ్చని పంటలు, వనముల మధ్య వాగు చెంతనే ఉన్న నెమళ్ళ గుట్టపై ప్రభుత్వం ద ష్టి సారించి అభివ ద్ధి చేస్తే పర్యా టకంగా ఈ ప్రాంతం మరింత అభివృద్ధి చెందుతుందని స్థానికులు కోరుతున్నారు.

రోడ్డు వేసి షెడ్లు నిర్మించాలి

నెమళ్ళ గుట్టకు రావాలంటే బోరు నరసాపురం నుంచి జబ్బుని గూడెం మీదుగా సుమారు 6 కిలోమీటర్లు ప్రయాణించాలి. ఇందులో కనీసం నాలుగు కిలోమీటర్లు రోడ్డు గుంతలు పెద్ద పెద్ద గోతులతో ఉండి ప్రయాణానికి ఏమాత్రం అణువుగా లేదు. దీంతో కాలినడకనే యాత్రికులు ఇక్కడికి చేరుకోవాల్సి వస్తుంది. వచ్చిన యాత్రికులు సేద తీరడానికి సరైన షెడ్లు లేకపోవడంతో ఇబ్బందులు పడుతున్నారు. ఈ విషయంలో సంబంధిత అధికారులు మంత్రి సీతక్క ప్రత్యేక చొరవ తీసుకుని వీర వనితల జాతర జరుగుతున్న నెమళ్ళ గుట్టకు రోడ్డు ను వేయడంతో పాటు నీడ కోసం షెడ్లను నిర్మించాలి.

-కుంట్ల నరేష్ నెమళ్ళ గుట్ట ప్రధాన పూజారి

అర్హులకు ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలి

- డీవైఎఫ్ఐ జిల్లా నాయకులు మాటూరి సతీష్

నవతెలంగాణ-రేగొండ



అర్హులైన ఇల్లు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలని డీవైఎఫ్ఐ జిల్లా నాయకులు మాటూరి సతీష్ డిమాండ్ చేశారు. శుక్రవారం రేగొండ మం డలం కోటంచ గ్రామంలో డీవైఎఫ్ఐ మండల కన్వీనర్ బోగిరి నితిన్ ఆధ్వర్యం లో సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా సతీష్ మాట్లాడుతూ పార్టీలకు అతీ తంగా కాంగ్రెస్ ప్రభుత్వం అర్హులైన వారికి ప్రభుత్వ పథకాలు అందజేయాలని, చాలామంది నిరుపేదలకు ఇండ్లు లేక ఇబ్బందులు పడుతున్నారని గత బీఆర్ఎస్ ప్రభుత్వం డబుల్ బెడ్ రూములు ఇస్తామని మోసం చేసిందని గుర్తు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను మోసం చేయకుండానే నిరుపేదలైన ఇల్లు లేని పేద లకు ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలని, ప్రభుత్వం నిర్వహిస్తున్న సర్వే పారదర్శకంగా నిర్వహించాలని కోరారు. రేషన్ కార్డులు ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలు నిరుపేదలకు చేరేలా సర్వే జరగాలని, పేదలకు న్యాయం జరిగే విధంగా కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డీవైఎఫ్ఐ మండల కన్వీనర్ బోగిరి నితిన్, నాయకులు పెండెల రాజు, రాజకుమార్, అఖిల్, పాణి, శివ, రమేష్ పాల్గొన్నారు.

యువకుల హక్కుల కోసం ఏఐవైఎఫ్ ఉద్యమం

- జిల్లా ప్రధాన కార్యదర్శి వేముల శ్రీకాంత్

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్



యువకుల హక్కులకై ఏఐవైఎఫ్ ఉద్యమిస్తుందని ఏఐవైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి వేముల శ్రీకాంత్ అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలో రావి నారా యణరెడ్డి భవన్‌లో ఏఐవైఎఫ్ రాష్ట్ర సమితి ముద్రించిన నూతన సంవత్సర క్యా లెండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ మాట్లాడుతూ.. కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తానని చెప్పి మాట త ప్పిందని మండిపడ్డారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఇంటికో ఉద్యోగం నిరుద్యో గులకు నిరుద్యోగ భృతి ఇవ్వక జీవితాలతో చెలగాటం ఆడుకున్నారని అన్నారు. నూతనంగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం జాబ్ క్యాలెండర్ విడుదల చేసిందని, కానీ ఉద్యోగాల భర్తీ లో జాప్యం చేస్తుందని ఆవేదన వ్యక్తం చేసారు. కొత్తగా వచ్చి న రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఉద్యోగాలన్నీ భర్తీ చేసి నిరుద్యోగ సమస్య నుండి యువతను కాపాడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ పట్టణ కార్యదర్శి సోతుకు ప్రవీణ్ కుమార్, మాజీ ఏఐవైఎఫ్ నాయకులు క్యాతరాజు సతీష్, నేరెళ్ల జోసఫ్, కూనూరి భగత్, పంగ మహేందర్, జోగేష్, తదితరులు పాల్గొన్నారు.



నేడు సన్నాహక సభ : ప్రజాసంఘాలు

నవతెలంగాణ - ములుగు

మాదిగ మాదిగేతర కులాల హక్కులు, సమాన వాటా కోసం ఫిబ్రవరి 7 న హైదరాబాద్‌లో జరిగే వెయ్యి గొంతులు లక్ష డప్పులు మాదిగల మహా సంస్కృతిక ప్రదర్శన సన్నాహక కార్యక్రమాల్లో భాగంగా నేడు ఉదయం 10 గంటలకు ములుగు జిల్లా కేంద్రంలో జరిగే సన్నాహక సభ కార్యక్రమానికి మహాజన నేత మందకృష్ణ మాదిగ హాజరు కానున్నారు. ఈ కార్యక్రమం కోసం జిల్లాలలో ఉన్న వివిధ ప్రజా సంఘాల నాయకులు సంఘీభావంగా సభాస్థలిని పరిశీలించారు. రేపు ఉదయం 10 గంటలకు ప్రారంభం కనున్న ఈ సభ కార్యక్రమానికి అందరం తరలివస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రజాసంఘాల జేఏసీ అధ్యక్షులు ముంజల బిక్షపతిగౌడ్, చాకలి హక్కుల పోరాట సమితి నాయకులు సారంగపాణి, విశ్వకర్మ సంఘ నాయకులు బ్రహ్మాచారి, బీసీ కల్చరల్ ఫోరం జిల్లా నాయకులు శంకర్ పటేల్, రాష్ట్ర కళా నాయకులు గోల్కొండ బుచ్చన్న, జిల్లా నాయకులు రేలా కుమార్, ఎంఎస్పీ జాతీయ నాయకులు ఇరుగు పైడి మాదిగ, ఎస్ఎస్పి జిల్లా అధ్యక్షులు శ్యాంబాబు, ప్రభు తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ మండల నాయకుల పరామర్శ

నవతెలంగాణ-టేకుమట్ల

టేకుమట్ల మండలం దుబ్యాల గ్రామంలో బీఎస్పీ నాయకులు సంగి రవి తండ్ర రత్నం అనారోగ్యంతో మరణించారు. బాధిత కుటుంబాన్ని బీఆర్ఎస్ నాయకులు శుక్రవారం పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. అదే గ్రామానికి చెందిన బిళ్లకంటి రమణమ్మ ఇటీవల మృతి చెందగా బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు సట్ల రవిగౌడ్, మండల ప్రధాన కార్యదర్శి ఆకునూరీ.తిరుపతి, మండల నాయకులు ఆది రఘు, బండెల నరేష్, మారం లింగా రెడ్డి, ఉద్దామారి మహేష్, పొన్నం చెంద్రయ్య, గువ్వడి.లక్ష్మణ్, స్థానిక మాజీ సర్పంచ్ బిళ్ళకంటి ఉమేందర్ రావు,గ్రామ కమిటీ అధ్యక్షుడు బంగారి,స్థానిక నాయకులు పాల్గొన్నారు.



తెలంగాణ రాష్ట్ర రవాణాశాఖ డైరెక్టర్ వసంత శ్రీనివాస్‌కు సన్మానం

నవతెలంగాణ - ములుగు

తెలంగాణా రాష్ట్ర రవాణాశాఖ డైరెక్టర్‌గా నియమితులైన వసంత శ్రీనివాస్‌ను ములుగు ఆర్టిఓ శ్రీనివాస్ ఆయన ఆఫీసులో శుక్రవారం పుష్పగుచ్ఛం అందించి సత్కరించారు. రవాణాశాఖ విధులను తెలుసుకున్న తెలంగాణ రాష్ట్ర రవాణాశాఖ డైరెక్టర్ వసంత శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ ఏటూరు నాగారం మండల నాయకులు, ఆర్టీవో అధికారులు సత్కరించారు. ఈ కార్య క్రమంలో జిల్లా పార్టీ కార్యదర్శి గుడ్ల దేవేందర్, జిల్లా పార్టీ అధికార ప్రతినిధి ముక్కెర లాలయ్య, జిల్లా యూత్ కార్యదర్శి ఎండీ గౌస్ పాషా తదితరులు పాల్గొన్నారు.

ఏటూరునాగారం ఐటిడిఏ :

నూతనంగా రాష్ట్ర రోడ్డు రవాణాశాఖ డైరెక్టర్‌గా నియమితులైన వసంత శ్రీనివాస్‌ను శుక్రవారం మండల కేంద్రంలో జిల్లా రోడ్డు రవాణా శాఖ అధికారి శ్రీనివాస్ సన్మానించారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ జిల్లా, మండల నాయకులు చిటమట రఘు, గుడ్ల దేవేందర్, గౌస్‌పాషా, ముక్కెర లాలయ్యలు కలిసి ఆర్టీఓ శ్రీనివాస్ కూడా సన్మానించారు. రోడ్డు భద్రతపై పలువురు సూచనలు, సలహాలు చేశారు.



నర్సాపూర్ ఎల్ఎఫ్ఎల్ హెచ్ఎం మృతి

- అంత్యక్రియల నిమిత్తం రూ. 30 వేలు ఆర్థికసాయం

నవతెలంగాణ-తాడ్వాయి

మండలంలోని నర్సాపూర్ ఎల్ఎఫ్ఎల్ హెచ్ఎం కొర్నిబెల్లి లక్ష్మీనారాయణ అనారోగ్యంతో మృతిచెందడంతో స్థానిక మండల విద్యాశాఖ అధికారితోపాటు స్కూల్ కాంప్లెక్స్ హెడ్మాస్టర్‌లు అంత్యక్రియల నిమిత్తం రూ. 30000 మృతుని కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా పలువురు ఉపాధ్యాయ సంఘాల నాయకులు మాట్లాడుతూ.... లక్ష్మీనారాయణ సేవలు మరువలేనివని వి ద్యాభివృద్ధికి అనేక కార్యక్రమాలు సేవలు అందించాలని ఆయన ఆకస్మిక మరణం తీరని లోటని పలువురు సంతాపం వెలిబుచ్చారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యా యులు మండల విద్యాశాఖ అధికారి రేగ కేశవరావు, స్కూల్ కాంప్లెక్స్ ప్రధానో పాధ్యాయులు బాణాల సుధాకర్, ఉపాధ్యాయులు, రాజేష్, యాపా హనుమంతు, అర్రేం బుచ్చయ్య, రేగా నరేంద్ర కుమార్, కిరణ్ కుమార్, పిఆర్‌టియు మండల కమిటీ అధ్యక్షుడు నారాయణరావు, మండల విద్యా వనరుల కేంద్రం ఎంఐఎస్ కోఆర్డినేటర్ నీలం బాబు, కంప్యూటర్ ఆపరేటర్ కోగిల సారయ్య, ఉపాధ్యాయు లు, వివిధ ఉపాధ్యాయ సంఘాల నాయకులు పాల్గొని సంతాపం ప్రకటించారు.

ఆర్టిఐ, క్యాలెండర్ ఆవిష్కరణ

- హాజరైన కాటారం డీఏఓ బ్రహ్మేశ్వర్ రావు

నవతెలంగాణ-మల్హర్‌రావు/కాటారం

కాటారం సబ్ కలెక్టర్ కార్యాలయంలో యునైటెడ్ ఫోరం ఫర్ ఆర్టిఐ,(యుఎఫ్) 2025 నూతన సంవత్సర క్యాలెండర్‌ను డీఏఓ బ్రహ్మేశ్వర్ రావు శుక్రవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డీఈఓ మాట్లాడారు సమాచార హక్కు చట్టం ప్రజల చేతిలో వజ్రాయుధంగా పనిచేస్తుందని, అవినీతి అక్రమాలకు బయటికి తీసేందుకు ఆయుధంగా, ఉపయోగపడు తుందని, పాలనలో పారదర్శకత, అధికారులు జవాబుదారుతన ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో యునైటెడ్ ఫోరం ఫర్ ఆర్టిఐ కాటారం సబ్ డివిజన్ కన్వీనర్ చింతల కుమార్ యాదవ్, కమిటీ సభ్యుడు బూడిద రాజ సమ్మయ్య, సీనియర్ అసిస్టెంట్ ఉదయ్ పాల్గొన్నారు.



ఉచిత శిక్షణను ఉపయోగించుకోవాలి

- జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి శైలజ

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

తెలంగాణ రాష్ట్ర వెనుకబడిన తరగతుల ఉద్యోగ, నైపుణ్య అభివృద్ధి శిక్షణా కేంద్రం (బిసి స్టడీ సర్కిల్), ఆర్ఆర్ బిఎస్ఎస్సి బ్యాంకింగ్ పరీక్షకు బ్యాంకింగ్ రిక్రూట్మెంట్ ఫౌండేషన్ కోర్సు కోసం 100 రోజుల ఉచిత శిక్షణ ఇవ్వనున్నట్లు శుక్రవారం జిల్లా వెనకబడిన తరగతుల అభివృద్ధి అధకారి టి శైలజ ఒక ప్రకటనలో తెలిపారు. అర్హత గల అభ్యర్థులు www.tgbcstudycircle.cgg.gov.in ఆన్‌లైన్ ద్వారా ఈనెల 20వ తేదీ నుండి ఫిబ్రవరి 9వ తేదీ వరకు దరఖాస్తు చేసుకోవచ్చని సూచించారు. తల్లిదండ్రుల ఆదాయం గ్రామీణ ప్రాంతాలో రూ.1, 50,000, పట్టణ ప్రాంతాల్లో రూ.2,00,000 మించకూడదని ఎంపిక విధానం ఇంటర్మీడియట్, డిగ్రీ పరీక్షలో పొందిన మార్కుల ఆధారంగా రిజర్వేషన్ నియమం ప్రకారం ఉంటుందని స్పష్టం చేశారు. అర్హత గల అభ్యర్థులకు సర్టిఫికెట్ వెరిఫికేషన్ ఫిబ్రవరి 12 నుండి 14 వరకు ఉంటుందని, ఫిబ్రవరి 15వ తేదీ నుండి ఉచిత శిక్షణ ప్రారంభం అవుతుందని ఆమె తెలిపారు. మరిన్ని వివరాలకు 0870-2571192, 040-24071178 నెంబర్లను సంప్రదించాలని కోరారు.

ల్యాబ్ టెక్నీషియన్స్ (ఫ్లెబోటమిస్ట్) ఉద్యోగానికి దరఖాస్తులు ఆహ్వానం

- జిల్లా ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ అధికారి చంద్రకళ

నవతెలంగాణ - ములుగు

సిఎస్సి హెల్త్ కేర్ వెల్‌నెస్ సర్వీసెస్ సంస్థలో ల్యాబ్ టెక్నీషియన్స్ (ఫ్లెబోటమిస్ట్) ఉద్యోగానికి అర్హులైన అభ్యర్థుల నుండి దరఖాస్తులు ఆహ్వానించడం జరుగుతుందని జిల్లా ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ అధికారి చంద్రకళ శుక్రవారం తెలిపారు. తెలంగాణ భవన నిర్మాణ కార్మిక సంక్షేమ బోర్డులో రిజిస్టర్ అయిన కార్మికులకు ఉచిత వైద్య పరీక్షలు చేసేందుకు ఎంఎల్టి, డీఎంఎల్టి, జియన్ఎం, ఏఎన్ఎం, డిగ్రీ కోర్సు చేసిన వారు అర్హులని అన్నారు. జనవరి 18న జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ముఖాముఖి పరీక్షలు నిర్వించనున్నట్లు జిల్లాలోని నిరుద్యగ యువత ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని తెలిపారు. ఈ పరీక్షలకు హాజరయ్యే వారు తమ ఒర్జినల్ సర్టిఫికెట్స్ బ్యాంక్ ,పాన్, ఆధార్, ఫొటోస్ తీసుకొని ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు నిర్వహిస్తారని తెలిపారు. వివరాల కోసం జిల్లా మేనేజర్ , డివిజనల్ మేనేజర్ , హెచ్ఆర్ 94408446172, 9949221105, 9652076728 నంబర్లలో సంప్రదించాలని ఆమె తెలిపారు.

సద్వినియోగం చేసుకోవాలి

- వరంగల్ 2 డిపో డీఎం వి జ్యోత్స్న

నవతెలంగాణ - ములుగు

ములుగు జిల్లా పరిధిలో శనివారం (నేడు)జరిగే డయల్ యువర్ డియం టిజిఆర్ టిసి డయల్ యువర్ ఆర్టీసీ కార్యక్రమం నేడే దిగ్విజయం చేయాలని వరంగల్ 2 డిపో ఆర్టీసీ డిఎం వి జ్యోత్స్న శుక్రవారం కోరారు. నేడు శనివారం మధ్యాహ్నం 11 గంటల నుండి 12గంటల వరకు టిజిఆర్‌టిసి వరంగల్ 2 డిపో నందు డయల్ యువర్ ఆర్టిసీ డీఎం కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని, ములుగు జిల్లా పరిధి ప్రయాణికులు 7382425150 నెంబర్‌కు ఫోన్ చేసి సమస్యలతోపాటు సలహాలు సూచనలు తెలియజేయవచ్చని తెలిపారు. ఈ అవకాశం సద్వినియోగం చేసుకోవాలని డిపో మేనేజర్ వి జ్యోత్స్న తెలిపార్చు

నేడు డయల్ యువర్ డిపో

- బస్ డిపో మేనేజర్ ఇందు

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

నేడు డయల్ యువర్ డిపో ఫోన్ ఇన్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని భూపాలపల్లి బస్ డిపో మేనేజర్ ఆమంచ ఇందు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. భూపాలపల్లి డిపో పరిధిలోని వివిధ మండలాలకు చెందిన ప్రజలకు వ్యాపారస్థులకు, ఉద్యోగులు నేడు శనివారం 12గంటల నుండి 1గంటల వరకు ప్రజలు, వ్యాపారస్తులు, ఉద్యోగులు, విద్యార్థులు 9959226707కు డయల్ చేసి ఆర్టీసీ అభివృద్ధి అమూల్యమైన సలహాలు అందజేసి సహకరించాలని డిపో మేనేజర్ తెలిపారు.

ఎమ్మెస్పీ మండల అధ్యక్షులుగా సమ్మరాజు

నవతెలంగాణ-మహదేవపూర్

ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి లక్ష డప్పులు వెయ్యి గొంతుకల మహదేవపూర్ మండల కమిటీ అధ్యక్షులుగా ఇరుగురాల సమ్మరాజు మాదిగను జయశంకర్ భూపాలపల్లి జిల్లా కళా మండల అధ్యక్షులు బోనపాకల కుమార్ మండల అధ్యక్షులుగా శుక్రవారం ఏకగ్రీవంగా ప్రకటించారు. మహదేవపూర్ మండల కేంద్రంలో లక్ష డప్పులు కళానాయకుల సమావేశం శుక్రవారం జరిగింది. అధ్యక్షులుగా ఇరుగురాల సమ్మరాజును, ఉపాధ్యక్షులుగా అట కాపురం రాజేష్, కార్యదర్శిగా మంచినీళ్ల మధును ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఫిబ్రవరి 7న హైదరాబాదులో జరిగే లక్ష డప్పులు వెయ్యి గొంతుల కార్యక్రమంకు మాదిగ, మాదిగ ఉప కులాల నాయకులందరూ పాల్గొని సభను విజయవంతం చేయాలని జిల్లా అధ్యక్షులు కుమార్ మాదిగ విజ్ఞప్తి చేశారు.

సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే

నవతెలంగాణ-భూపాలపల్లి



సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జయశంకర్ భూపాల పల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే సూచించారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లా డుతూ... ఇటీవల వివిధ ప్రభుత్వ ఏజెన్సీల పేరుతో డిజిటల్ అరెస్ట్ పేరుతో సైబర్ నేరగాళ్లు ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తున్నారని, డిజిటల్ అరెస్ట్ అనే ది ఉండదని అన్నారు. ప్రజలు ఎవరూ డిజిటల్ అరెస్టును నమ్మవద్దని తెలిపా రు. సైబర్ నేరగాళ్లు లాటరీలు, రివార్డులు, జాబ్స్, కమీషన్లు, డిస్కౌంట్లు,వివిధ రకాల పేరుతో సులభంగా డబ్బు సంపాదించుకోవచ్చని ఆశచూపి మోసం చేస్తున్నారని, మొబైల్‌కు వచ్చిన ఓటీపీ ఎవరికి చెప్పొద్దన్నారు. గుర్తు తెలియని వ్యక్తులు పంపిన లింకులను ఎట్టి పరిస్థితుల్లో క్లిక్ చేయొద్దని అన్నారు. అధికారిక వెబ్‌సైట్లను మాత్రమే ఉపయోగించుకోవాలని సూచించారు.సామాజిక మాధ్యమాల్లో వ్యక్తిగత విషయాలు అప్‌లోడ్ చేయొద్దన్నారు. ప్రభుత్వ దర్యాప్తు సంస్థల పేరుతో ఎవరైనా వీడియో కాల్‌లో భయపడితే పోలీసులను సంప్రదించాలన్నారు. సైబర్ నేరాలపై తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి గ్రామాల్లో, పాఠశాలలు, కళాశాలల్లో జిల్లా పోలీ సులు అవగాహన కల్పిస్తున్నారని తెలిపారు. సైబర్ నేరాల బారిన పడితే వెంటనే 1930 టోల్‌ఫ్రీ నెంబర్‌కు సమాచారం ఇస్తే 24 గంటల్లో డబ్బు తిరిగి వచ్చే అవ కాశం ఉందని సైబర్ నేరానికి గురైతే పోలీసులను ఆశ్రయించాలని ఎస్పీ సూచించారు.




మరణం లోనూ వీడని స్నేహబంధం

నవతెలంగాణ-తాడ్వాయి

వారు ఇద్దరు ప్రాణ స్నేహితులు... కాగా అనారోగ్యానికి గురై ఒకరు రాత్రి, ఒకరు తెల్లవారు జామున ఇద్దరు మృతిచెందారు. వివరాల్లోకెళ్తే.... తాడ్వాయి మండలం కామారం(పిటి) గ్రామానికి చెందిన కొర్నెబెల్లి లక్ష్మీనారాయణ(52) నర్సాపూర్ పిఏ గ్రామంలో ఎల్ఎఫ్ఎల్‌హెచ్ఎం విధులు నిర్వహిస్తున్నారు. అతని మిత్రుడు తాటి నరసయ్య(50) గంగారం గ్రామంలో రైతుగా జీవిస్తున్నాడు. వీళ్ళిద్దరూ మంచి మిత్రులు. కొర్నెబెల్లి లక్ష్మీనారాయణ ప్రతిరోజు ఉదయం గంగారం మీది నుండే నర్సాపూర్ స్కూల్‌కు వెళ్లాలి. వీరి ద్దరూ కలుసుకొని యోగక్షేమాలు మాట్లాడుకుంటారు. కాగా వీరి ద్దరూ ఉన్నట్టుండి అనారోగ్యం పాలై కొర్నెబెల్లి లక్ష్మీనారాయణ (టీచర్), 16న గురువారం సాయంత్రం మృతిచెందగా, తాటి నర్సయ్య(రైతు) ఉదయం 8 గంటలకు మృతిచెందాడు. ఇ 8 గంటల వ్యవధిలోనే ఇద్దరు మృతి చెందడంతో వారి గ్రామాలలో బంధువులు, గ్రామస్తులు కన్నీరు మున్నీరయ్యారు.

ప్రమాదవశాత్తు ట్రాక్టర్‌ను ఢీకొట్టిన కారు

నలుగురికి తీవ్రగాయాలు

నవతెలంగాణ-ఏటూరునాగారం ఐటీడీఏ



ప్రమాదవశాత్తు ట్రాక్టర్‌ను కారు ఢీకొట్టిన ఘటనలో నలుగురికి తీవ్ర గాయాలైన ఘటన ఏటూర్‌నాగారం మండలం చిన్నబోయినపల్లి-తాడ్వాయి మధ్య 163 జాతీయ రహదారిపై శుక్రవారం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకా రం... మండల కేంద్రానికి చెందిన మాజీ కోఆప్షన్ సభ్యుడు ఖలీల్ పాషా తండ్రి మరణించాడు. బంధువులు అతన్ని చూడటానికి చె న్నారావుపేట మండలం జల్లిగ్రామం నుంచి కారులో వెళు న్నారు. చిన్నబోయినపల్లి సమీపంలోని చింతలమోరి వద్ద కన్నాయిగూడెం మండలం చిట్యాల నుంచి మడప రాంబాబు అనే వ్యక్తి ట్రాక్టర్ పై మేడారం వైపు వెళ్తున్నాడు. ఈ క్రమంలో ట్రాక్టర్‌కు సడన్‌గా బ్రేక్‌లు పడగా కారుకు ఒకేసారి అడ్డం తిరిగింది. వేగంగా వస్తున్న కారు ట్రాక్టర్ మధ్యభాగాన్ని ఢీకొట్టింది. దీంతో కారు, ట్రాక్టర్ రెండు వాహనాలు నుజ్జు నుజ్జు అయింది. కారులో ప్రయాణిస్తున్న ఆశా బీకి రెండు కాళ్లు విరిగిపోగా, మహ బూబ్‌పాషాకు కంటి ఎముక, కాలు విరిగింది. అలాగే మరో వ్యక్తి యాకూబ్ బీ అపస్మారకస్థితికి చేరుకుంది. ట్రాక్టర్ డ్రైవర్ రాంబాబు తలకు గాయమైంది. ఈ సం ఘటనను పోలీసులు పరిశీలించి వివరాలు సేకరిస్తున్నారు. క్షత గాత్రులను అంబులెన్స్‌లో సామాజిక ఆస్పత్రికి తరలించారు.

ఎస్సై సుధాకర్‌కు బీఆర్ఎస్ సన్మానం

నవతెలంగాణ-టేకుమట్ల



టేకుమట్ల మండలం నూతన ఎస్ఐ దాసరి సుధాకర్‌ను శుక్రవారం బీఆర్ఎస్ మండల నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్య క్షుడు సట్ల రవిగౌడ్, ప్రధాన కార్య దర్శి ఆకునూరు తిరుపతి, మాజీ ఎంపీటీసీ ఆది రఘు, పింగిలి వెంకటేశ్వర్ రెడ్డి, మాజీ ఎంపీపీ బందెల నరేష్, మాజీ సర్పంచులు ఉద్దమారి మహేష్, పొన్నం చం ద్రయ్య, నేరెళ్ల శ్రీనివాస్‌గౌడ్, చదువు మహేందర్ రెడ్డి, పీఏసీఎస్ మాజీ డైరెక్టర్ మారం లింగారెడ్డి, టేకుమట్ల గ్రామశాఖ అధ్యక్షుడు నిమ్మల స్వామి, గిరవెన భాస్కర్, పెర్కారి నర్సింగరావు, తదిత రులు పాల్గొన్నారు.

ఈనెల 21న చలో హైదరాబాద్ : టీఏజీఎస్

నవతెలంగాణ-మహదేవపూర్



ఆదివాసీల సమస్యల పరిష్కారానికి ఈనెల 21న ఛలో హైదరాబాద్ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం(టీఏజీఎస్) జిల్లా ప్రధాన కార్య దర్శి పోలం రాజేందర్ తెలిపారు. శుక్రవారం కాటారం మండలంలోని మద్దులపల్లి గ్రామంలో జిల్లా కమిటీ సమావేశం జిల్లా కమిటీ సభ్యులు మద్దుకూరి శ్రీను అధ్య క్షతన జరిగింది. ఈ సందర్భంగా రాజేందర్ మాట్లడుతూ.. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ఆదివాసీ వ్యతిరేక విధానాలను నిరసిస్తూ 21న చలో హైదరాబాద్ ఇందిరా పార్క్ ఎదుట జరిగే మహాగర్జనను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు .కేంద్ర ప్రభుత్వం ఉద్యోగాలలో ఆదివాసీల రిజర్వేషన్ తొలగింపునకు వ్యతిరేకంగా, ఆదివాసి చట్టాల ను అమలు చేయాలని, ఆదివాసీల అభివృద్ధి, విద్య, వైద్యం, భూములకు పట్టాలు, ఉద్యోగ కల్పన, బ్యాక్‌లాగ్ పోస్టులను భర్తీ చేయాలని కోరారు. కేంద్ర బీజేపీ ప్రభుత్వ పాలనలో ఆదివాసీ హక్కులను కాలరాయడం, ఆదివాసీ చట్టాలను నీరుగార్చడం, ఆదివాసీలను అడవి నుండి, భూమి నుండి నిరాశ్రయులను చేయడం, నూతన అటవీ చట్టం తీసు కువచ్చి ఆదివాసీల గ్రామసభ 1/70, 5వ, 6వ షెడ్యూల్ హక్కులను కాలరాస్తుందన్నారు. ప్రభుత్వ రంగ సంస్థల్లో కొత్త ఉద్యోగాలు ప్రైవేట్ ఏజన్సీల ద్వారా ఉద్యోగాల భర్తీ చేపట్టడంవల్ల ఎస్టీ రిజర్వేషన్ అమలు కావడం లేదన్నా రు. ఫలితంగా గిరిజన యువత నష్టపోతుందన్నారు. రాష్ట్రంలో గిరిజన జనాభా 9.8శాతం ఉందని, ఉద్యోగాల కల్పనలో కేవలం 4శాతం మాత్రమే అమలు చేస్తున్నారని అన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం పోడు భూములకు హక్కు పత్రాలు 40 శాతం మాత్రమే ఇచ్చిందని, ఇంకా 60 శాతం ఇవ్వాల్సి ఉందని, సాగుదారులకు హక్కు పత్రాలు ఇవ్వాలన్నారు. రైతు రుణమాఫీ వేలమంది ఆదివాసీలకు కాలేదని, రైతు భరోసా ఇవ్వకుండా కొర్రీలు పెడుతుందని అన్నారు. పోడు పట్టాలు మంజూరు చేసి రైతు భరోసా రైతుబంధు అందించాలన్నారు. తునికాకు సేకరణ జర పాలని, తునికాకు కల్లాలను యూనిట్ల నుండి తొలగించే ఆలోచన విరమించుకోవాలని, తదితర సమస్యలు పరిష్క రించాలని డిమాండ్ చేశారు. సంఘం జిల్లా కమిటీ సభ్యులు తరంగా శ్రీను పెద్దిశేఖర్, తిరుమల రాంబాబు, గుండపు పోచయ్య తదితరులు పాల్గొన్నారు.

విధిగా హెల్మెట్లు ధరించాలి : ఏఎస్పీ



నవతెలంగాణ-ఏటూరునాగారం ఐటీడీఏ

ద్విచక్ర వాహనదారులు విధిగా హెల్మెట్ ధరించి ప్రాణా లను కాపాడుకోవాలని ఏటూరునాగారం ఏఎస్పీ శివం ఉపా ధ్యాయ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో రోడ్డు భద్రత వారోత్సవాల్లో భాగంగా బైక్ ర్యాలీని నిర్వహించారు. ఏఎస్పీ జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. ర్యాలీలో పోలీసులు, వాహనదారులు, ఆటో డ్రైవర్లు ద్విచక్ర వాహనాలపై ఏటూరు నాగారం నుంచి ఐటీడీఏ వరకు నిర్వహించారు. అనంతరం హెల్మెట్లను ఉచితంగా ఏఎస్పీ పంపిణీ చేశారు.మద్యం సేవించి వాహనాలు నడపకుండా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని అన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణకు యువత ద్విచక్ర వాహన దారులు సహకరించాలన్నారు.కారు డ్రైవింగ్ చేసే సమయంలో సీటు బెల్ట్ ధరించాలన్నారు. రోడ్డుకు ఇరువైపులా పలువురు వ్యాపారస్తులు రోడ్డును ఆక్రమించుకొని ఫ్లెక్సీలు, వాల్ పోస్టర్లు, రోడ్లపై చిన్నచిన్న బడ్డీ కోట్లు ఏర్పాటు చేయడం ద్వారా రోడ్డు ప్రమాదాలకు కారణమవుతున్నాయని అన్నారు. వాటిని తొల గించడానికి చర్యలు చేపడుతామన్నారు. సీఐ అనుముల శ్రీని వాస్, ఎస్సై తాజొద్దీన్, రోడ్డు రవాణాశాఖ డైరెక్టర్ వసంత శ్రీని వాస్, ఇర్సవడ్ల వెంకన్న, చిటమట రఘు, వావిలాల ఎల్లయ్య, ముక్కెర లాలయ్య, వావిలాల నర్సింగరావు, వీసం నర్సయ్య తాజ్ తదితరులు పాల్గొన్నారు.

విదేశీయుడితో అవగాహన

జాతీయ రహదారిపై సైకిల్ యాత్రకు వచ్చిన సిక్కిం దేశ స్తుడు మిలన్‌సుబ్బా హెల్మెట్ ధరించడంతో అతడిని చూపిస్తూ హెల్మెట్ ధరించి యాత్ర చేస్తున్నాడని, ఇతడిని అందరు ఆదర్శంగా తీసుకోవాలని ఏఎస్పీ ప్రజలకు వివరించారు. 15 రా ష్ట్రాలను ఇప్పటి వరకు సైకిల్‌యాత్ర హెల్మెట్ ధరించి చేశార న్నారు. అలాగే ఏటూరునాగారం చెందిన ప్రభుత్వ ఉపాధ్యాయు డు, మిమిక్రీ ఆర్టిస్ట్ కోడి వెంకట్ గతంలో హెల్మెట్ లేకపోవడం జరిగే నష్టాలపై షార్ట్‌ఫిలిం తీశారని ప్రజలకు గుర్తు చేశారు. స్వీయ రక్షణ మనకు ఎంతో అవసరం అన్నారు. సివిల్, సీఆర్‌పీ ఎఫ్ పోలీసులు, కాంగ్రెస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



జిల్లా గ్రంథాలయ ఉద్యోగుల సమావేశం

నవతెలంగాణ - ములుగు

ములుగు జిల్లా కేంద్ర గ్రంథాలయ కార్యాల యంలో అన్ని మండలాల గ్రంథాలయాల ఉద్యో గులతో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ భానోత్ రవిచందర్ శుక్రవారం సమావేశం ఏర్పాటు చేసి కావాలసిన సదుపాయాలు అడిగి తెలుసుకు న్నారు. రాష్ట్ర చైర్మన్ రియాజ్‌తో చర్చించి సదు పాయాలు ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. అనంతరం జిల్లా కేంద్ర గ్రంథాలయంలో అభి వృద్ధి పనుల్లో భాగంగా టాయిలెట్స్ నిర్మాణం కోసం ముగ్గు పోశారు. మంత్రి సీతక్క, జిల్లా కలెక్టర్ దివాకర్, పనులకు సహకారిస్తున్న వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. వారి సహకా రంతో జిల్లా గ్రంథాలయాల్లో మరెన్నో అభివృద్ధి పనులు చేస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్ర మంలో జిల్లా గ్రంథాలయ ఉద్యోగులు, పాఠ కులు, యువకులు, తదితరులు పాల్గొన్నారు.

బాధితుడికి పోలీసులు, రెవెన్యూ అధికారులతో ఇబ్బందులు

ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం

నవతెలంగాణ-మహదేవపూర్

జయశంకర్-భూపాలపల్లి జిల్లా కాటారం మండలం గారేపల్లి గ్రామంలో ఎస్సీ పొట్ట పోచయ్యకు చెందిన భూ సమస్య సివిల్ అయినప్పటికీ, పోచయ్య కుటుంబాన్ని వేధింపు లకు గురి చేస్తున్న బీసి వంగల సుదర్శన్‌కు, ఓదెల సదయ్యకు కాటారం పోలీసులు వత్తాసు పలుకుతూ అనేక ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం ఆరోపించింది. ఈ విషయమై నేషనల్ ఎస్సీ కమిషన్ సభ్యులు వడ్డేపల్లి రామ్‌చందర్‌కు ఫిర్యాదు చేసినట్టు రాష్ట్ర నాయకత్వం తెలిపింది. శుక్రవారం కాటారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆల్ ఇండియా అంబేద్కర్ యు వజన సంఘం మండల అధ్యక్షులు రామగిరి రాజు మాట్లా డారు. పోతుల వాయి గ్రామ శివారు సర్వేనెంబర్ 254 /2లో 2006లో అప్పటి కలెక్టర్ రెవెన్యూ అధికారులు ఆర్థికంగా వెనుకబడి ఉన్న పొట్ట పోచయ్యకు ఆయన భార్య పోచమ్మ పేరిట అసైన్మెంట్ ల్యాండ్ 22 గంటల భూమిని అధికారికంగా కేటాయించినట్టు తెలిపారు. ఈ భూమిపై కన్ను వేసిన మహదేవపూర్ మండలానికి చెందిన వంగల సుదర్శన్, ఓదెల సదయ్య మరికొంతమంది పోలీస్ అధికారులను రెవెన్యూ అది కారుల అండతో తప్పుడు ధ్రువపత్రాలు సృష్టించినట్టు చెప్పారు. పోచయ్య భూ విషయంలో పోచయ్యను, పోషయ్య భార్యను కొట్టారని పేర్కొన్నారు. ఆ భూమిలో ఇల్లు నిర్మాణం చేసుకుంటే, ఇల్లు రేకులను పగలగొట్టి గోడలను ధ్వంసం చేసినట్టు చెప్పారు. వంగల సుదర్శన్, ఓదెల సదయ్య పై ఫిర్యాదు చేస్తే పోలీసులు పట్టించుకోవడంలేదని ఆరోపించారు. వంగల సుదర్శన్‌పై కాటారం పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేస్తే, ఎస్సై అభినవ్, సీఐ నాగార్జున రావు, చివరికి డీఎస్పీ రామ్మోహన్ రెడ్డి కూడా బాధితు లపైనే కేసు పెట్టి ఇబ్బందులకు గురి చేస్తున్నారని పేర్కొన్నారు. భూ పంచాయతీలలో జోక్యం చేసుకొని వంగలసుదర్శన్ కు భూమి ఇవ్వాలని ఒత్తిడి తీసుకువస్తున్నారని పేర్కొన్నారు. పొట్ట పోచయ్య కుటుంబానికి ప్రాణహాని ఉందని, ఏదైనా జరిగితే కాటారం డీఎస్పీ, సీఐ, ఎస్ఐ బాధ్యులవుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం జాతీయ ఉపాధ్యక్షులు, మాజీ సర్పంచ్ మామిడిపల్లి బాపయ్య, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు (గవర్న మెంట్ ఆఫ్ తెలంగాణ) సీనియర్ జర్నలిస్టు బొంకూరి మధు, రిటైర్డ్ ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ బి రాజయ్య, జాతీయ కార్యదర్శి కొంకటి లక్ష్మణ్, ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కోఆర్డినేటర్, బాధితుడు పొట్ట పోచయ్య, సంఘం నాయకులు చిన్న సడవలి పాల్గొన్నారు,

నేడు ఉచిత వైద్య శిబిరం

భూపాలపల్లి ఏరియా జనరల్ మేనేజర్ ఏ రాజేశ్వర్ రెడ్డి

నవతెలంగాణ-గణపురం

నేడు నగరంపల్లి గ్రామంలో జరగనున్న ఉచిత వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవా లని భూపాలపల్లి ఏరియా జనరల్ మేనేజర్ ఏ రాజేశ్వర్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఓసీ-3 ప్రాజెక్ట్ ప్రభావిత గ్రామ ప్రజలకు రెమెడియేషన్ మేజర్స్‌లో భాగంగా ఉచిత వైద్య శిబిరాలు ఏర్పా టు చేస్తున్నట్టు తెలిపారు. ఉదయం 8 గంటల నుంచి ఉచిత వైద్య శిబిరం ప్రారంభం అవుతుం దన్నారు. నగరంపల్లి మండల ప్రాథమిక పాఠశా లలో ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తామని అన్నా రు. సింగరేణి వైద్యులు వైద్య పరీక్షలు నిర్వహిం చడంతో పాటు 2డీ-ఎకో పరీక్షలు చేసి ఉచి తంగా మందులు అందజేస్తారని డీజీఎం పర్స నల్, అధికార ప్రతినిధి కె. మారుతి తెలిపారు. నగరంపల్లె, కొండంపల్లి, ధర్మారావుపేట పరిస ర గ్రామాల ప్రజలు అధిక సంఖ్యలో హాజరై వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆ యన సూచించారు.

వరంగల్

సర్వేను పకడ్బందీగా నిర్వహించాలి

నవతెలంగాణ-పర్వతగిరి

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రథమ ప్రాధాన్యత పథకాల అమలు కోసం చేస్తున్న సర్వేను పకడ్బందీగా నిర్వహించాలని స్థానిక తహసీల్దార్ టి.వెంకటస్వామి సూచించారు. మండలంలోని భట్టు తండా-2 గ్రామంలో శుక్రవారం రేషన్ కార్డు, ఆత్మీయ భరోసా, రైతు భరోసా పథకాల సర్వేను ఆయన పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడారు. ప్రభుత్వం ప్రథమ ప్రాధాన్యత పథకాల గురించి ప్రజలకు అవగాహన కల్పించాలని, సర్వే చేస్తున్న సమయంలో ప్రతీ ఒక్కరూ ఇంటివద్దనే అందుబాటులో ఉండి సర్వే చేస్తున్న అధికారులకు వివరాలు తెలుపుతూ ప్రజలు సహకరించాలని తెలిపారు. అర్హులైన లబ్దిదారులకు పథకాలు వర్తింపజేయడానికి ప్రభుత్వం కృత నిశ్చయంతో ఉందని తెలిపారు. ఈసర్వేను అందరూ పూర్తి స్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

పథకాల సర్వేలను పకడ్బందీగా చేపట్టాలి

నవతెలంగాణ-రాయపర్తి

రాయపర్తి మండలంలో నిర్వహిస్తున్న ప్రభుత్వ పథకాలు ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మియభారోసా సర్వేపై, మైలారం రిజర్వాయర్ జలాశయంలో భూములు కోల్పోయిన రైతుల వివరాలను పకడ్బందీగా చేపట్టాలని ఆర్అండ్ఆర్ కమిషనర్, వరంగల్ ఉమ్మడి జిల్లాల ఐ, డిపార్టుమెంట్ ఆఫీసర్ ఐఏఎస్ వినయ్ కృష్ణారెడ్డి అన్నారు. మండలంలోని ప్రతి ఒక్క గ్రామంలో సర్వేన క్షేత్రస్థాయిలో చేపట్టాలన్నారు. ఆయనతోపాటు తహసీల్దార్ ఎం.శ్రీనివాస్, ఎంపీడీవో కిషన్, నాయబ్ తహసీల్దార్ శ్రీనివాస్‌రెడ్డి, ఎంపీవో ప్రకాష్, ఏపీఓ కుమార్, ఆర్ఐ చంద్రమోహన్, సర్వేయర్ వీరస్వామి తదితరులు పాల్గొన్నారు.

ఆయిల్ ఫామ్‌తో అధిక దిగుబడి

ఉద్యానవన శాఖాధికారి సంగీతలక్ష్మి

నవతెలంగాణ-వర్ధన్నపేట



ఆయిల్‌ఫామ్‌తో రైతులు అధిక దిగుబడి పొందవచ్చని జిల్లా ఉద్యానవన శాఖ అధికారి సంగీతలక్ష్మి అన్నారు. శుక్రవారం వర్ధన్నపేట మండలం దమ్మన్నపేట గ్రామంలో ఉద్యాన శాఖ జిల్లా అధికారులు రాంచరణ్ ఆయిల్ ఇండస్ట్రీస్ వంగాల గోపాల్‌రెడ్డి ఆయిల్ ఫామ్ క్షేత్రంలో పరాగ సంపర్కానికి సంబంధించిన వీవిల్స్ విడుదల కార్యక్రమంలో జిల్లా ఉద్యాన అధికారి సంగీత లక్ష్మి, రాంచరణ్ ఆయిల్ ఇండస్ట్రీస్ జనరల్ మేనేజర్ సతీష్ నారాయణ్, ఉద్యాన టెక్నికల్ అధికారి రాకేష్, ఆయిల్ ఫామ్ క్షేత్ర అధికారులు పాల్గొన్నారు, ఈసందర్భంగా ఉద్యానవన శాఖాధికారి సంగీతలక్ష్మి మాట్లాడుతూ రైతులందరూ ఆయిల్ ఫ్‌మ్ వంట వేసుకోవడానికి ముందుకు రావాలని కోరారు.త ఉద్యాన శాఖ ద్వారా సబ్సిడీ 90వాతం వరకు ఉందని, దాని ద్వారా రైతులు ఆర్థికంగా బలపడవచ్చని వారు రైతులను ఆహ్వానిస్తున్నట్లు చెప్పారు.

నేడు విద్యుత్‌కు అంతరాయం

నవతెలంగాణ-నల్లబెల్లి

నల్లబెల్లి మండలంలోని నందిగామ, రంగాపురం, మేడపల్లి, మూడుచెక్కలపల్లి పరిధిలో గల సబ్ స్టేషన్లలో శనివారం ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు ప్రత్యేక మరమ్మత్తుల నిమిత్తం అంతరాయం కలుగుతుందని విద్యుత్ శాఖ ఏఈ హరిప్రసాద్ తెలిపారు. విద్యుత్ వినియోగదారులు, విద్యుత్ అధికారులకు, సిబ్బందికి సహకరించాలని కోరారు.

రెండు రోజులు నీటి సరఫరా బంద్

నవతెలంగాణ-వరంగల్

దేశాయిపేట ఫిల్టర్ బెడ్‌కు నీరు చేరే ప్రధాన పైపులైన్‌కు పెరుకవాడ ప్రాంతం లోని పూల రంగయ్య కిరాణ దుకాణం వద్ద ఏర్పడ్డ లీకేజీకి మరమ్మత్తు పనులు కొనసాగుతున్నందున నేడు రేపు (శని, ఆదివారాల్లో) రెండు రోజుల పాటు నీటి సరఫరా జరగదని బల్దియా ఈఈ (రామోజు శ్రీనివాస్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈకారణంగా కేఎంసీ వాటర్‌ట్యాంక్, కంటి దవాఖాన, వాటర్ ట్యాంక్ రంగంపేట, మట్టెవాడ, కొత్తవాడ, రామన్నపేట, పోతననగర్, హంటర్‌రోడ్ ప్రాంతంలోని సంతోషిమాతాకాలనీ, గాయత్రినగర్, శాయంపేటలోని కొంత ఏరియాలో రెండు రోజుల పాటు నీటి సరఫరా నిలిపివేస్తున్నట్లు ఆయా ప్రాంతాలకు చెందిన ప్రజలు గమనించి సహకరించాలని ఈఈ కోరారు.

మృతుని కుటుంబానికి ఆర్థికసాయం అందజేత

నవతెలంగాణ-చెన్నారావుపేట

మండలంలోని ఖాదర్ పేట గ్రామానికి చెందిన కలకొండ లక్ష్మణమూర్తి ఇటీవల బ్రేయిన్ సమస్యతో బాధపడుతూ మరణించారు. వారి కుటుంబ సభ్యులకు అదే గ్రామానికి చెందిన కొంతమంది యువకులు మృతుని చిత్ర పటానికి పూల మాలవేసి ప్రగాఢ సానుభూతిని వ్యక్త పరిచి రూ.పదివేల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో కూస రవికుమార్, ఎరుకల రాజ్‌కుమార్, పెండ్లి మల్లయ్య, విజేందర్, వీరమల్ల మహేందర్, కడుదూరి రాజ్‌కుమార్, పెండ్లి కుమారస్వామి, కొట్టం మధు, ఎలుగాల మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

ఆర్‌డీఎఫ్‌లో 44వ జిల్లా స్థాయి ఆర్చరీ పోటీలు

నవతెలంగాణ-పర్వతగిరి

మండలంలోని కల్లెడ ఆర్‌డీఎఫ్ ఆర్చరీ అకాడమీ ఆధ్వర్యంలో 44వ జూనియర్ జిల్లా స్థాయి పోటీలు నిర్వహించారు. ఈపోటీలలో వరంగల్ జిల్లా నుండి 50 ఆర్చరీ క్రీడాకారులు పాల్గొన్నారు. వీరూ ఈ నెల 19న హైదరాబాద్‌లోని కొల్లూరులో జరగబోయే జూనియర్ విలువిద్య రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొనబోతున్నట్లు ప్రిన్సిపాల్ అడెపు జనార్ధన్ శుక్రవారం తెలిపారు. ఈ సందర్భంగా కోచ్ రేణు మండల్, వైస్ ప్రిన్సిపాల్ ఎ.రాజు, అధ్యాపక బృందం వారిని అభినందించారు.

అన్నారం షరీఫ్ దర్గాలో మాజీ మంత్రి ఎర్రబెల్లి పూజలు

నవతెలంగాణ-పర్వతగిరి



మండలంలోని అన్నారం షరీఫ్ యాకూబ్ షావలి బాబా దర్గా లో కొనసాగుతున్న ఉర్సు ఉత్సవాలలో భాగంగా శుక్రవారం మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈకార్యక్రమంలో పర్వతగిరి సొసైటీ చైర్మన్ మనోజ్‌కుమార్, మాజీ ఎంపీటీసీలు షబ్బీర్‌ఆలీ, మాడుగుల రాజు, మాజీ సర్పంచ్‌లు జడల పద్మ, కృష్ణ, చిన్నపాక శ్రీనివాస్, ఏర్పుల శ్రీనివాస్, బండి సంతోష్ కుమార్, సిబ్బంది బుర్ర యాకయ్య, మనోహర్, పాషా, అన్నారం షరీఫ్ గ్రామ ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

పశు వైద్య శిబిరం

నవతెలంగాణ- నెక్కొండ



మండలంలోని దీక్షకుంట గ్రామంలో జిల్లా పశు గణాభివృద్ధి సంస్థ, పశుసంవర్ధక శాఖల ఆధ్వర్యంలో ఉచిత గర్భకోశవ్యాధుల చికిత్స శిబిరం, దూడల ప్రదర్శన నిర్వహించారు. శిబిరంలో పశువైద్యాధికారి మమత రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రభుత్వం ప్రవేశపెట్టిన కేవలం ఆడ దూడలు పుట్టే లింగ నిర్ధారణ చేసిన సెక్స్ సార్టెడ్ సేమెన్ అందుబాటులో ఉన్నాయని, దీనిని రైతు సోదరులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. శిబిరంలో 70 పశువులు రాగా 28 ఎదకు రాని పశువులు, 19 దూడలకు నట్టల నివారణ మందులు, 6 పాడిపశువులకు గర్భకోశ వ్యాధులకు చికిత్సలు, మూడు గేదలకు చూడి పరీక్షలు, 14 పశువులకు సాధారణ చికిత్సలు జరిపారు. ఈశిబిరంలో మహబూబాబాద్ ఏరియా గోపాలమిత్ర సూపర్‌వైజర్ కె.రఘువీర్, గోపాలమిత్రులు రావుల రాజు, రామరాజు, భిక్షపతి, గ్రామ పాడి రైతులు పాల్గొన్నారు.

శతాధిక వృద్ధురాలు జయలక్ష్మి మృతి

నవతెలంగాణ-గార్ల :



మండల కేంద్రంలోని కొలిమి కొట్టంబజార్ కు చెందిన శతాధిక వృద్ధురాలు సిప జయలక్ష్మి (105) శుక్రవారం మృతి చెందారు. జయలక్ష్మికి నలుగురు కుమారులు, ఇద్దరు కూతుళ్ల ఉన్నారు. మనుమలు, మనుమరాళ్ల ఉండగా, ముగ్గురు కుమారులు మరణించినట్లు బంధువులు తెలిపారు. జయలక్ష్మి మృతదేహంపై సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యురాలు కందునూరి శ్రీనివాస్, పీఏసీఎస్ చైర్మన్ వడ్లమూడి దుర్గాప్రసాద్, సీపీఐ రాష్ట్ర నాయకులు కట్టెబోయిన శ్రీనివాస్, మండల కార్యదర్శి అలువాల సత్యవతి, న్యూడెమోక్రసీ మండల కార్యదర్శి జడ సత్యనారాయణ, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు గంగావత్ లక్ష్మణ్‌నాయక్, ఎన్‌డీ నాయకురాలు జడ ఐల్లమ్మ కుటుంబసభ్యులు పూలమాలలతో నివాళు లర్పించారు.

ఎస్సీ వర్గీకరణ సాధించే వరకు పోరాటం ఆగదు

- ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ

నవతెలంగాణ-తొర్రూరు



ఎస్సీల వర్గీకరణ సాధించేంతవరకు మాదిగల పోరాటం ఆగదని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ అన్నారు. శుక్రవారం తొర్రూరు పట్టణంలో అంబేద్కర్ విగ్రహం నుండి బస్టాండ్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం స్థానిక రోడ్లు భవనాల శాఖ గృహంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎస్సీల ఆవేదనను, ఆకాంక్షను ప్రభుత్వాలకు, పార్టీలకు, ప్రపంచానికి తెలియజేసదుకు ఫిబ్రవరి 7న లక్ష డబ్బులతో, వేల గొంతుల పాటలతో భారీ ప్రదర్శన ఇవ్వనున్నట్లు తెలిపారు. మాదిగల ఆకాంక్ష ఎస్సీ వర్గీకరణ అని, భారత అత్యున్నత న్యాయస్థానం అయిన సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చినప్పటికీ ప్రభుత్వం దానిని అమలు చేయడం లేదని ఆరోపించారు. సుప్రీంకోర్టు తీర్పు వెలువడిన తర్వాత ప్రథమంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అసెంబ్లీలో మాదిగల రిజర్వేషన్‌ను అమలు చేస్తామని ప్రకటించి నేటికి అమలు చేయలేదన్నారు. భారతదేశంలో 30 సంవత్సరాలుగా సామాజిక ఉద్యమం నడిచిందంటే అది ఎస్సీ వర్గీకరణ కోసం సాగిన ఉద్యమమేనన్నారు. ఎస్సీ వర్గీకరణ సమంజసమేనని ప్రధాన మంత్రులు, రాష్ట్రపతులు, 58 దళిత కులాలు, అగ్రకులాలతోపాటు, 90 శాతం పార్టీలు సమర్థించాయని, దీనిని ఒక్క మాలలు వ్యతిరేకిస్తున్నారని, 30 సంవత్సరాలుగా మాల సామాజిక వర్గం అడ్డుపడుతుందని ఆరోపించారు. హైదరాబాద్‌లో జరిగే సమావేశాన్ని విజయవంతం చేయాలని, ప్రతి మాదిగ డప్పుతో రావాలని ఆయన కోరారు. ఈకార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ మంగళపల్లి శ్రీనివాస్, మున్సిపల్ చైర్మన్ రామచంద్రయ్య మహంకాళి బుచ్చయ్య సోమారపు ఐలయ్య, తలారి అశోక్, సుంచు సంతోష్, పూర్ణ చందర్, తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ ఆసుపత్రిలోనే ప్రసవాలయ్యే విధంగా చర్యలు చేపట్టాలి

డీఎంహెచ్‌వో డాక్టర్ మురళీధర్

నవతెలంగాణ-గూడూరు



ప్రభుత్వ ఆసుపత్రిలోనే ప్రసవాలు అయ్యేవిధంగా చర్యలు తీసుకోవాలని వైద్యులకు మహబూబాబాద్ డీఎంహెచ్‌వో మురళీధర్ తెలిపారు. శుక్రవారం మండల కేంద్రంలో కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌లో డెలివరీలపై కొత్తగూడ, గంగారం, కోమట్లగూడెం, అయోధ్య పురం, తీగలవేణి, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యులు, కమ్యూనిటీ హెల్త్ సెంటర్ సిబ్బందితో సమావేశమయ్యారు. ఈసందర్భంగా వైద్యులకు, వైద్య సిబ్బందికి పలు సూచనలు చేశారు. ప్రతి గర్భిణీ స్త్రీని గూడూరు కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌లో డెలివరీలు అయ్యే విధంగా తగు బాధ్యతలు తీసుకోవాలని సూచించారు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో విధులు నిర్వహిస్తున్న వైద్యులు, సిబ్బంది గర్భిణీ స్త్రీలకు అవగాహన పెంపొందించాలన్నారు విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకుం టామన్నారు. ఈసమావేశంలో ఎంసీహెచ్ ప్రోగ్రాం అధికారులు సారంగపాణి, శ్రావణ్‌కుమార్, విజయ్ కుమార్ కమ్యూనిటీ హెల్త్ సెంటర్ సూపరింటెండెంట్ డాక్టర్ వీరన్న , వివిధ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యులు యమున, శివప్రసాద్, రాంబాబు, ప్రత్యూష, మురళి, నవత, సునీత, సూపర్‌వైజర్లు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

ఏటీఎం పరిసర ప్రాంతాలను పరిశీలించిన ఎస్సై


నవతెలంగాణ-గార్ల:



మండల కేంద్రం లోని మేయిన్ బజార్‌లోఉన్న ఎస్‌బీఐ ఏటీ ఎంసెం టర్‌లోని పలు సీసీ కెమెరాలను శుక్రవారం ఎస్సై ఎస్‌కే.రియాజ్‌పాషా పరిశీలించారు. మండలంలో శాంతి భద్రతల పరిరక్షణకు పోలీస్ సిబ్బంది ద్వారా నిరంతరం గస్తీ ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. అపరిచిత వ్యక్తులు కనిపించినట్లయితే పోలీసులకు సమాచారం ఇవ్వాలని చెప్పారు. ఈకార్యక్రమంలో పోలీసు సిబ్బంది వి.రాము, తదితరులు ఉన్నారు.

మృతుల కుటుంబాలకు పరామర్శ

నవతెలంగాణ-రాయపర్తి



మండలంలోని శివరామపురం, వెంకటేశ్వరపల్లి, ఉకల్ గ్రామాల్లో ఇటీవల మృతి చెందిన కుటుంబాలను శుక్రవారం పాలకుర్తి నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ హనుమండ్ల ఝాన్సీ రెడ్డి పరామర్శించారు. మృతుల కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. కాంగ్రెస్ పార్టీలో ఉన్న ప్రతి కార్యకర్త కుటుంబానికి అండగా ఉంటానని హామీ ఇచ్చారు. వారితో పాటు బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు హామ్యానాయక్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఈదులకంటి రవీందర్‌రెడ్డి, ఈఎంసి వైస్ చైర్మన్ కృష్ణారెడ్డి, పాలకుర్తి ఆలయ చైర్మన్ కృష్ణమాచార్యులు, మండల నాయకులు మాచర్ల ప్రభాకర్, గోవర్ధన్‌రెడ్డి, ముద్రబోయిన వెంకటేశ్వర్లు, ఉలేంగుల నర్సయ్య బొమ్మెర కళ్యాణ్‌గౌడ్, శ్రీనివాస్, ఎల్లయ్య, హరినాథ్, పిరని ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

మృతురాలి కుటుంబానికి నాయకుల పరామర్శ

నవతెలంగాణ-చెన్నారావుపేట



మండల కేంద్రానికి కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షులు లక్క రాజు తల్లి లక్క కమలమ్మ అనారోగ్యంతో శుక్రవారం మృతిచెందింది. విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇంటికి వెళ్లి మృత దేహంపై పూలమాల వేసి నివాళు లర్పించారు. ఈకార్యక్రమంలో నెక్కొండ బ్లాక్ కాంగ్రెస్ కార్యదర్శి మంద యాకయ్య గౌడ్, కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు తాళ్ళపెల్లి నర్సయ్య కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ సిద్దెన రమేష్, తప్పేట రమేష్, కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షులు బండి హరీష్, మండల నాయకులు కుండే కుమారస్వామి, బొంత శ్రీనివాస్, జోరు వీరయ్య, మెంతుల రమేష్, తోట రాముడు, మాచెర్ల ఎళ్లగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

20 నుండి సహాయ ఉపకరణాల ఎంపిక శిబిరం

నవతెలంగాణ-మహబూబాబాద్

జిల్లాలో దివ్యాంగులు, వయోవృద్ధులకు అలెంకో వారి సహకారంతో సహాయ ఉపకరణాల ఎంపిక శిబిరాలు ఈనెల 20 నుండి 24వ తేదీ వరకు నిర్వహించనున్నట్లు జిల్లా సంక్షేమ అధికారి ధనమ్మ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 20న గిరిజన భవనం మహబూబాబాద్, 21న ఇండోర్ స్టేడియం మరిపెడ, 22న రత్నం ఇంజనీర్ హౌస్ ప్రక్కన హాల్ డోర్నకల్, 23న రైతువేదిక తొర్రూర్, 24న రైతువేదిక కొత్తగూడ నందు శిబిరాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. మరిన్ని వివరాలకు 9133415312, 9177260816 మొబైల్ నెంబర్లలో సంప్రదించాలన్నారు.

బ్యాంకింగ్ పరీక్షకు ఉచిత శిక్షణ

నవతెలంగాణ-మహబూబాబాద్

ఆర్ఆర్‌బి, ఎస్ఎస్‌సీ బ్యాంకింగ్ రిక్రూట్‌మెంట్ ఫౌండేషన్ కోర్సు కోసం 100 రోజుల ఉచిత శిక్షణ ఇవ్వనున్నట్లు స్టడీ సర్కిల్ డైరెక్టర్ డాక్టర్ ఎంపీపీ ప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు. అర్హత గల అభ్యర్థులు www.tgbcstudy-circle.cgg.gov.in ఆన్ లైన్ ద్వారా ఈనెల 20వ తేదీ నుండి ఫిబ్రవరి 9వ తేదీ వరకు దరఖాస్తు చేసుకోవచ్చని ఆయన సూచించారు. మరిన్ని వివరాలకు 0870-2571192, 040-24071178 ఫోన్ నెంబర్లలో సంప్రదించాలన్నారు.

విత్తన, పురుగు మందుల దుకాణాల ఆకస్మిక తనిఖీ

నవతెలంగాణ-బయ్యారం:

విత్తన, పురుగు మందుల దుకాణాలలో నిబంధనలకు విరుద్ధంగా అమ్మకాలు జరిపితే చర్యలు తప్పవని జిల్లా వ్యవసాయ శాఖ అధికారి విజయ నిర్మల అన్నారు. శుక్రవారం మండలంలోని కొత్తపేట, గంధంపల్లి, బయ్యారం గ్రామాలలోని విత్తన, పురుగు మందుల దుకాణాలను ఏడీఎ శ్రీనివాసరావు, ఏవో రాంజీ నాయక్‌లతో కలిసి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ విత్తనాలు, పురుగు మందులు, ఎరువుల వ్యాపారులు ఎవరూ నకిలీ సరుకులు అమ్మరాదని, ప్రభుత్వం నుండి అనుమతి పొందిన విత్తనాలు మాత్రమే అమ్మకాలు జరపాలన్నారు. రైతులకు విక్రయించే మందుల వివరాలు ఖచ్చితంగా నోటీస్ బోర్డ్ షాపు ముందు ఉండాలన్నారు. షాపులోని బిల్స్, ఈపాస్ మిషన్, గోడౌన్లను పరిశీలించారు.

వాహన దారులు ట్రాఫిక్ రూల్స్ పాటించాలి

ఎస్సై తిరుపతి

నవతెలంగాణ-బయ్యారం:



వాహన దారులు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని ఎస్సై తిరుపతి సూచించారు. జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాల సందర్భంగా శుక్రవారం మండల ంలోని వాహన దారులతో సమావేశం ఏర్పాటు చేసి ఆయన మాట్లాడారు. ట్రాఫిక్ నిబంధనలు పాటించి మీగమ్యాన్ని సురక్షితంగా చేరుకోవాలన్నారు. అతి వేగంగా వాహనాలను నడపరాదని, మద్యం సేవించి, సెల్‌ఫోన్ మాట్లాడుతూ వాహనాలు నడపవద్దని సూచించారు. వాహనాలు నడిపేటప్పుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలన్నారు. ఈకార్యక్రమంలో వాహన దారులు, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

గుడుంబా స్థావరాలపై దాడులు

నవతెలంగాణ-గార్ల:



సారాయి నిర్మూలనకు ప్రతి ఒక్కరూ సహకరించాలని, లేనిఎడల చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఎక్సైజ్ సీఐలు చిరంజీవి, సీహెచ్.నాగేశ్వర్‌రావులు అన్నారు. గుడుంబా నిర్మూలన స్పెషల్ డ్రైవ్‌లో భాగంగా మహబూబాబాద్ ఎక్సైజ్‌స్టేషన్ పరిధిలోని గార్ల మండలంలో బుద్దారం, అంజనాపురం గ్రామాలలో జిల్లా ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ అధికారి బి.కిరణ్ ఆధ్వర్యంలో నాటు సారా స్థావరాలపై శుక్రవారం ఎస్సై ఎస్‌కే.రియాజ్ పాషా సిబ్బందితో కలిసి ఉమ్మడి దాడులు నిర్వహించారు. ఈసందర్భంగా సారాయి నిర్మూలన గురించి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈదాడులలో బుద్దారం గ్రామానికి చెందిన గుగులోతు కమలి, భూక్య నాగలక్ష్మి, అంజనా పురం గ్రామంలో ఇస్లావత్ చిన్న, ఇస్లావత్ మునియా, భూక్య బుజ్జి, ధరావత్ అచ్చమ్మ, బానోతు జ్యోతి అనే ముద్దాయిలపై కేసు నమోదు చేసి తహసీల్దార్ రవీందర్ ముందు బైండోవర్ చేసినట్లు తెలిపారు. వీరి వద్ద నుండి గుడుంబా 35 లీటర్లు, బెల్లం పానకం 500 లీటర్లు స్వాధీనం చేసుకుని ధ్వంసం చేసినట్లు చెప్పారు. ఈదాడులలో ఎక్సైజ్ సీఐ, ఎస్సైలు సీహెచ్.నీరజ, ఐ.అశోక్, జి.చంద్రశేఖర్, ఆర్.కిరీటి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ముత్తమ్మ కుటుంబానికి పరామర్శ


కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దేవేందర్ రాజు

నవతెలంగాణ-తొర్రూర్ రూరల్

మృతురాలి కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకుంటామని గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ప్రతి కంఠం దేవేందర్‌రాజు అన్నారు. శుక్రవారం మండలంలోని వెల్లికంటే గ్రామానికి చెందిన బంధు ముత్తమ్మ మరణించడంతో వారి పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ బాధిత కుటుంబాన్ని అన్ని విధాల ఆదుకుంటామని, ప్రభుత్వం నుంచి అందే సహాయ కార్యక్రమాలు అందే విధంగా చూసుకుంటామని తెలిపారు. ఈకార్యక్రమంలో మండల బీసీ సెల్ అధ్యక్షులు ధీకొండ శ్రీనివాస్, ఎస్టీ సెల్ అధ్యక్షులు రవి, గ్రామ సీనియర్ నాయకులు కొమ్ము శ్రీనివాస్, భోగ కమలాకర్, మనపురం వెంకన్నగౌడ్, ఎల్లగౌడ్, బందు వెంకటసాయిలు, వెంకన్న, మాలోతు యాకు, రాజు, సంజీవ గ్రామ పార్టీ సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

ఘనంగా తీన్మార్ మల్లన్న జన్మదిన వేడుకలు.

నవతెలంగాణ-తొర్రూరు



తొర్రూర్ పట్టణంలో ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న జన్మదిన వేడుకలు తీన్మార్ మల్లన్న టీం పాలకుర్తి నియోజకవర్గం ఇన్‌ఛార్జ్ గాడిపెల్లి యాకన్న, జర్నలిస్టు వేర్పుల మహేష్ ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. జన్మదిన వేడుకల సందర్భంగా తొర్రూర్ ప్రభుత్వ ఆసుపత్రిలో గర్భిణీ స్త్రీలు, వృద్ధులు, అత్యవసర చికిత్స కోసం వచ్చిన రోగులకు తీన్మార్ మల్లన్న పేరు మీద పండ్లు పంపిణీ చేశారు. అనంతరం ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్‌లో నిర్వహించిన సమావేశంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, ప్రభుత్వ ఉపాధ్యాయులు, మీడియా మిత్రులు, ఇతర ప్రముఖులతో కలిసి కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా తీన్మార్ మల్లన్నకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈకార్యక్రమంలో తొర్రూర్ మండల అధ్యక్షుడు మద్దెల సురేష్, పెద్దవంగర మండల అధ్యక్షుడు గరిగంటి నవీన్, రాయపర్తి మండల అధ్యక్షుడు చెడిపాక సందీప్, రాయపర్తి మండల ఉపాధ్యక్షుడు చెడిపాక గణేష్, పాలకుర్తి మండల ప్రధాన కార్యదర్శి చిలుకాని మహేందర్, తీన్మార్ మల్లన్న టీం పాలకుర్తి నియోజకవర్గ మహిళ విభాగం అధ్యక్షురాలు గుంటుక నవ్య, ప్రజా ప్రతినిధులు, మీడియా మిత్రులు, స్థానిక నాయకులు, తీన్మార్ మల్లన్న అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

అటెండర్ ఉమాకు ఘన నివాళి

నవతెలంగాణ-మరిపెడ



మరిపెడ మండల పరిషత్ కార్యాలయ పరిధిలోని ఈజీఎస్ లో సహాయ అటెండర్‌గా పని చేస్తూ అనారోగ్యానికి గురై మృతి చెందిన మందుల ఉమా మృతదేహానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు నివాళులర్పించారు. శుక్రవారం మరిపెడ పట్టణ కేంద్రంలోని స్థానిక హౌసింగ్ బోర్డు కాలనీలో వారి ఇంటి వద్ద కుటుంబ సభ్యులను పరామర్శించారు. కుటుంబానికి కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా కల్పించారు. ఈకార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు షేక్ తాజోద్దీన్, మైనార్టీ సెల్ జిల్లా నాయకులు ఎస్‌కే.అఫ్జల్, కాంగ్రెస్ నాయకులు బోర గంగయ్య, ప్రమోద్, యాకూబ్ పాషా, సర్వర్, ఉత్తేజ్, అచ్చ శ్రీనివాస్, సాలిక్, తదితరులు ఉన్నారు.


ఈజీఎస్ కార్యాలయం సిబ్బంది నివాళి

మందుల ఉమా మృతదేహానికి జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ఏపీఓ మంగమ్మ పూలదండలతో నివాళులర్పించారు. ఈసందర్భంగా ఉమా జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ కన్నీరు మున్నీరయ్యారు. ఉమా కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు. వారి వెంట టెక్నికల్ అసిస్టెంట్లు భూపాల్ రెడ్డి, సంతోష్, నరేష్, సురేష్, సందీప్, ఫీల్డ్ అసిస్టెంట్లు యూనియన్ అధ్యక్షులు వెంకటరాములు, సిబ్బంది రాయల రవి, నరేష్, మహేష్, చింతయ్య, కార్యాలయ ఆపరేటర్ మునేష్, ఉమా, తదితరులు ఉన్నారు.

సూరి పోరాటపటిమ స్ఫూర్తిగా ఉద్యమాలు కొనసాగించాలి

నల్లు సుధాకర్‌రెడ్డి సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి

నవతెలంగాణ-కురవి



తాను నమ్మిన సిద్ధాంతంతో చివరి వరకు పోరాట పటిమ ప్రజా ఉద్య మాలు కొనసాగించిన సురేందర్ కుమార్(సూరి) స్ఫూర్తితో ఉద్యమాలు కొనసాగి ంచాలని సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి నల్లు సుధాకర్ రెడ్డి పిలుపు నిచ్చారు. కురవి మండల కేంద్రం పార్టీ కార్యాలయంలో సురేందర్ కుమార్ సూరి రెండవ వర్ధంతి సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో సుధాకర్‌రెడ్డి మాట్లాడుతూ సురేందర్‌కుమార్ చిన్ననాటి నుండే కమ్యూనిస్ట్ రాజకీయాలకు ఆకర్షితులై మూడు దశాబ్దాలుగా అనేక ప్రజా పోరాటాలకు నాయకత్వం వహించి, పార్టీ విస్తరణకు కృషి చేసి, ఎన్ని ప్రలోభాలు, ఆటంకాలు వచ్చినా తుది శ్వాస వరకు పార్టీలోనే కొనసాగిన అంకిత భావం కల నాయకుడు అని కొనియాడారు. ఈసమావేశంలో సీపీఐ మండల కార్యదర్శి కరణం రాజన్న, జిల్లా కార్యవర్గ సభ్యులు పోగుల శ్రీనివాస్‌గౌడ్, బుర్ర సమ్మయ్య, తురక రమేష్, దొంతు రామ్మూర్తి, కన్నే వెంకన్న, దూదికట్ల సారయ్య, బొల్లం ఉప్పలయ్య, కలగూర నాగరాజు, నిలిగొండ నాగేశ్వర్‌రావు, కాంగ్రెస్ కొరివి పట్టణ అధ్యక్షులు నారాయణ, రాజేందర్ కుమార్, వేణు, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

మాజీ కోఆప్షన్ సభ్యుడికి నాయకుల పరామర్శ

నవతెలంగాణ-చిన్నగూడూరు

స్వల్ప అస్వస్థతకు గురైన చిన్నగూడూరు మండల మాజీ కో-ఆప్షన్ సభ్యులు మీర్జామోసిన్‌బేగ్‌ను బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గునిగంటి కమలాకర్, నాయకులు రావుల ప్రమోద్‌రెడ్డిలు ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకొని పరామర్శించారు. ఈకార్యక్రమంలో చిన్న గూడూరు మండల కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షుడు దాసరి రాజు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు జంపాల శ్రీను, జర్నలిస్టులు శ్రీపాల్, జంపాల సత్య, గాడిపెల్లి శ్రీనులు ఉన్నారు.

మృతుల కుటుంబాలకు ఎర్రబెల్లి పరామర్శ..

నవతెలంగాణ-పెద్దవంగర:




మండల కేంద్రానికి చెందిన చెవిగోని రాములు, కుక్కల ఐలమ్మ ఇరువురు ఇటీవల వృద్ధాప్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు శుక్రవారం బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి, ఆర్థికసాయం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్యకర్తలు పట్టుకొమ్మలని వారి కష్టసుఖాల్లో తోడుగా ఉంటానని ధైర్యం కల్పించారు. ఆయన వెంట బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి శ్రీరామ్ సంజయ్‌కుమార్, గ్రామ పార్టీ అధ్యక్షురాలు నిమ్మల విజయశ్రీనివాస్, పీఏసీఎస్ డైరెక్టర్ అనపురం రవిగౌడ్, మాజీ ఉపసర్పంచ్ శ్రీరాంరాము, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు చిలుక భిక్షపతి, సతీష్‌గౌడ్, ధర్మారపు యాకయ్య, యూత్ నాయకులు అనుదీప్, క్రాంతి తదితరులు ఉన్నారు.

గీత కార్మికుడి కుటుంబాన్ని అన్ని విధాల ఆదుకుంటాం

కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జ్ ఝాన్సీ రాజేందర్‌రెడ్డి


నవతెలంగాణ-తొర్రూర్‌రూరల్



గీత కార్మికుని కుటుంబాన్ని అన్ని విధాల ఆదుకుంటామని పాలకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ హనుమాన్ల ఝాన్సీ రాజేందర్‌రెడ్డి అన్నారు. ఇటీవల మండలంలోని నాంచారిమడూర్ గ్రామానికి చెందిన గీత కార్మికుడు సీనియర్ కాంగ్రెస్ నాయకులు కేశగాని వీరయ్య ఇటీవల ప్రమాదవశాత్తు తాటి చెట్టుపై నుండి పడి మృతి చెందగా శుక్రవారం వారి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థిక సాయం అందజేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం నుండి వచ్చే అన్ని సహాయ సహకారాలు అందే విధంగా కృషి చేస్తామని తెలిపారు. ఈకార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సుంచు సంతోష్, కాంగ్రెస్ నాయకులు ధీకొండ మధు గౌడ్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మాజీ ఎంపీపీ మల్లయ్యకు నేతల పరామర్శ

నవతెలంగాణ-నెల్లికుదురు



నెల్లికుదురు మండల మాజీ ఎంపీపీ గోగుల మల్లయ్యను పరామర్శించి ప్రతి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటామని డీసీసీ జిల్లా ఉపాధ్యక్షుడు గుగులోతు బాలాజీనాయక్, కిసాన్ సెల్ రాష్ట్ర నాయకుడు పెరుమాండ్ల గుట్టయ్యగౌడ్‌లు తెలిపారు. ఆలేరులోని శనివారం మాజీ ఎంపీపీ గోగుల మల్లయ్య నివాసానికి కార్యకర్తలతో కలిసి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ నెల్లికుదురు మండలానికి గతంలో ఎంపీపీగా పదవి చేపట్టి పేద బడుగు, బలహీన వర్గాలకు ఎంతోమందికి ఎన్నో రకాలైన సేవలు అందించిన ఘనత ఆయనకు దక్కిందన్నారు. ఈకార్యక్రమంలో పీఏసీఎస్ డైరెక్టర్ రావుల సతీష్, కొప్పు శ్రీను, గోగుల అశోక్, ఆనంద్‌నాయక్, ఎఎంసీ డైరెక్టర్ గుగులోతు భాస్కర్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

బిజినెస్

ఆటోమొబైల్ రంగంలో విస్తృతావకాశాలు

● ఆటో ఎక్స్‌పోలో ప్రధానీ మోడీ ● 100 ఆవిష్కరణలు



న్యూఢిల్లీ : దేశంలోనే అతిపెద్ద వాహన ప్రదర్శన అయినా భారత్ మొబిలిటీ గ్లోబల్ ఎక్స్‌పో రెండో ఎడిషన్ సంబరంగా ప్రారంభమైంది. న్యూఢిల్లీలోని భారత మండపం, ద్వారకలోని యశోభూమి, గ్రేటర్ నోయిడాలోని ఢిల్లీ అండ్ ఇండియా ఎక్స్‌పో సెంటర్ అండ్ మార్ట్‌ల్లో సమాంతరంగా ఈ ప్రదర్శన నిర్వహిస్తున్నారు. భారత మండపంలోని ఎక్స్‌పోను శనివారం కేంద్ర మంత్రులు నితిన్ గడ్కరీ, హెచ్‌డి కుమారస్వామి, జితన్ రామ్ మంజీ, మనోహర్ లాల్, పియూష్ గోయల్, హర్దీప్ సింగ్ పూరితో కలిసి ప్రధాని నరేంద్ర మోడీ లాంచనంగా ప్రారంభించారు. జనవరి 22వ తేది వరకు జరగనున్న ఈ ప్రదర్శనలో వివిధ కంపెనీలు దాదాపు 100 కొత్త కార్లను ఆవిష్కరించనున్నాయి. వాహన తయారీదారుల నుంచి ఆటోమొబైల్ విడిభాగాలు, ఎలక్ట్రానిక్ విడిభాగాలు, టైర్లు, ఇంధన స్టోరేజీ వ్యవస్థల తయారీదారులు, ఆటోమొబైల్ సాఫ్ట్‌వేర్ కంపెనీలు, మెటీరియల్ రీసైక్లింగ్ చేసే సంస్థల వరకు ఈ ప్రదర్శనలో పాల్గొంటున్నాయి.

ఇటీవల మరణించిన టాటా సన్స్ గౌరవ ఛైర్మన్ రతన్ టాటా, సుజుకి మోటార్ కార్పొరేషన్ మాజీ ఛైర్మన్ ఒసము సుజుకి భారత ఆటోమొబైల్ రంగానికి విశేష సేవలను అందించారని ప్రధానీ గుర్తు చేసుకున్నారు. దేశంలో ఈ రంగం వృద్ధికి విస్తృత అవకాశాలు ఉన్నాయన్నారు. దేశంలో పెరుగుతున్న మధ్యతరగతి, పట్టణీకరణ వేగవంతం, మౌలిక వసతుల అభివృద్ధి, మేక్ ఇన్ ఇండియా వాహనాలు ప్రధానంగా ఆటో రంగ వృద్ధికి మద్దతును ఇవ్వనున్నాయన్నారు. గతేడాది కేంద్ర ప్రభుత్వం జాతీయ రహదారులు, మౌలిక వసతుల కోసం రూ.11లక్షల కోట్ల వ్యయం చేసిందన్నారు. 5,100 జాతీయ, అంతర్జాతీయ కంపెనీలు పాల్గొంటాయని అంచనా. ఈ ప్రదర్శనను భారత్ సహా ప్రపంచ దేశాలకు చెందిన 5 లక్షల మంది సందర్శించే అవకాశం ఉంది. పరికరాల ప్రదర్శనలో 60 కొత్త ఉత్పత్తుల ఆవిష్కరణలు జరగనున్నాయి.

టాటా మోటార్స్ కొత్త మోడళ్ల ఆవిష్కరణ



భారత్ మొబిలిటీ గ్లోబల్ ఎక్స్‌పోలో టాటా మోటార్స్ పలు కొత్త మోడళ్లను ప్రదర్శించింది. వీటిలో హారియర్ ఇవి, అవిన్య ఎక్స్ కాన్సెప్ట్, న్యూ సియోర వాహనాలున్నాయి. కొత్త ఎస్‌యువి సియోరా ఐసిఇ కంబ్యూషన్ ఇంజిన్, ఎలక్ట్రిక్ వర్షన్‌లోనూ రానుందని ఆ కంపెనీ తెలిపింది. వీటి ఆవిష్కరణకు టాటా సన్స్ చంద్రశేఖరన్ హాజరయ్యారు. టాటా హారియర్ ఇవి తొలి మిడ్ సైజ్ ఎలక్ట్రిక్ ఎస్‌యువి అని ఆ కంపెనీ తెలిపింది. అవిన్యా ఎక్స్ కాన్సెప్ట్ ప్రీమియం ఇవి మోడల్ అని తెలిపింది. ఇది 2026 నుంచి అందుబాటులోకి రానుందని ఆ కంపెనీ తెలిపింది.

అమేజాన్ నుండి తయారైన బాక్సులతో బెడ్స్ కేటాయింపులో మహా కుంభ మేళాతో అమేజాన్ ఒప్పందం

నవతెలంగాణ-హైదరాబాద్ : ప్రతి 12 ఏళ్లకు ఒకసారి జరిగే 2025 మహా కుంభ మేళాలో సందర్శకుల అనుభవాన్ని మెరుగుపరచడానికి, వినూత్నమైన ఆలోచనతో సమస్యను నిర్వహించడానికి అమేజాన్ ఇండియా సిద్ధమైంది. జనవరి మరియు ఫిబ్రవరిలలో, లక్షలాది భక్తులు ఈ 45 రోజుల పండగ కోసం ప్రయాగ్ రాజ్, ఉత్తర్ ప్రదేశ్ ను సందర్శిస్తారు. ఈ కార్యక్రమంలో జరిగే సమయంలో సౌకర్యవంతమైన విశ్రాంతి కోసం అమేజాన్ ఇండియా విలక్షణమైన చొరవను ప్రారంభించింది, దీనిలో భాగంగా తమ సిగ్నేచర్ కార్డ్ బోర్డ్ ప్యాకేజింగ్ బాక్స్ లను పొందికైన బెడ్స్ గా మారుస్తాయి, మేళాకు హాజరైన వారికి ఎన్నో గంటల సౌకర్యవంతమైన నిద్రను కలగచేస్తాయి. అందరికీ అందుబాటులో ఉండే విధంగా వీటిని సందర్శకులకు ఉచితంగా అందచేస్తున్నారు.

ఇంటిగ్రేటెడ్ లా ప్రోగ్రామ్‌కు అడ్మిషన్లను ప్రకటించిన చెన్నై శివ్ నాడార్ విశ్వవిద్యాలయం

నవతెలంగాణ-హైదరాబాద్ : చెన్నైలోని శివ్ నాడార్ విశ్వవిద్యాలయం 2024లో శివ్ నాడార్ స్కూల్ ఆఫ్ లాను ప్రారంభించగా, ఇప్పుడు 2025-26 విద్యా సంవత్సరానికి ఇంటిగ్రేటెడ్ బి.ఎ., ఎల్.ఎల్.బి. ప్రోగ్రామ్ రెండవ ఇన్‌కమింగ్ బ్యాచ్ కోసం దరఖాస్తులను స్వీకరిస్తోంది. నైతిక, ప్రపంచవ్యాప్తంగా సమర్థులైన, సామాజికంగా బాధ్యతాయుతమైన న్యాయ నిపుణులను పెంపొందించడంపై దృష్టి సారించిన ఈ కార్యక్రమం ట్రూ-బ్లూ లిబరల్ ఆర్ట్స్ ప్రోగ్రామ్‌ను చట్టపరమైన నైపుణ్యాలపై దృష్టి సారించే ప్రత్యేకమైన బోధనతో మిళితం చేస్తుంది. దరఖాస్తులను apply.snuchennaiadmissions.comలో ఆన్‌లైన్‌లో దాఖలు చేయవచ్చు.

బిఎండబ్ల్యు నుంచి కొత్త ఇవి



ప్రముఖ లగ్జరీ కార్ల తయారీ కంపెనీ బిఎండబ్ల్యు కొత్తగా ఎస్‌యువిలో బిఎండబ్ల్యు ఎక్స్1 ఇవిని ఆవిష్కరించింది. దేశంలో తయారు చేసిన తమ తొలి విద్యుత్ వాహనమని బిఎండబ్ల్యు గ్రూప్ ఇండియా సిఇఒ విక్రమ్ పాహ్ తెలిపారు. దీని ప్రారంభ ధరను రూ. 49,00,000 లక్షలుగా నిర్ణయించింది.

సింపోజియం, కమ్యూనిటీ ఎంగేజ్‌మెంట్ కార్యక్రమాలతో ఏఐలో స్థిరత్వాన్ని అభివృద్ధి చేస్తోన్న KLH బాచుపల్లి

నవతెలంగాణ-హైదరాబాద్ : నేటి శక్తివంతమైన ప్రొఫెషనల్ ప్రపంచంలో రాణించడానికి అవసరమైన కీలకమైన నైపుణ్యాలు మరియు జ్ఞానంతో విద్యార్థులను సన్నద్ధం చేయడం లక్ష్యంగా KLH బాచుపల్లి క్యాంపస్ ఇటీవల ఆకర్షణీయమైన వర్క్‌షాప్‌లు మరియు నాయకత్వ అభివృద్ధి సెషన్‌ల శ్రేణిని నిర్వహించింది. ఈ కార్యక్రమాలు, అభ్యాస అనుభవాన్ని మెరుగుపరచడం మరియు విద్యార్థులు వారి సంబంధిత రంగాలలో భవిష్యత్ ఆవిష్కర్తలు మరియు నాయకులుగా మారడానికి సిద్ధం చేయడం లక్ష్యంగా పెట్టుకున్నాయి.

లేని భూమి కోసం 65 ఏండ్లకుపైగా న్యాయ పోరాటం

ఆస్మాన్ జాహి పైగా భూములపై పిటిషన్లు మూసేసిన హైకోర్టు | 1958 నుంచి జరుగుతున్న లిటిగేషన్‌కు తెర

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

క్షేత్ర స్థాయిలో లేని భూమి కోసం ఆస్మాన్ జాహి పైగా వారసులు, వారి నుంచి భూమిని కొనుగోలు చేసిన వారు గత 66 ఏండ్లుగా న్యాయపోరాటంపై హైకోర్టు తీర్పు వెలువరించింది. రాజీ విధానంలో భాగస్వామ్య పరిష్కారం చేసుకోవాలనే నిర్ణయానికి కక్షిదారులు వచ్చినప్పటికీ అసలు అక్కడ భూమే లేదని హైకోర్టు వెల్లడించింది. భూమే లేనప్పుడు భాగస్వామ్య పరిష్కారమనే అంశమే ఉత్పన్నం కాబోదని తేల్చి చెప్పింది. 25 గ్రామాల్లో భౌతికంగా ఉనికిలోలేని భూముల కోసం ఆస్మాన్ జాహి పైగా వారసులు, వారి నుంచి కొనుగోలు చేసినవారు 66 ఏళ్లుగా న్యాయపోరాటం చేయడంపై హైకోర్టు ఆ విధమైన తుది నిర్ణయానికి వచ్చింది. కమిషనర్ ఆఫ్ సెటిల్మెంట్ సర్వే 1977లో ఇచ్చిన నివేదికను తోసిపుచ్చుతున్నట్టు వెల్లడించింది. 2022లో నియమితులైన కమిషనర్ కమ్ కోర్టు రిసీవర్ సమర్పించిన రిపోర్టు ప్రకారం ఆయా గ్రామాల్లో పిటిషనర్లు చెబుతున్న భూములు లేవని గుర్తు చేసింది. లేని భూముల కోసం ఇనేళ్లుగా లిటిగేషన్ కొనసాగడంపై విస్మయాన్ని వ్యక్తం చేసింది. క్షేత్ర స్థాయిలో భూములే లేనప్పుడు వాటిపై 66 ఏళ్ల క్రితం అంటే 1958 ఏడాది నాటి కేసులో విచారణ కొనసాగింపు అవసరం లేదని వెల్లడించింది. పిటిషన్‌పై విచారణను మూసేస్తున్నట్టు ప్రకటించింది. 1977 ఏడాదిలో కమిషనర్ ఆఫ్ సెటిల్మెంట్ సర్వే రిపోర్టు మేరకు జారీ చేసిన ఫైనల్ డిక్రీ చెల్లదని చీఫ్ జస్టిస్ ఆలోక్ ఆరాధే, జస్టిస్ ఎస్ వి శ్రవణ్ కుమార్‌లతో కూడిన డివిజన్ బెంచ్ ఇటీవల తీర్పు చెప్పింది.

ఏం జరిగిందంటే..

నవాబ్ మొయిన్-దౌలా బహదూర్, అస్మాన్ జహ్ బహదూర్‌ల చట్టపరమైన వారసుల్లో, కుటుంబ మాతృక ఆస్తులపై రాయదుర్గ్, షంషిగుడాల్లో అనేక మక్తాలు ఉన్నాయి. మాతక ఆస్తులకు సంబంధించి భాగపరిష్కారానికి సుల్తానా జహాన్ బేగం 1953లో సిటీ



సివిల్ కోర్టులో కేసు వేశారు. ఆ తర్వాత ఈ వివాదం 1958లో హైకోర్టుకు చేరింది. రాజీ డిక్రీ ద్వారా 1950 ఏప్రిల్‌లో ప్రిలిమనరీ డిక్రీ జారీ కూడా వెలువడింది. ప్రిలిమనరీ డిక్రీ అమలు చేయాలని కోరుతూ రాజా కిషన్‌దాస్, నవాబ్ సలీం ఖాన్‌లు కమిషనర్/ రిసీవర్లుగా నియమితులయ్యారు. 1959 ఏప్రిల్ 6న ప్రిలిమనరీ డిక్రీ జారీ సూట్‌లోని ఆస్తుల వ్యవహారాలను పరిశీలించేందుకు కమిషనర్ల నియామకం జరిగింది. ఏడాదికి పొడిగిస్తూ వచ్చారు. 230 నుంచి 254 వరకు 25 గ్రామాల్లోని సుమారు 320 ఎకరాల ఆస్తులు రెవెన్యూ శాఖ వివాదంలో ఉన్నాయి. ఇవి ప్రభుత్వం నుంచి విడుదలై ఆస్మాన్ జాహి పైగాకు చెందినప్పుడు వాటిని రిసీవర్లు తమ భాగాలను పంపిణీ చేయాలన్నది రాజీ డిక్రీ సారాంశం. దీనిపై దాఖలైన పిటిషన్‌లో 1968 నుంచి ఒకటి తర్వాత మరొకటి చొప్పుడు అప్లికేషన్లు దాఖలౌతూ వచ్చాయి. దీనిపై ప్రాదమిక డిక్రీ ఆధారంగా తుది డిక్రీ జారీకి 2012 డిసెంబరు 20న జిల్లా మాజీ జడ్జీలు మహ్మద్ బాండే అలి, కె.అజిత్ సింహారావులను రిసీవర్ కమ్ కమిషనర్స్‌గా హైకోర్టు నియమించింది. నివేదిక సమర్పించాలన్న ఆదేశాల మేరకు 2023 జులై 6వ తేదీన కమిషనర్ సమర్పించిన నివేదికలో అందుబాటులో ఉన్న భూముల పంపిణీ జరిగిందనీ, 230 నుంచి 251 వరకు ఉన్న 25 మక్తాల భూములు ప్రభుత్వం నుంచి విడుదల కాలేదని పేర్కొన్నారు. 1977 నాటి రిసీవర్ నివేదిక మేరకు రాయదుర్గ్ పైగా, షంషీగూడ పైగా గ్రామాల భూములకు తుది డిక్రీ జారీ అయినట్టు కూడా పేర్కొన్నారు. వాస్తవాలను పరిశీలించకుండా నివేదిక జారీ అయ్యిందన్నారు.

వాదప్రతివాదనలు

1977 నివేదిక ఆధారంగా ఫైనల్ డిగ్రీ జారీ అయిందనీ, ఆస్మాన్ జాహి వారసుల నుంచి భూములు కొనుగోలు చేశామనీ, వాటిని తమకు అప్పగించాలని కోరుతూ ఇతరులు కూడా పిటిషన్లు వేశారు. సీసీఎల్‌ఏ ప్రొసీడింగ్స్, కోర్టు ఉత్తర్వులను పరిశీలించకుండా రిసీవర్ సమర్పించిన నివేదిక చెల్లదన్నారు. రిసీవర్ నివేదిక ఆధారంగా హైకోర్టు, సుప్రీం కోర్టుల తీర్పులు చెల్లవనడం సబబు కాదన్నారు. ప్రిలిమనరీ డిక్రీలో పేర్కొన్న ప్రకారం ఆస్తులను భాగ పరిష్కారం చేయాలే గానీ పరిధిని అతిక్రమించి రిసీవర్ భూములు లేవనడం చెల్లదన్నారు. ప్రభుత్వం తరపున అదనపు అడ్వొకేట్ జనరల్ ప్రతివాదన చేస్తూ జాగీర్ రద్దు అయినందున భూములన్నీ ప్రభుత్వానివేనని చెప్పారు. కొందరు మోసపూరితంగా భూముల్ని పొందాలనే ప్రయత్నాలను అడ్డుకోవాలని కోరారు.

లేని భూమి కోసం 66 ఏళ్లుగా లిటిగేషన్

వాదనల అనంతరం హైకోర్టు, 1959 ఏప్రిల్ 8న ప్రాథమిక డిక్రీలోని 230 నుంచి 254 వరకు ఆస్మాల్ జాహి పైగాకు అనుకూలంగా విడుదల చేసినట్టు లేదని తేల్చింది. కమిషనర్ ఆఫ్ సెటిల్మెంట్ సర్వే మక్తా భూములను రిలీజ్ చేస్తూ 1977 డిసెంబరు 30న ఇచ్చిన ఉత్తర్వులు ఉన్నాయని పిటిషనర్లు చెబుతున్నప్పటికీ, 230 నుంచి 251 వరకు విస్తీర్ణం ఎంతో చెప్పలేదని ఆక్షేపించింది. 1977 నివేదిక ద్వారా విడుదలైందనే పిటిషనర్ల వాదనలకు అనుగుణంగా ఆధారాలు చూపలేదని తప్పుపట్టింది. నిజంగానే 1977లో విడుదలైతే భూముల్ని ఎందుకు స్వాధీనం చేసుకోలేదో పిటిషనర్ల నుంచి వివరణ లేదని పేర్కొంది. ప్రభుత్వం నుంచి భూములు విడుదలైతేనే భాగ పరిష్కారానికి ఆస్కారం ఉంటుందనీ, ఇక్కడి కేసులో ప్రభుత్వం నుంచి భూమి విడుదల కానప్పుడు భాగ పరిష్కారానికి తావే ఉండదని స్పష్టం చేసింది. ఉనికిలో లేని భూముల కోసం 66 ఏళ్లుగా లిటిగేషన్‌ను కొనసాగించారని వ్యాఖ్యానించింది. కక్షిదారులకు చట్టప్రకారం ప్రత్యామ్నాయ చర్యలు చేపట్టేందుకు సీఎస్ 7/1958 పిటిషన్‌పై విచారణను మూసేస్తున్నట్టు తీర్పులో పేర్కొంది.

బతుకమ్మకుంట భూమి వివాదంలో జోక్యానికి హైకోర్టు నిరాకరణ

సివిల్ కోర్టులో తేల్చుకోవాలని సూచన

హైదరాబాద్, బాగ్ అంబర్‌పేటలోని ఏడు ఎకరాలు బతుకమ్మకుంట భూమి అంటున్నది వాస్తవం కాదనీ, అది మైదాన భూమనీ, తనదేనని పేర్కొంటూ ఆదే ప్రాంతానికి చెందిన సుధాకర్‌రెడ్డి దాఖలు చేసిన అప్పీల్ పిటిషన్‌ను హైకోర్టు కొట్టేసింది. ఈ నెల మొదటి వారంలో సింగిల్ జడ్జి కూడా ఆయన పిటిషన్‌ను కొట్టేశారు. భూమికి చెందిన ఆధారాలు, రెవెన్యూ రికార్డుల్లో పేర్లు వంటివి చూపలేదనీ, అయినా సివిల్ వివాదంపై సివిల్ కోర్టును ఆశ్రయించాలనీ, నేరుగా హైకోర్టులో పిటిషన్ వేయడానికి వీల్లేదని తీర్పు చెప్పారు. దీనిపై అప్పీల్ పిటిషన్ వేయగా, సింగిల్ జడ్జి తీర్పులో జోక్యం చేసుకోలేమని ప్రధాన న్యాయమూర్తి అలోక్ అరాథే ఆధ్వర్యంలోని ద్విసభ్య ధర్మాసనం తీర్పు చెప్పింది

వేగంగా కోలుకుంటున్నారు

● సైఫ్ అలీ ఖాన్ ఆరోగ్యంపై డాక్టర్లు

● దాడి వెనుక ఏ అండర్ వరల్డ్ ముఠా లేదు

దొంగతనమే లక్ష్యమన్న మహారాష్ట్ర మంత్రి

ముంబయి : గురువారం తన ఇంట్లో దుండగుడి కత్తిపోట్లకు గురై ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న బాలీవుడ్ స్టార్ సైఫ్ అలీ ఖాన్ ఆరోగ్యం ప్రస్తుతం బాగుందని, చాలా వేగంగా కోలుకుంటున్నారని డాక్టర్లు శుక్రవారం తెలిపారు. రెండు మూడు రోజుల్లో ఆస్పత్రి నుండి డిశ్చార్జ్ చేసే అవకాశం వుందని చెప్పారు. ఆయన ఆరోగ్యాన్ని ఎప్పటికప్పుడు డాక్టర్ల బృందం నిశితంగా పర్యవేక్షిస్తున్నందని, తాము అనుకున్నట్లుగానే ఆయన చాలా వేగంగా కోలుకుంటున్నారని ఇదే పరిస్థితి కొనసాగితే త్వరలోనే ఇంటికి పంపించేస్తామని లీలావతి ఆస్పత్రి న్యూరోసర్జన్ డాక్టర్ నితిన్ డాంగే తెలిపారు. ఇంటెన్సివ్ కేర్ నుంచి ఆయనకు స్పెషల్ రూమ్‌కు కూడా తరలించినట్టు చెప్పారు. చేతిపై, మెడపై, వెనుక వెన్నెముకపై మూడు గాయాలయ్యాయని చెప్పారు. మరో 2 మి.మీ లోతుకు కత్తి వెళ్ళి వున్నట్లైతే ఇంకా తీవ్రంగా గాయమయ్యేదని, అప్పుడు పరిస్థితి కొంచెం క్లిష్టమయ్యేదని డాక్టర్ వ్యాఖ్యానించారు. కాసేపు నడిపించామని, ఆయన కూడా నడవడానికి సౌకర్యంగానే ఫీలయ్యారని చెప్పారు. అయితే ఆయన బెడ్‌రెస్ట్‌లో వుండడం మంచిదని సూచించినట్లు చెప్పారు. అందుకే సందర్శకులపై కూడా ఆంక్షలు



పెట్టినట్లు చెప్పారు.

ముందుగానే ఇంట్లో నక్కాడా ?

సైఫ్ ఇంట్లో దొంగతనానికి వచ్చిన వ్యక్తి తనకు కోటి రూపాయిలు కావాలన్నాడని ఇంట్లో వుండే ఆయా ఎలియమ్మా ఫిలిప్ పోలీసులకు తెలిపారు. అగంతకుడు బలవంతంగా ఇంట్లోకి చొరబడినట్లు కనిపించలేదని బహుశా దొంగతనం కోసమే అంతకుముందే ఇంట్లోకి చొరబడి దాక్కుని వుండవచ్చుని భావిస్తున్నట్లు పోలీసులు తెలిపారు. సైఫ్ రెండో కొడుకు జహంగీర్‌ను పడుకోబెట్టి ఆ రూమ్‌లోనే తానూ పడుకున్నానని, రాత్రి 2గంటల సమయంలో శబ్దాలు వినిపించాయని, నిద్రపోతున్న పిల్లాడి వద్దకు ఒక వ్యక్తి రావడంకనిపించిందని, వెంటనే భయంతో పెద్దగా కేకలు వేశానని, పిల్లాడిని గట్టిగా పట్టుకుని ఆ వ్యక్తిని అవతలకు నెట్టివేశానని ఆయా చెప్పారు.

ఏ అండర్ వరల్డ్ ముఠా కుట్ర లేదు

ఈ దాడి వెనుక ఏ అండర్ వరల్డ్ ముఠా కుట్ర లేదని, కేవలం దొంగతనానికి పాల్పడాలన్న ఉద్దేశ్యంతోనే ఇదంతా జరిగిందని మహారాష్ట్ర మంత్రి యోగేష్ కదమ్ తెలిపారు. ప్రస్తుతం పోలీసుల అదుపులో వున్న అనుమానితుడు కూడా ఏ ముఠాకు చెందిన వాడు కాదన్నారు. ప్రాథమిక విచారణలో ఈ విషయాలు తేలాయంటూ పూనేలో ఆయన విలేకర్లతో మాట్లాడారు. తనకు బెదిరింపులు వస్తున్నాయని సైఫ్ కూడా ఇంతవరకు ఎలాంటి సమాచారం పోలీసులకు ఇవ్వలేదని చెప్పారు.

చర్లపల్లి టెర్మినల్ స్టేషన్‌లో ట్రాన్స్‌జెండర్ కమ్యూనిటీకి స్టాల్ కేటాయింపు



నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

చర్లపల్లి రైల్వే టెర్మినల్ స్టేషన్‌లో ట్రాన్స్‌జెండర్ కమ్యూనిటీ సభ్యులకు 'వన్ స్టేషన్ వన్ ప్రొడక్ట్' స్టాల్, ట్రాలీ స్టాండ్‌ను కేటాయించినట్టు దక్షిణ మధ్య రైల్వే శుక్రవారంనాడొక పత్రికా ప్రకటనలో తెలిపింది. ఈ స్టాల్‌ను ట్రాన్స్‌జెండర్ కమ్యూనిటీకి చెందిన వ్యక్తులు నిర్వహిస్తారనీ, స్నాక్స్, జూట్ బ్యాగ్‌లు, సబ్బులు సహా చేతితో తయారు చేసిన పలు ఉత్పత్తులను వీరు విక్రయిస్తారని వివరించారు. ట్రాన్స్‌జెండర్ ఎంటర్‌ప్రెన్యూర్ జాస్మిన్ ఈ స్టాల్‌ను ప్రారంభించారు. దీనివల్ల తమ కమ్యూనిటీకి ఆత్మవిశ్వాసం, స్వయం శక్తి పెరుగుతాయని అభిప్రాయపడ్డారు. అన్ని వర్గాల వారికి సమాన అవకాశాలు లభించడం సంతోషంగా ఉందని ఈ సందర్భంగా దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ అరుణ్ కుమార్‌జైన్ అన్నారు. ప్రయాణీకుల అవసరాలకు ఈ స్టాల్ ఉపయోగపడుతుందని చెప్పారు.


ఢిల్లీ ఓటర్ల జాబితాలో అవకతవకలపై దర్యాప్తు చేపట్టాలి

ఎన్నికల కమిషన్‌కు మాజీ ప్రభుత్వ కార్యదర్శి ఈఏఎస్ శర్మ లేఖ

న్యూఢిల్లీ : ఢిల్లీలో ఓటర్ల జాబితాలో పెద్ద ఎత్తున అవకతవకలు జరిగాయని ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్) ఆరోపణలు చేసిన నేపథ్యంలో వాటిపై అత్యవసరంగా దర్యాప్తు జరపాలని ప్రభుత్వ మాజీ కార్యదర్శి, సామాజిక కార్యకర్త ఈఏఎస్ శర్మ కోరారు. ఈ మేరకు ఆయన ప్రధాన ఎన్నికల కమిషనర్ రాజీవ్ కుమార్‌కు ఒక లేఖ రాశారు. దర్యాప్తు వల్ల మాత్రమే ఇటువంటి ఆరోపణల వెనుక గల వాస్తవాలు బయటపడతాయని అన్నారు. ఇటువంటి అవకతవకలు ఏమైనా జరిగాయంటే ఎన్నికల కమిషన్‌పై ప్రజలు పెట్టుకున్న విశ్వాసాన్ని తీవ్రంగా ఉల్లంఘించడమే అవుతుందని ఆ లేఖలో శర్మ పేర్కొన్నారు. ఆప్ చేసిన ఆరోపణలను ఎన్నికల కమిషన్ ఇప్పటికే కొట్టిపారేసింది. ఆప్ నేత సంజయ్ సింగ్ వెల్లడించిన సమాచారంలో ఏదైనా నిజముందని తేలినట్లైతే, అందుకు బాధ్యులైన వారిపై సంబంధిత ఎన్నికల చట్టాలు, భారత న్యాయ సంహిత నిబంధనల కింద కచ్చితంగా చర్యలు తీసుకోవాల్సి వుందని శర్మ పేర్కొన్నారు. ఆప్ నేత, ఎంపీ సంజయ్ సింగ్ నాలుగు రోజుల క్రితం ఈ ఆరోపణలు చేశారు. ప్రజా జీవితంలో బాధ్యతాయుతమైన స్థానాల్లో వున్న అనేకమంది, మరికొందరి ప్రోద్బలంతో ఢిల్లీ ఓటర్ల జాబితాలో



అనేక ఎంట్రీలను తప్పుగా చేర్చారని సంజయ్ సింగ్ ఆరోపించారు. ఇలా పట్టుబట్టి చేర్పించిన వారందరూ కూడా ఒకే పార్టీ బీజేపీకి చెందినవారని ఆయన పేర్కొన్నారు. ఈ ఆరోపణలు తీవ్రమైన ఆందోళన కలిగిస్తున్నాయని శర్మ ఆ లేఖలో పేర్కొన్నారు. ఈ మేరకు అవకతవకలు, అవినీతి చోటు చేసుకోవడం నిజమేనని నిర్ధారించబడినట్లైతే మన ఎన్నికల వ్యవస్థపై అది తీవ్రమైన ప్రభావం చూపుతుందని శర్మ పేర్కొన్నారు. ఎన్నికల నిర్వహణా బాధ్యతలు చూసే అందరి విశ్వసనీయత దెబ్బతింటుందన్నారు. ప్రధాన ఎన్నికల కమిషనర్ రాజీవ్ కుమార్ వచ్చే నెలలో పదవీ విరమణ చేయనున్నారని తెలిసిందని, ఆయన రిటైరైన తర్వాత కొన్ని నెలల పాటు హిమాలయాల్లో గడపాలని, తనను తాను పరిశుద్ధుడిని (డీ టాక్స్‌పై) చేసుకోవాలని భావిస్తున్నట్లు ఒక వార్తను తాను చదివానని శర్మ ఈ సందర్భంగా ఆ లేఖలో గుర్తు చేసుకున్నారు. ఆయన అలా చేయాలనుకోవడాన్ని తాను స్వాగతిస్తానన్నారు. సంజయ్ సింగ్ చేసిన ఆరోపణలపై ఎన్నికల కమిషన్ ఇప్పటికే కూలంకషంగా దర్యాప్తునకు ఆదేశించి వుంటుందని భావిస్తున్నట్లు శర్మ పేర్కొన్నారు. అలా జరగకపోతే ఎన్నికల కమిషన్ విశ్వసనీయతతో పాటు ఆ కార్యాలయంలో పనిచేసే సీనియర్ అధికారులందరి విశ్వసనీయత కూడా దెబ్బతింటుందని శర్మ పేర్కొన్నారు. ఎంతకైనా తెగించి ఎన్నికల్లో గెలుపొందాలనుకునే పార్టీకి ఎన్నికల్లో పాల్గొనే బృహత్తర బాధ్యతను అప్పగించరాదని వ్యాఖ్యానించారు. ఒకవేళ ఎవరైనా ఇలాంటి అవకతవకలకు పాల్పడినా వారిని ఉపేక్షిస్తున్నామంటే ఎన్నికల కమిషన్ వ్యవస్థపై ప్రజలు పెట్టుకున్న విశ్వాసాన్ని ఉల్లంఘించినట్లే అవుతుందని శర్మ తన లేఖలో స్పష్టం చేశారు.



ప్రజల దృష్టిని మళ్లించేందుకే రైతు దీక్ష

● బీఆర్ఎస్‌పై జీవన్‌రెడ్డి ఫైర్

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

కాంగ్రెస్ ప్రభుత్వం రైతు భరోసాను అమలు చేయనున్న నేపథ్యంలో బీఆర్ఎస్ రాజకీయ ఎత్తుగడలు వేస్తున్నదని ఎమ్మెల్సీ టి. జీవన్‌రెడ్డి విమర్శించారు. రాష్ట్ర ప్రజల దృష్టిని మళ్లించేందుకే ఆ పార్టీ నేతలు రైతు దీక్ష చేపడుతారని ఆగ్రహం వ్యక్తం చేశారు. శుక్రవారం హైదరాబాద్‌లోని సీఎల్పీ కార్యాలయంలో ఆయన విలేకర్లతో మాట్లాడారు. మాజీ మంత్రి కేటీఆర్ ఒకవైపు విచారణ ఎదుర్కొంటూనే...ఇంకోవైపు జడ్జి దగ్గరకు విచరణకు సిద్ధం అంటున్నారని ఎద్దేవా చేశారు. తమ దీక్ష వల్లే ప్రభుత్వం రైతు భరోసా ఇచ్చిందని చెప్పుకునేందుకు ఆ పార్టీ నేతలు తాపత్రాయపడుతున్నారని విమర్శించారు. అసెంబ్లీ ఎన్నికల సమయంలో బీఆర్ఎస్ రైతు రుణమాఫీ గురించి మాట్లాడలేదని గుర్తు చేశారు.

ఎమ్మెల్యే జి మధుసూదన్‌రెడ్డి మాట్లాడుతూ మాజీ మంత్రి కేటీఆర్ ఈడీ విచారణానంతరం అడ్డగోలు ఆరోపణలు చేశారని తెలిపారు. కేటీఆర్ చేసిన తప్పులు బయటపడుతుంటే, అక్కసుతో సీఎం రేవంత్‌రెడ్డి విమర్శలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం కక్షపూరితంగా రేవంత్‌పై ఎన్ని కేసులు పెట్టిన ఆయన ధైర్యంగా ఎదుర్కొన్నారే తప్ప కేటీఆర్‌లా భయపడలేదని గుర్తు చేశారు. ఇప్పటికైనా కేటీఆర్ తన తీరు మార్చుకుని, విచారణకు సహకరించాలని ఆయన సూచించారు.

అల్ ఖదీర్ ట్రస్టు కేసులో
ఇమ్రాన్ దంపతులకు జైలు

న్యాయవ్యవస్థ ప్రతిష్ట దిగజారిందన్న పిటిఐ నేత

ఇస్లామాబాద్ : దాదాపు 19 కోట్ల పౌండ్లకు పైగా అవినీతి చోటు చేసుకుందన్న అల్ ఖదీర్ ట్రస్టు కేసులో పాకిస్తాన్ మాజీ ప్రధాని ఇమ్రాన్ ఖాన్, ఆయన భార్య బుష్రా బీబీలను పాకిస్తాన్ కోర్టు దోషులుగా నిర్ధారించింది. వారిరువురికి వరుసగా 14 ఏళ్ల, ఏడేళ్ల జైలు శిక్ష విధించింది. వివిధ కారణాల వల్ల ఇప్పటివరకు ఈ కేసులో తీర్పును మూడుసార్లు వాయిదా వేస్తూ వచ్చారు. శుక్రవారం అవినీతి నిరోధక న్యాయస్థానం న్యాయమూర్తి నాజిర్ జావేద్ రాణా తీర్పు చెబుతూ జైలుశిక్షలతో పాటు ఖాన్‌కు 10 లక్షల రూపాయలు, బుష్రా బీబీకి 5లక్షల రూపాయలు జరిమానా విధించారు. జరిమానా చెల్లించడంలో విఫలమైతే మరో ఆరుమాసాలు ఖాన్, మరో మూడు మాసాలు బీబీ అదనంగా జైలుశిక్షను అనుభవించాల్సి వుంటుంది. వారు ఏర్పాటు చేసిన అల్ ఖదీర్ యూనివర్శిటీ భూమిని జప్తు చేసుకోవాల్సిందిగా కూడా కోర్టు ఆదేశాలు జారీ చేసింది. ఖాన్ ఇప్పటికే జైల్లో వుండగా, బుష్రాను కోర్టులోనే అరెస్టు చేశారు. ఈనాటి తీర్పుతో దేశంలో న్యాయ వ్యవస్థ ప్రతిష్ట దిగజారిందని ఖాన్ విమర్శించారు. తాను లాభపడింది లేదని, ప్రభుత్వం కోల్పోయింది లేదని వ్యాఖ్యానించారు. ఖాన్, బీబీలతోపాటు మరో ఆరుగురిపై నేషనల్ అక్కౌంటబిలిటీ బ్యూరో కేసు దాఖలు చేయగా, మిగిలిన వారందరూ దేశం వీడి వెళ్లడంతో వీరిద్దరిపైనే విచారణ జరిగింది. ఈ కేసులో దేశ ఖజానాకు ఐదు వేల కోట్ల రూపాయలు (19 కోట్ల పౌండ్లు) నష్టం జరిగిందని అకౌంటబిలిటీ బ్యూరో నేరాభియోగాన్ని మోపింది.

పెరిగిన రష్యా చమురు ఉత్పత్తులు



ఏడాదిలోనే అత్యధిక స్థాయికి ● బ్లూమ్‌బెర్గ్ వెల్లడి

మాస్కో : గత వారం అమెరికా.. రష్యా ఇంధన రంగంపై కొత్త ఆంక్షలు విధించినప్పటికీ శుద్ధి చేసిన రష్యా ఇంధన ఎగుమతులు దాదాపు ఒక సంవత్సరంలో అత్యధిక స్థాయికి చేరుకున్నాయని బ్లూమ్‌బెర్గ్ వార్తా సంస్థ వివరించింది. జనవరి మొదటి పది రోజుల్లో రష్యా పెట్రోలియం ఉత్పత్తుల సముద్ర రవాణా 11 నెలల గరిష్ట స్థాయికి చేరుకుందనీ, అది సగటున రోజుకు 2.5 మిలియన్ బ్యారెళ్లు (బీపీడీ) అని విశ్లేషణ సంస్థ వోర్టెక్సా డేటాను ఉటంకిస్తూ బ్లూమ్‌బెర్గ్ పేర్కొన్నది. డిసెంబర్ రోజువారీ సగటుతో పోలిస్తే ఈ పెరుగుదల 12 శాతంగా ఉందనీ, గతేడాది ఫిబ్రవరి తర్వాత ఇది అత్యధిక స్థాయిని సూచిస్తుందని సదరు వార్తా సంస్థ వివరించింది. బ్రిటన్‌తో సమన్వయం చేసుకుని అమెరికా గత వారం రష్యాపై సరికొత్త ఆంక్షలు విధించింది. ఈ ఆంక్షలు రష్యాలోని ప్రధాన చమురు కంపెనీలైన గాజ్‌ప్రోమ్ నెఫ్ట్, సుర్గుట్నెఫ్టెగాస్‌లను, అలాగే పాశ్చాత్య ఆంక్షలను ధిక్కరించి రష్యన్ చమురును రవాణా చేయడానికి ఉపయోగించిన డజన్ల కొద్దీ నౌకలను (వీటిని అమెరికా 'షాడో ఫ్లీట్'గా అభివర్ణించింది) లక్ష్యంగా చేసుకున్నాయి.

ఈ ఆంక్షలను రష్యా ఖండించింది. వాటిని 'చట్టవిరుద్ధం' అని పేర్కొన్నది. క్రెమ్లిన్ ప్రతినిధి డిమిత్రి పెస్కోవ్ ఇవి ప్రపంచ ఇంధన మార్కెట్లను అస్థిరపరచవచ్చని హెచ్చరించారు. తాజా రౌండ్ ఆంక్షలు రష్యన్ వాణిజ్యంలో పాల్గొన్నట్టు ఆరోపణలు ఎదుర్కొంటున్న 180 కంటే ఎక్కువ ట్యాంకర్లను లక్ష్యంగా చేసుకున్నాయి. ప్రధానంగా ముడి చమురు రవాణాపై దృష్టి సారించాయి. అయితే, జనవరి 1 నుంచి 10 మధ్య ఎగుమతి చేయబడిన పెట్రోలియం ఉత్పత్తులలో కేవలం నాలుగు శాతం మాత్రమే ఆంక్షలు విధించబడిన ట్యాంకర్ల ద్వారా రవాణా చేయబడ్డాయని వోర్టెక్సా డేటాలో రికార్డ్ అయింది. ఇంతకు మించి ఈ నౌకల ప్రయాణాలలో ఎటువంటి విచలనం జరగలేదని బ్లూమ్‌బెర్గ్ వివరించింది.

రష్యా పెట్రోలియం ఉత్పత్తుల ఎగుమతుల్లో ఇటీవలి పెరుగుదల ప్రధానంగా డీజిల్, ఇంధన చమురు ఎగుమతుల పెరుగుదల కారణంగా ఏర్పడిందని బ్లూమ్‌బెర్గ్ పేర్కొన్నది. డిసెంబర్‌లో ఇంధన ఎగుమతుల నుంచి వచ్చే ఆదాయాలు ముడి చమురు ఆదాయాల క్షీణతను మించిపోయాయనీ, దీనికి పెరుగుతున్న గ్యాసోలిన్ ప్రవాహాలు, మార్కెట్‌లో వాటి ధరల పెరుగుదల కారణమని అంతర్జాతీయ ఇంధన సంస్థ (ఐఇఏ)ను ఉటంకిస్తూ బ్లూమ్‌బెర్గ్ చెప్పింది. రష్యా శుద్ధి చేసిన ఇంధన ఎగుమతుల్లో దాదాపు 40 శాతం ఉన్న డీజిల్, గ్యాసోలిన్ ఎగుమతులు డిసెంబర్ స్థాయిల నుంచి 17 శాతం పెరిగి 1.08 మిలియన్ బీపీడీలకు చేరుకున్నాయి. ఇది గత ఫిబ్రవరి తర్వాత అత్యధికం. బాల్టిక్ ఓడరేవుల నుంచి వచ్చే ఎగుమతులు 50 శాతానికి పైగా పెరిగాయి. ఇది వృద్ధికి దోహదపడిందని డేటా చూపించింది. ఇంధన చమురు ప్రవాహాలు కూడా పెరిగాయి. అవి 792,000 బీపీడీలకు చేరుకున్నాయి. ఇది 19 శాతం పెరిగి, జులై, 2023 తర్వాత అత్యధిక స్థాయికి చేరుకున్నది. ఆఫ్రికాకు ఎగుమతి అయిన రష్యా చమురు ఉత్పత్తులు అత్యంత గణనీయమైన పెరుగుదలను చూశాయి.

3వ ఎడిషన్‌తో తిరిగి వచ్చిన మ్యూజిక్ ఫెస్టివల్ -రాయల్ స్టాగ్ బూమ్ బాక్స్



నవతెలంగాణ-హైదరాబాద్ : సమకాలీన హిప్-హాప్ బీట్స్ తో బాలీవుడ్ లో ప్రసిద్ధి చెందిన శ్రావ్యమైన గీతాలను మిశ్రమం చేసిన తమ మూడవ ఎడిషన్ కోసం సీగ్రమ్ రాయల్ స్టాగ్ బూమ్ బాక్స్ మళ్లీ వచ్చింది. ఈ సీజన్ ను మిర్చి తయారు చేస్తుండటంతో, ఈ లీనమయ్యే మ్యూజిక్ ఫెస్టివల్ జనవరి 14, 2025న ముంబైలో జరిగిన ప్రత్యేక మీడియా ప్రివ్యూలో రాబోతున్న శ్రేణిని ప్రదర్శించింది. ఈ విలక్షణమైన సాంస్కృతిక కలయిక సంప్రదాయబద్ధమైన మరియు ఆధునిక భారతదేశపు సంగీతం యొక్క కూడలిని పునర్నిర్వచించడం కొనసాగించింది, బ్రాండ్ యొక్క 'లివింగ్ ఇట్ లార్జ్ లీ' సిద్ధాంతానికి చిహ్నంగా నిలిచింది.

26న అహ్మదాబాద్‌లో కోల్డ్‌ప్లే ప్రత్యక్ష ప్రదర్శనను ప్రసారం చేయనున్న డిస్నీ+హాట్‌స్టార్



నవతెలంగాణ-హైదరాబాద్ : కోల్డ్‌ప్లేతో కలిసి వారి ఐకానిక్ మ్యూజిక్ ఆఫ్ ది స్పియర్స్ వరల్డ్ టూర్ కచేరీని భారతదేశం అంతటా ప్రేక్షకులకు ప్రత్యక్షంగా ప్రదర్శించడం ద్వారా లైవ్ స్ట్రీమింగ్ వినోద అనుభవాలలో కొత్త ప్రమాణాలను డిస్నీ+ హాట్‌స్టార్ నెలకొల్పడానికి సిద్ధమైంది. గణతంత్ర దినోత్సవం నాడు అహ్మదాబాద్‌లో తమ అతిపెద్ద స్టేడియం ప్రదర్శనకు బ్యాండ్ సిద్ధమవుతున్నందున, ఈ వేదిక అధిక-నాణ్యత అనుభవాలకు అందరికీ చేరువ చేయడం ద్వారా వినోదం యొక్క భవిష్యత్తును పునర్నిర్వచించింది, అభిమానులు దేశవ్యాప్తంగా ప్రతి స్క్రీన్‌పై ఈ ప్రతిష్టాత్మక కార్యక్రమ అనుభవాలను సొంతం చేసుకోవటానికి వీలు కల్పిస్తుంది.